

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-11-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 279, పేజీలు : 10+4 వెల : 6.50




50వ సిజెఐగా నేడు
## చంద్రచూడ్ బాధ్యతల స్వీకారం

7లో

హైదరాబాద్‌లో మంగళవారం చంద్రగ్రహణం దృశ్యం



# ఆకాశంలో అద్భుతం
## సంపూర్ణ చంద్రగ్రహణం



తెలుగు రాష్ట్రాల్లో పాక్షికంగా 39 నిమిషాలు కనువిందు

గౌహతిలో అత్యధికంగా 1.43 గంటలు కనిపించిన గ్రహణం

**హైదరాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త:** ఖగోళ అద్భుతంగా పేర్కొనదగిన సంపూర్ణ చంద్ర గ్రహణం కార్తిక పౌర్ణమి నాడు మంగళవారం ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలను కనువిందు చేసింది. అమెరికా సహా పలుదేశాల్లో ఈ గ్రహణం సంపూర్ణంగా కనిపించగా భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాల్లోనూ ఇదే స్థాయిలో కనువిందు చేసింది. అయితే భారత్‌లోని ఇతర ప్రాంతాలలో పాక్షికంగానే కనిపించింది. ≫2

# ఆ ముగ్గురిపై ఇక విచారణ





## ఫాంహౌస్ కేసులో స్టే ఎత్తివేసిన హైకోర్టు

### రామచంద్రభారతి, సింహయాజులు, నందకుమార్‌ను కస్టడీకి కోరనున్న పోలీసులు

### బిజెపి పిటిషన్‌పై 18న విచారణ

**హైదరాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త:** తెలంగాణలో రాజకీయంగా దుమారం రేపిన టిఆర్ఎస్ ఎంఎల్ఎలకు ఎర కేసుపై పది రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. ఈ కేసు విచారణకు సంబంధించి విధించిన స్టేను మంగళవారం రాష్ట్ర హైకోర్టు ఎత్తివేసింది. ఈ కేసును మొయినాబాద్ పోలీసులు విచారణ చేయవచ్చుని, ఈ విషయంలో ఎలాంటి అటాంకాలు లేవని హైకోర్టు పేర్కొంది. ఇదే సమయంలో ఈ కేసును సిబిఐ లేదా స్వతంత్ర దర్యాప్తు సంస్థ చేత విచారణ జరిపించాలన్న బిజెపి పిటిషన్‌ను పెండింగ్‌లో వుంచిన హైకోర్టు దీనిపై ఈ నెల 18వ తేదీన విచారణ జరపనున్నట్లు వెల్లడించింది. టిఆర్ఎస్ ఎంఎల్ఎలను ప్రలోభ పెట్టేందుకు సంబంధించిన కేసు విచారణ ఇక వేగం పుంజుకోనుంది. గత నెల26వ తేదీన మొయినాబాద్‌లోని తాండూరు ఎంఎల్ఎ పైలట్ రోహిత్‌రెడ్డిఫాం హౌస్‌లో ≫2

**రామచంద్రభారతిపై మరో కేసు** 2లో



## శ్రీలక్ష్మికి హైకోర్టులో ఊరట

### ఓబులాపురం మైనింగ్ కేసు

### అభియోగాలకు ఆధారాలు లేవన్న కోర్టు

**విజయవాడ, నవంబరు8, ప్రభాతవార్తప్రతినిధి:** ఓబులాపురం మైనింగ్ కంపెనీ(ఓఎంసీ) కేసులో ఏపీ ఐఏఎస్ అధికారిణి యర్రా శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులోఊరటలభించింది.ఆమెపై ఓఎంసీ కేసులో ముడుపులు స్వీకరించారన్న అభియోగంతో సీబీఐ కేసును నమోదు చేసింది.ఈ కేసును విచారించిన తెలంగాణా హైకోర్టు ఆమెపై మోపిన అభియోగాలకు సరైన ఆధారాలు లేవని అభిప్రాయపడింది.ఈ కేసులో శ్రీలక్ష్మికి హైకోర్టు క్లీన్ చిట్‌ను ఇచ్చింది.సీనియర్ ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి 2004-09 మధ్య ≫2

# టార్గెట్ @100



త్వరలో కార్యాచరణకు రెడీ

### పార్లమెంటు ఎన్నికల్లో ప్రభావం చూపనున్న కొత్త పార్టీ

### తెలంగాణలోని 17 సీట్లకు ఎపి, మహారాష్ట్ర, కర్ణాటకను జోడించడానికి కసరత్తు

### భారత రైతు ఉద్యమం, రైతు నేతలతో త్వరలో ముఖ్యమంత్రి వర్క్‌షాపు

### వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుంచే వ్యూహాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,నవంబర్8:** రాబోయే పార్లమెంట్ జనరల్ ఎన్నికల్లో వంద లోక్‌సభ స్థానాలకు భారత రాష్ట్ర సమితి తరఫున అభ్యర్థులు పోటీపడనున్నట్లు సమాచారం. ఈ మేరకు టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆలోచనలు జరుపుతున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ తరఫున అభ్యర్థులను నిలబెట్టాలని ఇప్పటికే నిర్ణయించినట్లు తెలిపాయి. అయితే, మొత్తం 543 స్థానాలకు పోటీ చేయడం ఇప్పటికిప్పుడు సాధ్యం కాదని వివరించాయి. తెలంగాణలోని 17 స్థానాలతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర,కర్ణాటకలలోని 100 లోక్‌సభ స్థానాల్లో పోటీపై పార్టీ అధినేత దృష్టి సారించారని టిఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. బిఆర్ఎస్ అభ్యర్థులు ఎక్కడెక్కడ పోటీ చేస్తారు. బిఆర్ఎస్ పార్టీ ఏయే పార్టీలతో కలుస్తుందనే వివరాలను ఇప్పుడే చెప్పలేమని టిఆర్ఎస్ నేత బి.వినోద్‌కుమార్ పేర్కొన్నారు. డిసెంబర్ 7న బిఆర్ఎస్ పేరు అధికారికంగా ఖరారైన తర్వాత పార్టీ అధినేత కెసిఆర్ అన్ని వివరాలు వెల్లడిస్తారని వివరించారు. బిఆర్ఎస్ తరఫున పోటీకి ఎంపిక చేసే అభ్యర్థులతో ఆర్థిక, రాజకీయ పరపతికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు వినోద్‌కుమార్ చెప్పారు.పెద్ద రాష్ట్రాలలో అభ్యర్థుల ఎన్నికలఖర్చు అధికారికంగానే రూ.95 లక్షలుగా ఉందని, చిన్న రాష్ట్రాలలో ఈ మొత్తం రూ.75లక్షలుగా ఉందని చెప్పారు. ఈ క్రమంలో స్థానికంగా బలమైన కేండిడేట్లను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. రైతుబంధుగా అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రాజెక్టులు నిర్మించి ముద్ర వేసుకున్న కెసిఆర్ దేశవ్యాప్తంగా రైతాంగంలో భరోసా నింపేలా, ఆశలు కల్పించేలా భారీ కార్యక్రమాలకు రూపకల్పన చేయనున్నారు. టిఆర్ఎస్‌ను భారత్ రాష్ట్ర సమితిగా మారుస్తున్నామని, అభ్యంతరాలు ఉన్నవారు నెల రోజుల్లోగా కేంద్ర ఎన్నికల సంఘానికి చెప్పాలంటూ తాజాగా పార్టీ తరఫున పత్రికా ప్రకటన ఇచ్చిన విషయం తెలిసిందే. నెల రోజుల్లో ఎన్నికల సంఘం క్లీయరెన్స్ వస్తుందని, డిసెంబర్‌లో ఢిల్లీ వేదికగా బిఆర్ఎస్ అజెండా ప్రకటించాలని కెసిఆర్ భావిస్తున్నారు. మహారాష్ట్ర,కర్ణాటకలపై మొదట దృష్టి ≫2





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

**AUTHORISED DEALERS: TELANGANA STATE: ADARSHA:** (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. **VARUN:** (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. **PAVAN:** (NALGONDA) CALL: 8790902131. **SRI JAYARAMA:** (MEHABUBNAGAR) CALL: 8096998841. **WIN MOTORS:** (WARANGAL) CALL: 8688828002. **E-OUTLETS: ADARSHA:** (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. **VARUN:** (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. **PAVAN:** (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. **SRI JAYARAMA:** (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. **MITHRA AUTO:** (KHAMMAM) CALL: 8886063524. **SAI SERVICE:** (ZAHEERABAD) CALL: 7331168888. **HYDERABAD: ADARSHA:** (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. **KALYANI MOTORS:** (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. **GEM MOTORS:** (KONDAPUR) CALL: 9272506060. **ACER:** (TIRUMALGIRI) CALL: 9154073240. **AUTOFIN:** (BOWENPALLY) CALL: 040-67292222. **JAYABHERI:** (GACHIBOWLI) CALL: 8100823456. **PAVAN:** (SERILINGAMPALLY) CALL: 7093711199. **VARUN:** (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. **RKS:** (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. **MITHRA:** (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. **SAI SERVICE:** (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. **E-OUTLETS: SAI SERVICE:** (SANGAREDDY) CALL: 7331168888. **ADARSHA:** (SIDDIPET) CALL: 9581656633. **VARUN:** (MEDAK) CALL: 9703656111. **AUTOFIN:** (MEDCHAL) CALL: 8885040034. **PAVAN:** (IBRAHIMPATNAM) CALL: 7093711199.

**Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on S-Presso (Petrol- all variants). **Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. #As certified by Test Agency Under Rule 115 (G) of CMVR 1989. (CMVR is an Acronym for Central Motor Vehicles rules, 1989). Mileage Mentioned is for VXI(O) AGS & VXI+(O) AGS. *For details on functioning of safety features, including airbags, kindly refer to the owner's manual. Creative Visualization. The black glass is the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 30th November 2022.



బిజెపి అగ్రనేత అద్వానీ పుట్టినరోజు సందర్భంగా న్యూఢిల్లీలో మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రధాని మోడీ

# అద్వానీకి ప్రధాని మోడీ శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ, నవంబరు 8:** భారత రాజకీయాల్లో దిగ్గజం, భారతీయ జనతా పార్టీ కురవృద్ధుడు లాల్ కృష్ణ అదానీ(ఎల్‌కె అద్వానీ) మంగళవారం నవంబరు 8న 96వ వడిలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం ఈ బిజెపి దిగ్గజ నేత ఇంటికి వెళ్లిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆయనకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఆపై ట్విట్టర్ ద్వారా విషయాన్ని తెలియచేశారు.

అద్వానీగారి నివాసానికివెళ్లి ఆయనకు జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు. భారతదేశవృద్ధికి ఆయన చేసిన కృషి స్మారకమైనది. ఆయన దూరదృష్టి, మేధస్సు కారణంగా దేశమంతా ఆయన్ని గౌరవించింది. బిజెపిని నిర్మించడంలో, పార్టీని బలోపేతం చేయడంలో ఆయన పాత్ర ఎనలేనిది. ఆయన దీర్ఘాయుష్షుతో ఆరోగ్యవంతంగా ఉండాలిన ప్రార్థిస్తున్నాను అని ట్వీట్ చేశారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా అద్వానీ నివాసానికి వెళ్లి కలిసొచ్చారు. మరోవైపు బిజెపి నేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి హార్దీప్ సింగ్ పురి, అద్వానీకి శుభాకాంక్షలు తెలియచేశారు.

# రాజ్యసభ స్టాండింగ్ కమిటీల్లో తెలుగు ఎంపీలు

**హైదరాబాద్,నవంబర్8:** రాజ్యసభ నూతన స్టాండింగ్ కమిటీల నియామక జరిగింది. రాజ్యసభ సెక్రటేరియట్ కమిటీలకు సంబం ధించిన వివరాలను బులిటెన్‌లో విడుదల చేసింది. కాగా, పలు కమిటీల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ఎంపీలను రాజ్యసభ చైర్మన్ ధన్కర్ జగదీప్ చోటు కల్పించారు. 9 కమిటీల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన రాజ్యసభ సభ్యులకు చోటు దక్కింది. బిజినెస్ అడ్వైజరీ కమిటీ, ఎథిక్స్ కమిటీల్లో విజయ సాయిరెడ్డి (వైఎస్సార్‌సీపీ), కె.కేశవ రావు (టిఆర్‌ఎస్)లకు చోటు కల్పించారు. కమిటీ ఆన్ రూల్స్‌లో డాక్టర్ కె.లక్ష్మణ్ (బిజెపి), కమిటీ ఆన్ ప్రివిలేజెస్‌లో జీవీఎల్ నర్సింహారావు (బిజెపి), కమిటీ ఆన్ సబార్బి నేట్ లెజిస్లేషన్‌లో కెఆర్ సురేశ్‌రెడ్డి (టిఆర్ ఎస్)లకు అవకాశం దక్కింది. హౌజ్ కమిటీకి చైర్మన్‌గా సిఎం రమేశ్ (బిజెపి) నియామకం. సభ్యుడిగా బి.లింగయ్య యాదవ్ (టిఆర్‌ఎస్) లు చోటు దక్కించుకున్నారు.ఇకకమిటీ రూ ల్స్, కమిటీ ప్రివిలేజెస్, బిజినెస్ అడ్వైజరీ కమిటీలకు చైర్మన్‌గా రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్కర్ కొనసాగనున్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:08/11/22

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:160 | DAY - KUIL SERIES Dr No:160 |
| 1st Prize Rs.100000/- 234574 | 1st Prize Rs.100000/- 746318 |
| 2nd Prize Rs.7000/- 45490 | 2nd Prize Rs.7000/- 11708 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15072 37833 42048 44175 46511 | 05462 17585 17765 27215 33599 |
| 56292 57380 58919 71855 95749 | 42874 52445 62614 78487 88777 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0984 1046 5425 5456 5561 6372 6827 | 0265 2839 4207 5956 6411 6627 7319 |
| 8458 8582 9691 | 8796 8885 9075 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0512 1996 3247 4303 4658 5516 5785 | 2468 2731 3249 4097 4350 6674 8018 |
| 6384 7907 9573 | 8165 8582 9476 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0127 2340 3089 4463 5244 7261 8889 | 0131 1776 3646 5121 6607 7302 8901 |
| 0332 2426 3098 4579 5390 7270 8950 | 0328 1887 3723 5203 6623 7573 8958 |
| 0726 2491 3160 4584 5394 7310 9165 | 0427 1959 3968 5373 6680 7641 9074 |
| 0781 2510 3199 4674 5471 7510 9386 | 0441 2037 3987 5374 6756 7656 9195 |
| 0820 2519 3219 4713 5479 7740 9555 | 0602 2307 4026 5455 6774 7746 9472 |
| 0868 2572 3251 4727 5841 7820 9570 | 0701 2341 4041 5460 6803 7781 9597 |
| 0927 2627 3600 4747 6029 7848 9865 | 0858 2349 4049 5466 6954 7799 9730 |
| 1283 2631 3618 4765 6196 7948 9909 | 0875 2676 4267 5503 7018 7804 9732 |
| 1455 2667 3844 4815 6248 7985 9911 | 1006 3172 4268 5521 7042 7957 9833 |
| 1598 2714 4039 4938 6273 8067 9982 | 1048 3230 4476 5746 7094 7958 9977 |
| 1733 2733 4112 4947 6396 8085 | 1074 3323 4599 6126 7141 8449 |
| 1775 2798 4233 4953 6441 8251 | 1265 3325 4669 6288 7195 8450 |
| 1781 3048 4270 5115 6824 8421 | 1414 3340 4863 6394 7211 8556 |
| 2163 3056 4326 5117 7057 8829 | 1451 3418 4927 6464 7257 8705 |
| 2246 3084 4381 5216 7229 8866 | 1733 3570 5039 6481 7274 8742 |

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:08/11/22

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:160 | DAY - DEER SERIES Dr No:160 |
| 1st Prize Rs.100000/- 938651 | 1st Prize Rs.100000/- 376245 |
| 2nd Prize Rs.7000/- 83656 | 2nd Prize Rs.7000/- 42458 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02049 36704 39698 59834 61984 | 17380 19355 28985 31360 33283 |
| 67562 87813 94307 95857 98774 | 35101 36444 42186 90380 92593 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0662 1740 2458 4971 5038 5967 6951 | 1203 2274 3276 4844 5467 5950 6084 |
| 8746 8873 9169 | 7617 7829 8160 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0789 1015 1700 1791 1920 2126 2266 | 2005 4251 4481 6476 6482 7247 8370 |
| 4264 6071 9281 | 9067 9220 9344 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0066 0948 2717 4355 6070 7661 8878 | 0124 1293 3721 4867 6062 7427 9161 |
| 0091 0996 2732 4840 6124 7713 8968 | 0157 1659 3809 4977 6078 7599 9205 |
| 0109 1037 2915 4894 6231 7726 9035 | 0168 1678 3831 5038 6128 7612 9218 |
| 0199 1161 2941 5091 6239 7844 9109 | 0229 1683 3845 5069 6322 7678 9385 |
| 0217 1460 3161 5095 6282 8069 9185 | 0290 1829 4094 5300 6370 7754 9446 |
| 0298 1526 3175 5110 6445 8103 9409 | 0355 1867 4202 5509 6384 7786 9564 |
| 0499 1531 3248 5120 6665 8150 9553 | 0425 1967 4283 5614 6691 7858 9616 |
| 0553 1627 3383 5225 6942 8243 9814 | 0491 2039 4419 5736 6723 7923 9690 |
| 0569 1645 3483 5252 7065 8332 9889 | 0817 2043 4552 5875 6855 8120 9718 |
| 0580 1788 3506 5474 7121 8433 9955 | 0950 2128 4566 5930 6966 8292 9981 |
| 0609 2233 3712 5485 7228 8473 | 0966 2337 4573 5936 7030 8408 |
| 0639 2252 3868 5577 7288 8628 | 0985 2371 4589 5960 7065 8564 |
| 0683 2366 3951 5749 7471 8636 | 1061 2414 4660 5994 7125 8940 |
| 0705 2395 4166 5921 7494 8640 | 1173 2848 4790 6028 7344 8945 |
| 0803 2661 4332 5926 7544 8670 | 1263 3528 4857 6044 7387 9141 |

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:08/11/22

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:160 | DAY - VAIRAM SERIES Dr No:19 |
| 1st Prize Rs.100000/- 831796 | 1st Prize Rs.50000/- 578423 |
| 2nd Prize Rs.7000/- 11378 | 2nd Prize Rs.7000/- 51383 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07086 25117 32771 36076 45535 | 11214 15829 55133 65116 73786 |
| 51727 68771 83441 93238 94337 | 75700 81017 81799 93947 97798 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0683 1298 2773 2896 4290 4611 5381 | 2006 3492 5427 5999 6017 6220 6405 |
| 6401 8855 8889 | 6432 7447 7934 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0340 1047 1538 1605 2806 5806 6000 | 0202 1363 3083 3636 4050 4911 5208 |
| 6267 7183 8434 | 7147 7571 7844 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0086 1987 3207 4932 6511 7725 9027 | 0134 1696 3672 5299 6963 8019 9164 |
| 0304 2010 3529 5299 6573 7835 9283 | 0255 1817 3894 5449 7003 8028 9381 |
| 0535 2293 3617 5396 6597 8075 9360 | 0366 2043 4021 5526 7146 8048 9395 |
| 0685 2389 3708 5439 6800 8078 9462 | 0515 2288 4172 5670 7157 8162 9414 |
| 0698 2640 3854 5638 6828 8081 9465 | 0712 2595 4225 5809 7272 8185 9479 |
| 0716 2748 4140 5789 6902 8336 9640 | 0795 2732 4263 5830 7323 8344 9700 |
| 0833 2979 4201 5811 6922 8349 9685 | 0900 2840 4267 5837 7330 8363 9732 |
| 1021 2997 4237 5849 7201 8413 9721 | 1144 2881 4269 6069 7544 8559 9845 |
| 1188 2999 4336 5866 7270 8465 9848 | 1235 2949 4303 6179 7643 8689 9882 |
| 1353 3015 4342 6017 7521 8528 9974 | 1324 2989 4441 6365 7686 8880 9985 |
| 1542 3033 4363 6158 7571 8588 | 1490 3007 4474 6541 7782 8897 |
| 1664 3035 4371 6364 7577 8695 | 1558 3270 4488 6674 7841 8945 |
| 1673 3067 4389 6385 7627 8752 | 1580 3298 4681 6702 7864 9036 |
| 1779 3176 4538 6389 7683 8786 | 1613 3502 4827 6835 7867 9129 |
| 1909 3193 4720 6392 7705 8930 | 1690 3537 5213 6863 7941 9134 |

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:08/11/22

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:160 | DAY - MANI SERIES Dr No:19 |
| 1st Prize Rs.50000/- 373287 | 1st Prize Rs.50000/- 844393 |
| 2nd Prize Rs.7000/- 10507 | 2nd Prize Rs.7000/- 86344 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02866 23192 27527 29672 49865 | 18400 18423 36855 37090 47637 |
| 60448 68596 73582 75307 91152 | 56061 60547 62691 64316 88995 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1425 3023 3580 4186 4451 5183 7773 | 0497 0601 0669 1409 4440 5667 5778 |
| 9005 9791 9948 | 6444 7760 8771 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0453 1065 1201 1815 2650 3147 4534 | 0086 1676 3556 3628 3704 3858 3978 |
| 6849 6915 8847 | 4671 4850 6847 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0051 1340 3283 4764 5947 7741 9279 | 0121 1243 2985 4848 6423 7745 9455 |
| 0140 1362 3286 4813 5949 7886 9332 | 0184 1487 3324 4880 6488 8260 9463 |
| 0294 1665 3406 4816 6167 8042 9351 | 0322 1762 3435 4939 6545 8303 9485 |
| 0363 1790 3415 4855 6269 8107 9476 | 0487 2140 3479 5171 6614 8523 9596 |
| 0392 1836 3516 4879 6312 8157 9644 | 0569 2195 3509 5262 6636 8584 9713 |
| 0542 1893 3551 4898 6323 8216 9778 | 0614 2331 3519 5297 6644 8788 9714 |
| 0651 2066 3682 4926 6382 8318 9808 | 0676 2347 3811 5557 6676 8802 9901 |
| 0686 2184 3760 5046 6389 8387 9867 | 0711 2381 4032 5698 6884 8843 9926 |
| 0717 2278 3767 5215 6536 8480 9872 | 0776 2413 4070 5883 6977 8857 9970 |
| 0816 2293 4001 5397 6544 8481 9918 | 0816 2485 4076 6030 7219 8944 9988 |
| 0996 2327 4086 5449 6685 8586 | 0835 2498 4093 6121 7273 8975 |
| 1059 2696 4089 5487 7298 8624 | 0839 2567 4152 6225 7344 9126 |
| 1121 2751 4142 5505 7342 8645 | 1114 2772 4376 6300 7379 9133 |
| 1133 2921 4166 5525 7458 8806 | 1164 2904 4677 6328 7393 9165 |
| 1173 3267 4400 5914 7613 8969 | 1218 2924 4784 6416 7635 9245 |

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:08/11/22

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:160 | DAY - VISHNU SERIES Dr No:160 |
| 1st Prize Rs.50000/- 256503 | 1st Prize Rs.50000/- 632827 |
| 2nd Prize Rs.7000/- 43904 | 2nd Prize Rs.7000/- 54105 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04892 07513 13386 20444 20784 | 18263 26507 31869 32482 52624 |
| 40268 61966 86276 90218 93121 | 55490 77036 81394 83058 89885 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0363 1651 2896 3537 5650 6164 6508 | 0115 0232 0356 0659 1001 1722 4347 |
| 6830 7051 9075 | 5157 5202 9774 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3222 3524 5837 6234 6572 7492 7783 | 2020 2219 4064 5375 6364 6682 8685 |
| 8358 9140 9708 | 9042 9675 9890 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0031 1414 2370 3839 5822 7494 8787 | 0016 2377 4023 5184 6740 8103 9003 |
| 0116 1455 2406 4013 5902 7744 8862 | 0198 2551 4066 5279 6924 8219 9070 |
| 0151 1516 2414 4283 6082 7763 8900 | 0344 2675 4099 5284 7020 8286 9147 |
| 0211 1551 2540 4471 6108 7860 9001 | 0855 2756 4106 5302 7080 8446 9177 |
| 0213 1565 2574 4637 6161 7930 9002 | 0950 3100 4126 5529 7280 8505 9402 |
| 0399 1583 2663 4790 6171 8077 9360 | 1040 3158 4515 5620 7301 8545 9445 |
| 0519 1636 2836 4853 6499 8094 9377 | 1155 3187 4736 5628 7340 8688 9730 |
| 0537 1665 2958 4883 6532 8303 9424 | 1228 3204 4753 5640 7535 8711 9782 |
| 0548 1680 3010 4955 6576 8347 9554 | 1253 3268 4772 5843 7630 8725 9821 |
| 0561 1831 3017 5014 6594 8388 9802 | 1611 3404 4892 5877 7662 8762 9897 |
| 0607 1869 3060 5191 7078 8406 | 1655 3493 5041 5887 7684 8778 |
| 0680 2178 3668 5390 7119 8470 | 1904 3747 5055 5971 7805 8785 |
| 0755 2179 3703 5399 7149 8569 | 2022 3780 5126 6303 7858 8958 |
| 0793 2205 3750 5454 7323 8661 | 2186 3849 5158 6309 7930 8972 |
| 0851 2352 3781 5615 7398 8739 | 2349 4020 5171 6416 8011 8983 |

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:08/11/22

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:160 | DAY - LION SERIES Dr No:19 |
| 1st Prize Rs.50000/- 126444 | 1st Prize Rs.50000/- 558987 |
| 2nd Prize Rs.7000/- 72519 | 2nd Prize Rs.7000/- 14487 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15519 26208 26957 37318 48664 | 14901 25720 36728 47466 58503 |
| 59429 61715 72233 83139 94331 | 69185 71440 82101 82664 93316 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0452 1116 2031 3351 3600 3892 7055 | 1661 2334 4400 5796 5881 5940 6391 |
| 8205 9124 9593 | 8216 8272 8838 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0273 3270 3849 4416 5418 5520 5721 | 1093 2688 3053 3145 3621 3757 5754 |
| 7484 8005 9495 | 7842 8280 8562 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0001 1224 2587 4196 5986 7961 9221 | 0158 1233 3315 4829 6661 7767 8728 |
| 0024 1229 2656 4282 6062 8076 9360 | 0296 1427 3381 5336 6696 7780 8765 |
| 0149 1281 2879 4283 6320 8131 9439 | 0359 1449 3500 5416 6755 7823 8783 |
| 0176 1463 3054 4305 6408 8148 9456 | 0521 1588 3574 5429 6756 8006 8897 |
| 0207 1548 3138 4412 6430 8150 9524 | 0600 1704 3685 5481 7094 8157 8920 |
| 0243 1771 3250 4692 6452 8279 9545 | 0641 1917 3766 5582 7116 8200 9111 |
| 0427 1790 3266 4795 6584 8323 9613 | 0654 1922 3866 5654 7146 8247 9472 |
| 0487 1944 3307 4815 6606 8395 9832 | 0736 2439 4257 6087 7328 8319 9571 |
| 0525 2045 3486 4981 6853 8527 9837 | 0766 2516 4267 6128 7343 8417 9606 |
| 0536 2249 3501 5390 6931 8730 9966 | 0999 2731 4412 6146 7383 8472 9762 |
| 0597 2361 3548 5433 7152 8766 | 1001 2829 4585 6287 7424 8491 |
| 0612 2461 3902 5515 7625 8800 | 1020 2843 4601 6350 7526 8569 |
| 0884 2481 3927 5577 7693 9101 | 1087 3116 4609 6360 7534 8578 |
| 0993 2521 3963 5912 7799 9135 | 1135 3164 4656 6532 7685 8612 |
| 1145 2580 4178 5958 7940 9171 | 1223 3243 4827 6592 7736 8644 |

# టార్గెట్ @100

≫ సారించాలని కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ పథకాలపై ఈ రెండు రాష్ట్రాలలో అత్యంత ఆకర్శణ ఉంగా, రైతుబంధు,రైతుభీమా, కల్యాణలక్ష్మీ,దళితబంధు వంటి అనేక పథకాలు అక్కడి ప్రజల్లో కెసిఆర్ పట్ల ఎంతో ఆకర్శణను పెంచాయని పలు నివేదికలు అందాయి. బిఆర్‌ఎస్‌పై ఆయా రాష్ట్రాలలో నిర్వహించిన సర్వేలలోనూ మంచి స్పందన కనిపించింది. వీటికి తోడు మహారాష్ట్రలో రైతుల ఆత్మహత్యలు అధికం, రైతు ఉద్యమాలు నిరంతరం జరుగుతుంటాయి. కర్ణాటకలోనూ ఇదే పరిస్థితి, బాబ్లీ,ఆల్మట్టి వంటి వివాదాలు,ఆయా రాష్ట్రాలతో ఉన్నా తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఎంతో సంయమనంతో వ్యవహరిస్తూ అక్కడి ప్రజల మనసులను టిఆర్‌ఎస్ గెలుచుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై అక్కడి ప్రభుత్వాన్ని ఒప్పించి,ప్రారంభోత్స వానికి ఆ రాష్ట్ర సిఎంను కూడా ఆహ్వానించింది. కర్ణాటక ఎన్నికల మేనిఫెస్టోలలో తెలంగాణ పథకాలు ప్రస్థావనకు వచ్చాయి. అక్కడి ప్రజలు నేతలు తరచూ తెలంగాణ మోడల్‌ను ప్రస్తావిస్తుంటారు. మహారాష్ట్ర కర్ణాటకలో ఉన్న రైతు సమస్యలను కేంద్రంగా చేసుకుని విస్తృత కిసాన్ సమితి వర్క్‌షాపును కూడా ఏర్పాటు చేయాలని సిఎం భావిస్తున్నారు. ఈ నెలాఖరులో లేదా డిసెంబర్‌లో ఈ సదస్సు ను తెలంగాణలోనే నిర్వహించనున్నారని సమాచారం. దేశంలోని దళిత మేధావులు, రిటైర్డ్ ఐఎఎస్‌లు,రిటైర్డ్ హైకోర్టు జడ్జీలతో దీనిని పెద్ద ఎత్తున నిర్వహించే యోచనలో ఉన్నారు. త్వరలో ముఖ్యమంత్రి కెసిఆర్ జిల్లాల పర్యటన చేపట్టనున్నారు. మునుగోడు ప్రచారంలో తల మునకలై తమ నియోజకవర్గాలకు దూరమైన ఎమ్మెల్యేలను ఇక తాను పిలిస్తే తప్ప హైదరాబాద్ రావొద్దని సిఎం ఆదేశించారని సమాచారం. నియోజకవర్గాలనే క్షేత్రంగా చేసుకుని ఎమ్మెల్యేలంతా పనిచేయాలని, ప్రజలతోన ఉండాలని సూచించారు. ప్రజలకిచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని సిఎం ఎమ్మెల్యేలకు సూచించారు. ప్రజల సేవలో పునరంకితమై, ప్రజల మధ్యనే ఉండాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం,కమ్మం,ఆదిలాబాద్,కరీంనగర్ జిల్లాల్లో పర్యటించాలని సిఎం భావిస్తున్నారు. కాగా, మునుగోడు ఎన్నికల్లో ఇన్‌చార్జీల వారీగా ఫలితాలను పరిశీలించిన సమయంలో చాలా చోట్ల మంత్రులు,ఎమ్మెల్యేల పనితీరు బాగాలేని తేలింది. కమ్యూనిస్టు పార్టీల మద్దతు లేకపోతే మునుగోడులో టిఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపు కష్టంగా ఉండేదని ఆ పార్టీ అధిష్ఠానం అంగీకరించినట్లు సమాచారం. ముందస్తుగానే కమ్యూనిస్టులతో సిఎం కెసిఆర్ దోస్తి చేయడం ఎంతో కలిసి వచ్చిందంటున్నారు. 2023లో వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుంచే ఎన్నికల వ్యూహాలను రూపొందించుకునే పనిలో కెసిఆర్ పడ్డారు. మునుగోడు నియోజకవర్గంలో మంత్రులు,ఎమ్మెల్యేలు అత్యధిక స్థాయిలో పాల్గొన్నట్లుగా వచ్చే అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో కుదరదని, ఎవరి నియోజకవర్గంలో వారు బిజీగా ఉంటారని, ఈ నేపథ్యంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలు వ్యూహాలు చాలా పదునుగా ఇప్పటి నుంచే రూపొందించుకోవాలని, ప్రత్యేక పరిస్థితులను ఏర్పాటు చేసుకోవాలని సిఎం కెసిఆర్ భావిస్తున్నట్లు సమాచారం.

## శ్రీలక్ష్మికి హైకోర్టులో ఊరట

≫ కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా విధులు నిర్వహించారు.ఆ సమయంలో మైనింగ్ లీజులు పొందేందుకు శ్రీలక్ష్మి ఓఎంసీకి సహకారించారని ఆరోపణలు వెల్లువెత్తాయి.ఇందుకుగాను ఆమె భారీ మొత్తంలో ముడుపులు తీసు కున్నారనే ప్రచారం జరిగింది.

ఈ వ్యవహారంపై విచారణ చేపట్టిన సీబీఐ అధికారులు శ్రీలక్ష్మిని తీవ్ర అనా రోగ్య పరిస్థితుల నడుమ అరెస్ట్ చేసి జైళ్లో పెట్టారు.దాదాపు ఏడాది పాటు జైలులో గడపాల్సి వచ్చింది.

తెలంగాణా హైకోర్టు శ్రీలక్ష్మిపై అభియోగాలకు సరైన ఆధారాలు లేవని హైకోర్టు అభిప్రాయపడింది. శ్రీలక్ష్మికి మైనింగ్ కేసులో క్లిన్‌చిట్ లభించడంతో ఏపీ ప్రధాన కార్యదర్శిగా నియామకానికి అడ్డంకులు తొలిగినట్ల యింది. అయితే హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టులో సవాల్ చేసే అవకాశం ఉందని సీబీఐ అధికార వర్గాలు వెల్లడించాయి.

# ఆకాశంలో అద్భుతం

≫ అస్సాంలోని గౌహా తిలో అత్యధికంగా గంటా 43 నిమిషాల పాటు సంపూర్ణ చంద్ర గ్రహణం కనిపించగా తెలుగు రాష్ట్రాల్లో కేవలం 39 నిమిషాల పాటే దర్శనమిచ్చింది. హైదరాబాద్ సహా పలుచోట్ల వాతావరణం సవ్యంగా లేకపోవడంతో గ్రహణ దృశ్యాలు అస్పష్టంగా నే కనిపించాయి. భారత్ సహా అన్ని దేశాల్లో ఒక్కో చోట ఒక్కో సమయంలో ఈ గ్రహణం కనిపించింది. సంపూర్ణ చంద్ర గ్రహణం నేపథ్యంలో దేశ వ్యాప్తంగా అన్ని దేవాలయాలను ఉదయం తొమ్మిది గంటల నుంచే మూసివేయగా తిరిగి రాత్రి ఏడున్నర గంటల తరువాత సంప్రోక్షణ ద్వారా ఆలయాలను శుద్ధిచేసి మళ్లీ భక్తుల దర్శ నార్థం తెరిచారు. మరోవైపు గ్రహణ సమయంలో నదుల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు చేయడం కనిపించింది.

ఈ ఏడాది చివరి సంపూర్ణ చంద్ర గ్రహణం ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలను కనువిందు చేసింది. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2.39 గంటల నుంచి సాయంత్రం 6.27 గంటల వరకు ఈ గ్రహణం ఏర్పడగా ఈ వ్యవధి ఒక్కో ప్రాంతంలో ఒక్కో రీతిన వుండడం గమనార్హం. ఇతర దేశాల సంగతి ఎలావున్నా భారత్ లోని అన్ని నగరాలలోనూ అనేక సమయాలలో గ్రహణం కనిపించింది. భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలలో గ్రహణం పూర్తిగా కనిపించగా ఇతర ప్రాంతాల్లో పాక్షికంగా కనిపించింది. ఈశాన్య రాష్ట్రమైన అస్సాం రాజధాని గౌహతిలో అత్యధికంగా గంట 43 నిమిషాల పాటు, కోల్‌కతాలో గంటా 27 నిమిషాట పాటు కనిపించింది. ఇత ర ప్రాంతాలలో గరిష్ఠంగా గంట నుంచి అరగంట వరకు వుంది. తెలుగు రాష్ట్రాల్లో గ్రహణం 39 నిమిషాల పాటు కనిపించింది. ఈశాన్య రాష్ట్రాలలో చలికాలంలో సాయంత్రం ఐదు గంటల తరువాత చీకటి పడుతుండడంతో ఇక్కడ సంపూర్ణ చంద్ర గ్రహణం బాగా కనిపించింది. ఇక భారత్‌లోని ఇతర ప్రాంతాలలో చంద్రోదయం సమయంలోనే గ్రహణం వుండడంతో చంద్రుడు పూర్తిగా కాకుండా పావు భాగం వరకు మాత్రమే కనిపించలేదు. ఇదే సమయంలో హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల లోని పలుచోట్ల వాతావరణం సరిగ్గా లేక పోవడం వల్ల గ్రహణ దృశ్యాలు స్పష్టంగా కనిపించలేదు. మొత్తం మీద భారత్‌లో సాయంత్రం ఐదు గంటల 40 నిమిషాల నుంచి ఆరు గంటల 19 నిమిషాల పాటు గ్రహణం కనిపించింది. ఈసారి చంద్ర గ్రహణాన్ని నేరుగా చూడవచ్చని శాస్త్రవేత్తలు చెప్పడంతో అనేకచోట్ల ప్రజలు నల్ల కళ్ల జోళ్లతో పాట సాధారణ కళ్ల జోళ్లతో దీనిని వీక్షించారు. నగరంలోని బిర్లా ప్లానిటోరియం వద్ద గ్రహణం సమయంలో బాగా సందడి కనిపించింది. టీవీ ఛానళ్లలో గ్రహ ణ దృశ్యాలను ప్రత్యక్ష ప్రసారం ద్వారా చూపడంతో వీటిని కూడా చాలా మంది వీక్షించారు. కాలుష్యం కారణంగా ఢిల్లీతో పాటు పలు నగరాలలో చంద్ర గ్రహణ దృ శ్యాలు స్పష్టంగా కనిపించలేదని ఆయా ప్రాంతాల ప్రజలు తెలిపారు.

**సంప్రోక్షణ తరువాత తెరుచుకున్న ఆలయాలు..నదీ తీరాల వద్ద భక్తుల పూజలు**

ఇదిలావుండగా సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా మంగళవారం ఉదయం తొమ్మిది గంటల సమయంలోనే మూతపడ్డ దేవాలయాలు తిరిగి రాత్రి ఎనిమిది గంట ల తరువాత సంప్రోక్షణ అనంతరం భక్తుల సందర్శనార్థం తెరిచారు. అయితే రాహు, కేతువుల పూజలు జరిగే శ్రీకాళహస్తి దేవాలయం మాత్రం గ్రహణ సమయంలో యధావిధిగా తెరిచివుంది. మరోవైపు చంద్ర గ్రహణ వేళ నదీ తీరాల వెంట లక్షల సంఖ్యలో భక్తులు పూజలు నిర్వహించడం కనిపించింది.



మంగళవారం మహారాష్ట్రలోకి ప్రవేశించిన భారత్ జోడో యాత్రలో రాహుల్‌కు స్వాగతం పలుకుతున్న పలువురు సిక్కునేతలు

# ఇక విచారణ

≫ నలుగురు అధికార పార్టీ ఎంఎల్‌ఎలను బిజెపిలోకి వచ్చేలా చేసేందుకు యత్నించిన రామచంద్ర భారతి, సింహయాజులు, నం దకుమార్‌లు మొయినాబాద్ పోలీసులకు దొరికిపోవడం తెలిసిందే. ఈ కేసులో పోలీసులు పక్కాగా వ్యవహరించి రామచంద్ర భారతి, సింహ యాజులు, నందకుమార్‌లను అరెస్టు చేయడం విదితమే. దీనిపై అదే రోజున సైబరాబాద్ కమిషనర్ మీడియాతో మాట్లాడి వివరాలు వెల్లడించగా మరుసటి రోజున ముగ్గురు నిందితులను ఎసిబి కోర్టులో హాజరు పరచగా సరైన వివరాలు లేవన్న కారణంగా ఆ కోర్టు న్యాయమూర్తి నిందితులను రిమాండుకు తరలించేందుకు నిరాకరించారు. దీంతో పోలీసులు ము గ్గురు నిందితులకు ఎసిబి కోర్టు ఆదేశాల మేరకు సిఆర్‌పిసి 41ఎ సెక్షన్ కింద నోటీసులు జారీ చేయడంతో పాటు ఎసిబి కోర్టు నిర్ణయాన్ని హై కోర్టులో సవాల్ చేసి, ముగ్గురు నిందితులను తిరిగి ఎసిబి కోర్టులో హాజరు పరిచి రిమాండు విధించేలా చేయడంలో సఫలం అయ్యారు. ఇదే సమయంలో టిఆర్‌ఎస్ నేతలు ఈ కుట్ర వెనుక బిజెపి కేంద్ర నాయకులు వున్నారని ఆరోపణలు చేయడంతో రాజకీయంగా దుమారం రేగింది. దీంతో బిజెపి నాయకులు కూడా ఎదురుదాడికి దిగి, టిఆర్‌ఎస్ నేతలు చెబుతున్నదంతా బోగస్‌గా అభివర్ణిస్తూ ఈ కేసు విచారణను రాష్ట్ర పోలీసు విభాగం నుండి సిబిఐ లేదా మరేదైనా స్వతంత్ర సంస్థ ద్వారా జరిపించాలని హైకోర్టులో పి టిషన్ దాఖలు చేసింది. మునుగోడు ఉప ఎన్నికలకు వారం రోజుల ముందు జరిగిన ఈ ఘటన బిజెపి, టిఆర్‌ఎస్‌ల మధ్య మాటల యుద్ధాన్ని పెంచింది. కాగా బిజెపి దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు మొయినాబాద్ ఫాం హౌస్ ఘటనలో పోలీసుల విచారణపై స్టే విధించింది. ఇదే సమయంలో ఈ కేసులో అరెస్టయిన ముగ్గురు నిందితులు రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లు తమ అరెస్టు అక్రమమని సుప్రీం కోర్టును ఆశ్రయించారు. తమపై నమోదైన కేసు ను కొట్టివేయాలని వారు కోరారు. ఇలా మొయినాబాద్ ఫాం హౌస్ కేసు ఎసిబి కోర్టులో మొదలై హైకోర్టు నుంచి సుప్రీం కోర్టు వరకు వెళ్లింది. దీనిపై సుప్రీం కోర్టులో విచారణ సాగుతుండగానే బిజెపి పిటిషన్‌పై హైకోర్టు విధించిన స్టేను తొలగించాలని రాష్ట్ర సర్కారు హైకోర్టులో మరో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై సోమవానం నాడు సుదీర్ఘంగా విచారించిన హైకోర్టు మంగళవారం సాయంత్రం తీర్పును వెలువరించడంతో పాటు ఈ కేసుపై కీలక ఆదేశాలు జారీ చేసింది. సంచలనం రేపిన మొయినాబాద్ ఫాం హౌస్ కేసుపై స్టేను ఎత్తివేస్తున్నట్లు పేర్కొన్న హైకోర్టు ఇదే సమయంలో ఈ కేసుపై పోలీసుల విచారణ కొనసాగవచ్చని తెలిపింది. ఇలాంటి కేసుల్లో విచారణ ఎక్కువ రోజుల పాటు నిలిపివేయడం మంచిది కాదని హైకోర్టు ఈ సందర్భంగా అభిప్రాయపడింది. ఫాం హౌస్ కేసులో విచారణపై విధించిన స్టేను ఎత్తేసిన హైకోర్టు ఇదే సమయంలో ఇదే కేసు విచారణపై బిజెపి దాఖలు చేసిన పిటిషన్ కూడా విచారణకు అర్హత కలిగినదని పేర్కొంది. ఈ పిటిషన్‌ను పెండింగ్‌లో వుంచిన హై కోర్టు దీనిపై మరింత లోతుగా విచారణ సాగించాలని, ఇందుకు సంబంధించి మరిన్ని వివరాలు అందించాలని పిటిషన్‌దారున్ని కోరింది. దీంతో పాటు ఈ కేసు విచార ణకు సంబంధించిన వివరాలను సమర్పించాలని పోలీసులను ఆదేశించింది. బిజెపి దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ నెల 18వ తేదీన విచారణ చేస్తామని హైకోర్టు పేర్కొం ది. కాగా ఫాం హౌస్ కేసుపై స్టే తొలగడంతో దీనిపై పోలీసుల విచారణ వేగం పుంజుకోనుంది. ఈ కేసులో అరెస్టయిన రామచంద్ర భారతి, సింహయాజులు, నందకు మార్‌లు ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో వుండడం తెలిసిందే. ఈ కేసులో వీరిని పోలీసులు పూర్తిగా విచారణ చేయక పోవడంతో ముగ్గురిని వారం రోజుల పాటు కస్టడీకి కోరే వీలుంది. దీనిపై ఒకటి రెండు రోజుల్లో మొయినాబాద్ పోలీసులు ఎసిబి కోర్టులో పిటిషన్ దాఖలు చేసే వీలుంది.

**ఎసిబి కోర్టులో నేడు నిందితుల బెయిలు పిటిషన్‌పై విచారణ**

ఇదిలావుండగా ఫాం హౌస్ కేసులో అరెస్టయి చంచల్‌గూడ జైల్లో పది రోజులుగా రిమాండులో వున్న రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌ల బెయిలు పిటిషన్ బుధవారం నాడు ఎసిబి కోర్టులో విచారణకు రానుంది. తమపై నమోదైన కేసును కొట్టివేయాలని ఈ ముగ్గురు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, దీని పై ఎసిబి కోర్టులో విచారణ జరుగుతుందని సర్కారు తరపు న్యాయవాది సోమవారం నాడు సుప్రీం కోర్టుకు వెల్లడించడం తెలిసిందే. ఇదే సమయంలో ముగ్గురు నింది తులకు బెయిలు ఇవ్వరాదని కూడా పోలీసులు ఎసిబి కోర్టును కోరారు. ఈ నేపథ్యంలో దీనిపై ఎసిబి కోర్టు బుధవారం ఎలాంటి నిర్ణయం వెలువరించనుందో రాజకీయ పార్టీల్లో ఆసక్తి నెలకొంది.

## వారం - వర్జ్యం

**9-11-2022 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి విశాఖ
పాడ్యమి మ.3-34; కృత్తిక రా.02-18
వర్జ్యం మ.01-43 ల 03-23
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఆకస్మిక ప్రయాణం చేస్తారు. సొంతింటి ఆలోచనలు ఫలించే సూచన.

**వృషభం:** స్థిరాస్తుల విషయంలో తొంద రపాటు నిర్ణయం మంచిది కాదు.

**మిథునం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపి స్తుంది. కుటుంబంలో శుభకార్యం.

**కర్కాటకం:** వ్యాపారులకు అనుకోని నష్ట సూచన. ఓర్పుతో ఉండండి.

**సింహం:** శ్రమకు తగిన గుర్తింపు లభి స్తుంది. క్రీడాకారులకు ఆర్థిక ప్రోత్సాహం.

**కన్య:** కళాకారులకు సన్మాన యోగం. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**తుల:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభ్యం.

**వృశ్చికం:** ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి. నూతన వాహన యోగం.

**ధనుస్సు:** ఉత్సాహంగా గడుస్తుంది. శత్రు వులు మిత్రులవుతారు. చర్చలు వాయిదా.

**మకరం:** ఉద్యోగులకు పదోన్నతి సూచన. అన్ని విషయాల్లో ఆచితూచి వ్యవహరిస్తారు.

**కుంభం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. ఆకస్మిక ఖర్చులుంటాయి.

**మీనం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. శుభ కార్య చర్చలు ఫలించే సూచనలున్నాయి.

- **పాలకుర్తి సంతోష్ శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# రామచంద్ర భారతిపై మరో కేసు నమోదు

**హైదరాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త:** టిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలను ప్రలోభ పెట్టేందుకు యత్నించిన ఘటనలో అడ్డంగా దొరికిపోయి జైలు పాలయిన ఫరీదాబాద్‌కు చెందిన రామచంద్రభారతి అలి యాస్ సతీష్ శర్మపై తాజాగా బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో మరో కేసు నమోదయ్యింది. ఎంఎల్ఎలను ప్రలోభ పెట్టేందుకు యత్నించి న ఘటనలో మొయినాబాద్ పోలీసు స్టేషన్‌లో రామచంద్ర భారతి సహా సింహయాజులు, నంద కుమార్‌లపై కేసు వుండడం తెలిసిందేజ ఈ కేసులో రామచంద్ర భారతితోపాటు మిగతా ఇద్దరు ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో రిమాండులో వున్నారు. కాగా ఇందులో రామచంద్ర భారతి నకిలీ ఆధార్‌కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్‌లు మూడేసి కలిగివున్నాడని తాండూరు ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు మూడు రోజుల క్రితమే బంజారాహిల్స్ పోలీసులు రామ చంద్ర భారతిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినా ఈ విషయాన్ని రహస్యంగా వుంచారు. ఈ కేసుకు సంబంధించిన ఆధారాలను పోలీసు లు సేకరించసాగారు.మొయినాబాద్‌ఫాంహౌస్ కేసులో రామచంద్ర భారతి సహా ఇతర నిందితుల బెయిలు పిటిషన్‌పై ఎసిబికోర్టులో బుధవారం విచారణ జరగనున్న తరుణంగా బంజారాహిల్స్‌లో రామ చంద్రభారతిపై నమోదైన కేసు వెలుగు చూసింది. ఒకవేళ బుధవారం రామచంద్రభారతికి కోర్టులో బెయిలు లభిస్తే బంజారాహిల్స్‌లో నమోదైన కేసులో మళ్లీ అరెస్టయ్యే వీలుంది.



వర్ధన్నపేటలో ఘోర రోడ్డు ప్రమాదం

## ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి

**వర్ధన్నపేట, నవంబర్ 8, ప్రభాతవార్త:** వర్ధన్నపేటలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకొని ఒకే కుటుంబంలో ముగ్గురు మృతిచెందిన సంఘటన వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని డీసీతండా వద్ద చోటు చేసుకుంది. స్థానికులు, ఎస్ఐ రామారావు తెలిపిన వివరాల ప్రకారం ప్రకాశం జిల్లా శంకరాపురానికి చెందిన ఇల్లూరి కృష్ణారెడ్డి(40) వరంగల్‌లోని పెరుకవాడలో గత 14 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నారు. జీవిక తన స్వగ్రామంలో అయ్యప్పస్వాములకు మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించుకుని వెళ్లారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి వరంగల్ నగరానికి కారులో బయలేరారు. డీసీతండా వద్దకు రాగానే రోడ్డు పక్క ఆగి ఉన్న లారీని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దంపతులు కృష్ణారెడ్డి వరలక్ష్మి (35), కుమారుడు వెంకటసాయిరెడ్డి(14) అక్కడికక్కడే మృతిచెందారు సమాచారం అందుకున్న పోలీసులు కారులో ఇరుక్కుపోయిన మృతదేహాలను జెసిబి సహాయంతో వెలికి తీశారు. కాగా కారులో ప్రయాణిస్తున్న వారు 9మంది ఉండగా, మిగతా ఆరుగురు రవీందర్‌రెడ్డి, లక్ష్మీదేవి, విజ్ఞాన్, హేమలతరెడ్డి, శ్రీధర్‌లకు తీవ్ర గాయాలు కావడంతో వారిని చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గన్‌మిస్‌ఫైర్: ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కానిస్టేబుల్ మృతి

**ఆసిఫాబాద్ ప్రభాతవార్త:** కొమురంభీం జిల్లా కౌటాల పోలీస్ స్టేషన్‌లో సెంట్రీ డ్యూటీలో ఉన్న రజనీకుమార్ గన్ మిస్‌ఫైర్ కావడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఆయనను కాగజ్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్సచేసి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రజనీకుమార్ మృతి చెందినట్లుగా పోలీసులు ప్రకటించారు. 2020 బ్యాచ్‌కు చెందిన రజనీకుమార్ కౌటాల పోలీస్‌స్టేషన్‌లో సెంట్రీగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గన్‌మిస్ ఫైర్ కావడానికి గల కారణాలపై పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు. గతంలో కూడా ఈ తరహా ప్రమాదాలు జరిగాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఓ పోలీస్ స్టేషన్ పరిధిలో గన్ మిస్ ఫైర్ అయి హెడ్ కానిస్టేబుల్ సంతోష్ మృతి చెందిన విషయం మరువకే ముందే ఈ సంఘటన జరగడం విచారకరం. నైట్ డ్యూటీలో ఉన్న ఆయన ఆయుధాలను పరిశీలిస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటన ఈ ఏడాది ఫిబ్రవరి 12న జరిగింది. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి సబ్ జైలులో గన్ మిస్ ఫైర్ అయ్యి ఏఆర్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ మృతి చెందారు. విధులు ముగించుకొని మరో కానిస్టేబుల్‌కు బాధ్యత అప్పగిస్తున్న సమయంలోనే ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటన 2021 మే 8వ తేదీన చోటు చేసుకుంది. కొమరం భీమ్ జిల్లా ఆసిఫాబాద్ జిల్లాలోని తిర్యాని పోలీస్ స్టేషన్‌లో తుపాకీని శుభ్రం చేస్తున్న సమయంలో గన్ మిస్ ఫైర్ అయింది. ఈ ఘటనలో ఓ కానిస్టేబుల్ అక్కడికక్కడే మృతి చెందారు. 2020 ఫిబ్రవరి 22న ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2021 ఏప్రిల్ 12న గన్ మిస్ ఫైర్‌తో వివాహిత మృతి చెందింది. ఏపీలో ఏపీఎస్పీ స్థాయి అధికారి అనంతపురం పర్యటనకు వెళ్తూ తన తుపాకీని హోంగార్డు వద్ద భద్రపరిచాడు. తుపాకీని ఇంట్లో దాచిపెట్టాడు. హోంగార్డు ఆ తుపాకీని భార్యకు చూపిస్తున్న సమయంలో ప్రమాదం జరిగిందని అతని భార్య మృతి చెందింది.

## విద్యార్థినితో ఉపాధ్యాయురాలి ప్రణయం! లింగమార్పిడితో ఒక్కటైన జంట..



**భరత్‌పూర్:** ఉపాధ్యాయురాలికీ, విద్యార్థినికీ మధ్య స్నేహం ప్రేమగా మారి వివాహానికి దారితీసిన అరుదైన ఘటన రాజస్థాన్‌లో జరిగింది. రాజస్థాన్‌లోని భరత్‌పూర్‌కు చెందిన మీరా(29) అనే ఉపాధ్యాయురాలు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పీఈటీగా పని చేసేవారు. అదే పాఠశాలలో కల్పన అనే అమ్మాయితో మీరాకు స్నేహం ఏర్పడింది. కల్పన కబడ్డీ ప్లేయర్. ఆమెకు ఆటలో మెళకువలు నేర్పే సమయంలో మీరాకు సన్నిహితమైంది. ఇద్దరి మధ్యా ప్రేమానురాగాలు మొలకెత్తాయి. దాంతో, కలిసి జీవించాలని నిర్ణయం చుకున్నారు. పెళ్లి కోసం మీరా లింగ మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఆ తర్వాత తన పేరును ఆరవ్‌కుంతల్‌గా మార్చుకున్నారు. వివాహం విషయంలో వీరిద్దరూ తమ కుటుంబసభ్యులను ఒప్పించగలిగారు. దాంతో, ఎలాంటి సమస్యా లేకుండా దంపతులుగా మారారు. పాఠశాలలోని ఆటలలో కల్పనతో తన పరిచయం ప్రేమగా మారిందని ఆరవ్ తెలిపారు. తనకు నలుగురు అక్కలున్నారని, తాను కూడా అమ్మాయిగా పుట్టినప్పటికీ బాల్యం నుంచే అబ్బాయిగా ఉండాలనిపించేదని తెలిపారు. అందుకే లింగమార్పిడి చేయించుకున్నానన్నారు. తనకు 2019, డిసెంబర్ 25న తొలి లింగమార్పిడి శస్త్ర చికిత్స జరిగిందని, ఆ తర్వాత 2021లో తుది సర్జరీ జరిగిందని ఆరవ్ తెలిపారు. ఆరవ్ ప్రోత్సాహంతోనే తాను మూడురాష్ట్రస్థాయి, ఒకజాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనానని కల్పన తెలిపారు. ఓవేళ ఆరవ్‌కు సర్జరీ జరగకపోయినా తనని పెళ్లి చేసుకునేదాన్నని కల్పన స్పష్టంచేశారు. వచ్చే ఏడాది జనవరిలో దుబాయ్‌లో జరిగే అంతర్జాతీయ కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు కల్పన సిద్ధమవుతున్నారు.

## కాంగ్రెస్ జోడో యాత్ర ట్విట్టర్ ఖాతాలు నిలిపివేయాలి

### బెంగళూరు కోర్టు ఆదేశం

**బెంగళూరు:** కాంగ్రెస్ భారత్ జోడో యాత్ర ఖాతాలను నిలిపివేయాలని ట్విట్టర్ సంస్థను బెంగళూరులోని కమర్షియల్ కోర్టు ఆదేశించింది. కాంగ్రెస్ అగ్రనేత = రాహుల్‌గాంధీ చేపట్టిన జోడోయాత్ర కర్నాటకలో కొనసాగుతున్న సమయంలో కెజిఎఫ్ 2 మ్యూజిక్‌ను వినియోగించారని ఆ సినిమా మ్యూజిక్ హక్కులు దక్కించుకున్న ఎంఆర్‌టి మ్యూజిక్ సంస్థ అధినేత నవీన్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాపీరైట్ ఐపిసి నిబంధనల కింద రాహుల్ గాంధీతోపాటు కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనేట్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. దీనిపై విచారించిన బెంగళూరు కోర్టు జడ్జి లతాకుమారి ఈ ఆదేశాలిచ్చారు. కాంగ్రెస్ అఫీషియల్ చేసిన పాట, సినిమాలోని ఒరిజినల్ పాట మ్యూజిక్ సిడిలు తమకు అందాయని జడ్జి లతాకుమారి తెలిపారు. కాపీరైట్స్ ఉల్లంఘనలకు సంబంధించిన మూడు వీడియోలను ట్విటర్ నుంచి తొలగించాలని జడ్జి ఆదేశించారు. దీనిపై తదుపరి విచారణను ఈ నెల 21కి వాయిదా వేశారు. జోడోయాత్రకు సంబంధించిన వీడియోలను జైరామ్ రమేశ్ తన ట్విటర్ ఖాతాలో పోస్ట్ చేశారు. అందులో కెజిఎఫ్ సంగీతాన్ని వినియోగించారు. ఎలాంటి అనుమతి అందుకు తీసుకోలేదని నవీన్‌కుమార్ కేసు వేశారు.

# జి20 లోగో, వెబ్‌సైట్ ఆవిష్కరించిన ప్రధాని మోడీ

### భిన్న సంస్కృతులను ప్రపంచానికి పరిచయంచేస్తాం: లోగో ఆవిష్కరణలో ప్రధాని




**న్యూఢిల్లీ, నవంబరు 8:** భారత్‌లో జరగనున్న జి20 దేశాల సదస్సుకు సంబంధించి మంగళవారం ప్రధానిమోడీ జి20లోగో విడుదలచేసారు. కమలంగుర్తుతోపాటు సార్వత్రిక సమైక్యతనను సూచించేవిధంగా ఉన్న లోగోను, అందుకు సంబంధించిన వెబ్‌సైట్ జి20ని విడుదలచేసారు. భారతీయ సంస్కృతిలో విజ్ఞానం, శ్రేయస్సుకు ప్రతీకలుగా ఉన్న దేవతలు కమలంలోనే ఆసీనులయ్యారని ఆ సందేశంతోనే లోగోను రూపొందించినట్లు తెలిపారు. హిందూ దేవతలు సరస్వతి, లక్ష్మీదేవిలు ఇరువురు కూడా కమలంలోనే ఆసీనులయి ఉంటారని ఆయన గుర్తుచేసారు. కమలంలోగోలోని ఏడు రేఖలు ఏడు ఖండాలను సూచిస్తాయని, వసుదైవ కుటుంబం సిద్ధాంతాన్ని సూఐచిస్తుందని, ఒకే పుడమి, ఒకే కుటుంబం, అదే భవిష్యత్తును సూచిస్తుందని ఆయన అన్నారు. జి20 దేశాలకు ఈసారి భారత్ అధ్యక్షత వహిస్తోంది. ఇప్పటివరకూ ఇండోనేసియా అధ్యక్షస్థానంలో ఉంది. డిసెంబరు ఒకటవ తేదీనుంచి భారత్ అధ్యక్షత వహిస్తుంది. వచ్చే ఏడాది నిర్వహించే జి20 సదస్సుకు సంబంధించి అనేక కసరత్తులుచేస్తోంది. ఢిల్లీకే పరిమితం కాకుండా భారత్‌లోని మరికొన్ని నగరాల్లో కూడా ఈ సదస్సులుజరుగుతాయి. దేశం నలుమూలల్లోను జి20 కార్యక్రమాలు కనిపిస్తాయని ప్రధానిమోడీ అన్నారు. దేశంలోని ప్రతిఒక్కరాష్ట్రం సొంత సంస్కృతి, సౌందర్యప్రగతిని కలిగి ఉన్నాయని చెపుతూ రాజస్థానీలో పధారో ఎంహారే దేశ్ సందేశాన్ని లోగోపై చిత్రించారు. మళయాళంలోతమరు స్వాగత్‌ఛే, ఎల్లవరుక్కుం స్వాగతం, మధ్యప్రదేశ్‌లో అయితే ఆప్‌గా స్వాగత్‌హై, బెంగాలీ, తమిళ భాషల్లో కూడా సందేశాలను వెలువరించారు. ఉత్తరప్రదేశ్, హిమాచల్‌రాష్ట్రాలకు సంబంధించి అన్నిసీజన్లలో సందర్శిత కేంద్రాలని, ఉత్తరాఖండ్‌ను ఆధ్యాత్మిక స్వర్గసీమగాను ప్రకటించారు. ఈ విభిన్న సంస్కృతులనే ప్రపంచానికి చాటిచెప్పాలనే దేశంలోని వివిధ నగరాల్లో జి20 సదస్సులు నిర్వహించాలని నిర్ణయించినట్లు మోడీ తెలిపారు. జి20 దేశాల్లో అర్జంటీనా, బ్రెజిల్, ఆస్ట్రేలియా, కెనడా, చైనా, యుకె, యుఎస్, యూరోపియన్ యూనియన్ దేశాలున్నాయి. ప్రపంచ జిడిపిలో 85శాతం జి20 దేశాలనుంచే వస్తున్నదని మోడీ చెప్పారు. అలాగే ప్రపంచజనాభాలో మూడింట రెండొంతులు జి20 దేశాల్లోనే ఉన్నట్లు తెలిపారు. భారత్ జి20 సదస్సులో 200 సమావేశాల వరకూ నిర్వహిస్తుందని, 32 వివిధ రంగాల్లో విభిన్న నగరాల్లో సాగుతాయని విదేశాంగశాఖ ప్రకటించింది. జి20 లోగో రూపకల్పనకోసం వేలాదిగా సృజనాత్మక ఆలోచనలు అందాయని, ఆ ఆలోచనలు, సూచనల ఫలితమే జి20 లోగో అని అన్నారు.

# ఎల్‌టిసి ప్రయాణంలో విదేశీ యానం ఉంటే పన్ను తప్పదు

### స్పష్టం చేసిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, నవంబరు 8:** సెలవులతో కూడిన ప్రయాణ భత్యం కింద చేసే ప్రయాణంలో విదేశాలకు కూడా వెళ్లినట్లయితే ఖచ్చితంగా మూలం వద్ద పన్ను వేయాల్సిందేనని ఇటీవల సుప్రీంకోర్టు తెలిపింది. భారత్‌లో నిర్దేశిత ప్రాంతాల మధ్య కనీస దూరానికి ఎల్‌టిసిని క్లెయిం చేసుకున్నప్పటికీ ప్రయాణంలో విదేశీ ప్రాంతం ఉంటే టిడిఎస్‌ను కట్ చేయాల్సిందేనని స్పష్టం చేసింది. ఉద్యోగులకు భారతీయ సంస్కృతిని పరిచయం చేయడమే ఎల్‌టిసి ఉద్దేశమని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా గుర్తుచేసింది. ఈ నేపథ్యంలో ఎల్‌టిసిలో భాగంగా భారత్‌తో పాటు విదేశాల్లోని ప్రాంతాలను కూడా సందర్శించినట్లయితే ఖచ్చితంగా టిడిఎస్ వర్తిస్తుందని తేల్చి చెప్పింది. ఎస్‌బిఐకి సంబంధించిన ఈ కేసులో ఢిల్లీ హైకోర్టు, ఇన్‌కమ్‌టాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పులను తాజాగా సుప్రీంకోర్టు సమర్థించింది. ఈ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ఓ ఎస్‌బిఐ ఉద్యోగి ప్రయాణించిన మార్గాన్ని ప్రస్తావించింది. ఓ ఉద్యోగి ఢిల్లీ, మధురై, కొలంబో, కౌలాంపూర్, సింగపూర్ వరకు వెళ్లి తిరిగి కొలంబో మీదుగా ఢిల్లీ చేరుకున్నారు. ఎస్‌బిఐ ఇందులో భారత్‌లోని ఢిల్లీ, మధురై మధ్య ప్రయాణాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకుని ఎల్‌టిసిని మంజూరు చేసింది. భారత్‌లోని రెండు నిర్దేశిత ప్రాంతాల మధ్య దూరానికి మాత్రమే ఎల్‌టిసిని వర్తింపచేసిన నేపథ్యంలో టిడిఎస్‌ను కట్ చేయలేదు. దీన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. ఉద్యోగులు విదేశాలకు కూడా ప్రయాణించిన నేపథ్యంలో టిడిఎస్ మినహాయింపును వర్తింప చేయడం ఆదాయ పన్ను చట్టంలోని నిబంధ నలకు విరుద్ధమని స్పష్టం చేసింది. భారత్‌లోని రెండు నిర్దేశిత ప్రాంతాల మధ్య కనీస దూరానికి మాత్రమే ఎల్‌టిసిని వర్తింపజేశామన్న ఎస్‌బిఐ వాదనను సుప్రీంకోర్టు కొట్టిపారేసింది. కచ్చితంగా టిడిఎస్‌ను కట్ చేసి ఉండాల్సిందేనని తెలిపింది. ఎస్‌బిఐకి చెందిన అనేక మంది ఉద్యోగులు మలేషియా మీదుగా లేదా బ్యాంకాక్ మీదుగా పోర్ట్‌బ్లెయిర్ చేరుకున్నారని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా తెలిపింది. మరికొంత మంది మారి షస్ మీదుగా మధురై,దుబాయ్, థాయిలాండ్ మీదుగా పోర్ట్ బ్లెయిర్, ఐరోపానుంచి పోర్ట్‌బ్లెయిర్ చేరుకున్నట్లు గుర్తించింది. ఈ నేపథ్యంలో ఎల్‌టిసిపై టిడిఎస్ కట్ చేయాల్సిందేనని తెలిపింది.

## ఆజాద్, పాండేల ఎన్‌కౌంటర్ కేసు విచారణ 14కు వాయిదా

**హైదరాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన మావోయిస్టు పార్టీ అగ్రనేత చెరుకూరి రాజ్‌కుమార్ అలియాస్ ఆజాద్, జర్నలిస్టు హేమచంద్ర పాండేల ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన విచారణకు ఆదిలాబాద్ జిల్లా కోర్టు ఈ నెల 14వ తేదీకి వాయిదా వేసింది. 2011 జూలై రెండవ తేదీన ఉమ్మడి ఆదిలాబాద్ జి ల్లా వాంకిడి మండలం సరికెపెల్లి అటవీ ప్రాంతంలో జరిగిన పోలీసు ఎన్‌కౌంటర్‌లో వీరిద్దరు మరణించడం తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్ బూటకమని అప్పట్లో ప్రజా సం ఘాలు ఆరోపించడం విదితమే. దీంతో పాటు పాండే సతీమణి బబిత ఈ ఎన్‌కౌంటర్‌పై సుప్రీం కోర్టును ఆశ్రయించడం తెలిసిందే. ఈ పిటిషన్‌ను పరిశీలించిన సుప్రీం కోర్టు ఆజాద్, పాండేల ఎన్‌కౌంటర్‌పై సిబిఐ విచారణకు ఆదేశించింది. ఈ కేసును అప్పటి సిబిఐ జెడి లక్ష్మీ నారాయణ నేతృత్వంలోని పోలీసు బృందం విచారించి ఇది నిజమైన ఎన్‌కౌంటర్‌గానే పేర్కొంటూ నివేదిక ఇచ్చింది. అయితే ఈ నివేదికను సవాల్ చేస్తూ స్వామి అగ్నివేశ్ సహా ఆజాద్ సతీమణి పద్మ, మరికొందరు దీనిపై మరో సారి సమగ్రంగా విచారించాలని సుప్రీం కోర్టును కోరారు. దీనిపై స్పందించిన సుప్రీం కోర్టు ఈ కేసు విచారణ జిల్లా కోర్టు ద్వారా రావాలని సూచించింది. ఈ మేరకు రెండేళ్ల క్రితం ఆదిలాబాద్ మున్సిఫ్ కోర్టులో పిటిషన్ దాఖలవగా, ఈ కేసుకు సంబంధించి స్వామి అగ్నివేశ్ కూడా వచ్చి స్థానిక కోర్టులో సాక్ష్యం చెప్పారు. దీనిపై సుదీర్ఘ కాలం విచారించిన స్థానిక కోర్టు ఈ ఎన్‌కౌంటర్ నిజమైనదేనని తీర్పును వెలువరించింది. దీనిపై ఆజాద్, పాండే తరపు న్యాయవాదులు తిరిగి హైకోర్టులో సవాల్ చేశారు. హైకోర్టులో పోలీసుల తరపున వాదనలు వినిపించిన అడ్వకేట్ జనరల్ ఇది నిజమైన ఎన్‌కౌంటర్‌గా చెప్పగా ఆధారాలు సమర్పించాలని హైకోర్టు కోరింది. దీంతో పాటు ఈ కేసును ఆదిలాబాద్ జిల్లా కోర్టుకు బదిలీ చేసింది. ఇలా ఆజాద్, పాండేల ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన కేసు 11 ఏళ్లుగా విచారణలో వుంది. ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లా కోర్టులో తుదిదశ విచారణలో వుంది. దీనిపై మంగళవారం విచారణ జరగగా తదుపరి విచారణను ఈ నెల 14వ తేదీకి వాయిదా పడింది.

14వ తేదీ నాటి విచారణలో పోలీసుల తరపున రాతపూర్వకమైన వివరాలు అందాల్సి వుంది. దీనిపై తాము కూడా ఇదే తరహాలో స్పందిస్తామని ఆజాద్, పాండేల తరపు న్యాయవాదులు తెలిపారు.

# దేశంలో మొదలైన పెళ్లిళ్ల సీజన్

### ఈ సీజనులో 47 లక్షల వివాహాలు, రూ.4.10 లక్షల కోట్ల వ్యాపారం

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** దేశంలో మళ్లీ పెళ్లిళ్ల సీజన్ మొదలైంది. ఈ నెల 4వ తేదీ నుండి డిసెంబరు నెల 14వ తేదీ వరకూ పెళ్లిళ్లకు మంచి ముహూర్తాలు ఉన్నాయి. దీంతో ఈ సీజనులో దాదాపు 47 లక్షల వివాహాలు జరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మొత్తంగా ఈ సీజనులో పెళ్లిళ్ల కారణంగా సుమారు 4.10 లక్షల కోట్ల రూపాయల మేర వ్యాపార లావాదేవీలు జరుగుతాయని లెక్కకడుతున్నాయి. అచల భారత వ్యాపారుల సమాఖ్య (సీఏఐటీ) లెక్కల ప్రకారం ఈ ఏడాది పెళ్లిళ్లపై ఆధారపడిన వ్యాపారం కనీసం 200 శాతం పెరిగే అవకాశం ఉంది. రెండేళ్లుగా కరోనా వైరస్ కారణంగా వెడ్డింగ్ ఇండస్ట్రీ తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంది. అయితే ఇప్పుడు పరిస్థితులు చక్కబడి సాధారణ స్థాయికి చేరుకోవడంతో వెడ్డింగ్ ఇండస్ట్రీ మళ్లీ పుంజుకునే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే భారీ సంఖ్యలో వివాహాలు జరగబోతున్నట్లు సీఏఐటీ వెల్లడిస్తోంది. ఒక్క ఢిల్లీ పరిధిలోనే కనీసం 3.8 లక్షల పెళ్లిళ్లు జరుగుతాయని, తద్వారా 77 వేల కోట్ల రూపాయల మేర వ్యాపారం జరుగుతుందని లెక్కకడుతున్నారు. అలాగే రాజస్థాన్‌లో 1.5 లక్షలు, తెలంగాణలో 1.10 లక్షలు, ఆంధ్రప్రదేశ్‌లో 1.12 లక్షల వివాహాలు జరిగే వీలుందని మార్కెట్ వర్గాలు వెల్లడించాయి. తద్వారా సుమారు 49 వేల కోట్ల రూపాయల మేర వ్యాపార లావాదేవీలు జరగనున్నాయని అంచనాలు ఉన్నాయి.

కాగా గత ఏడాది ఇదే సీజనులో మాత్రం కరోనా తీవ్ర సమస్య లేకపోవడంతో దేశ వ్యాప్తంగా 25 లక్షల పెళ్లిళ్లు జరిగాయి. వీటి ద్వారా 3 లక్షల కోట్ల రూపాయల చొప్పున వ్యాపారం జరిగింది. అయితే ఈ సీజనులో కరోనా వైరస్ దాదాపు ముగిసిన నేపథ్యంలో రెట్టింపు వివాహాలు జరిగే వీలుందని అంటున్నారు. ఈ ఏడాది డిసెంబరు 14వ తేదీ తర్వాత పెళ్లిళ్ల సీజను ముగుస్తుంది. తదుపరి వచ్చే ఏడాది జనవరి 14 వరకూ పెళ్లిళ్లు లేకపోగా తర్వాత నుండి మరల ప్రారంభమై జూలై నెల వరకూ కొనసాగనున్నాయి.

## గత నెలలో విద్యుత్ ప్లాంట్లకు 56.49 మిలియన్ టన్నుల బొగ్గు

### 2022-23లో ఇప్పటి వరకూ 13.07 శాతం పెరిగిన సరఫరా

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా గతనెలలో విద్యుత్ రంగానికి 56.49 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా అయింది. గత ఏడాది ఇదే నెలో 59.79 మిలియన్ టన్నుల బొగ్గును సరఫరా చేయగా, ఈ సారి దాని కంటే 5.5 శాతం క్షీణించింది. ఈ మేరకు దీనికి సంబంధించిన వివరాలను మంగళవారం కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుండి అక్టోబరు నెలాఖరు వరకూ గడచిన కాలంలో మొత్తంగా చూస్తే గత ఏడాది ఇదే సమయానికి కన్నా 13.07 శాతం పెరిగి 413 మిలియన్ టన్నుల మేరకు బొగ్గు సరఫరా చేరుకుంది. కాగా అక్టోబరు నెలలో వివిధ రంగాలకు డ్రై ఫ్యూయల్ యొక్క మొత్తం పంపిణీ కూడా క్రితం సంవత్సర కాలంలో 70.21 మిలియన్ టన్నుల నుండి 67.02 మెట్రిక్ టన్నులకు పడిపోయింది. క్యాప్టివ్ పవర్ ప్లాంట్లకు కూడా బొగ్గు సరఫరా 4.97 మెట్రిక్ టన్నుల నుండి 3.54 మెట్రిక్ టన్నులకు పడిపోయింది. ఈ ఏడాది వేసవి సీజన్‌లో బొగ్గు కొరత కారణంగా వివిధ రాష్ట్రాలు విద్యుత్ సరఫరా సమస్యలను ఎదుర్కొన్నాయి. అయితే విద్యుత్ సంక్షోభం ప్రధానంగా వివిధ ఇంధన వనరుల నుండి విద్యుత్ ఉత్పత్తిలో గణనీయమైన క్షీణత కారణంగా సంభవించిందని అంతే తప్ప దేశీయ బొగ్గు అందుబాటులో లేకపోవడం వల్ల కాదని బొగ్గు మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు స్పష్టంచేశాయి.

కరోనా వైరస్ అనం తరం ఆర్థిక వ్యవస్థలో విజృంభణ, వేసవి ప్రాంతంలోనే సమస్యలు రావడం, గ్యాస్, దిగుమతి చేసుకున్న బొగ్గు ధరల పెరుగుదల విద్యుత్ ఉత్పత్తి గణనీయంగా తగ్గడం వంటి అనేక కారణాల వల్ల పవర్ ప్లాంట్‌లలో బొగ్గు నిల్వలు తక్కువగా ఉన్నాయని పేర్కొన్నాయి.

## రాష్ట్రంలో తాజా కేసులు 46

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబరు8:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్కరోజులో 46 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రం లో 8,40,669 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 6071 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,79,81,899మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,164మంది కోలుకోగా (99.46శాతం) మంగళవారం 71 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 394కుచేరింది.మంగళవారం నమోదైనకేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో 26 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.



## ఉక్రెయిన్ చేతికి అత్యాధునిక ఆయుధాలు!

### పశ్చిమ దేశాల నుంచి గగనతల రక్షణ వ్యవస్థలు

**కీవ్, నవంబరు8:** క్షిపణులు, ఇరాన్ డ్రోన్‌లతో రష్యా విరుచుకుపడుతోన్న వేళ ఉక్రెయిన్‌కు మరిన్ని అత్యాధునిక ఆయుధాలు అందుబాటులోకి వచ్చాయి. ముఖ్యంగా ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు ఆ దేశ అమ్ములపొదిలో చేరాయి. పశ్చిమ మిత్ర దేశాల నుంచి ఈ గగనతల రక్షణ వ్యవస్థలు అందుకున్నట్లు ఉక్రెయిన్ ప్రకటించింది. కొంతకాలంగా ఇంధన మౌలిక వసతులే లక్ష్యంగా మాస్కో చేపడుతోన్న దాడులను తిప్పికొట్టేందుకు ఈ ఆయుధాలు సహాయపడతాయని పేర్కొంది. నేషనల్ అడ్వాన్స్‌డ్ సర్ఫేస్ టూ ఎయిర్ మిసైల్ సిస్టమ్స్‌తో పాటు ఆస్పైడ్ అత్యాధునిక ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు ఉక్రెయిన్‌కు చేరుకున్నాయి. ఈ ఆయుధాలు దేశ సైన్యాన్ని మరింత బలోపేతం చేస్తాయి. గగనతలాన్ని సురక్షితంగా మార్చుతాయి. మాపై దాడి చేస్తున్న శత్రు లక్ష్యాలను కూల్చివేస్తూనే ఉంటాం అని ఉక్రెయిన్ రక్షణశాఖ మంత్రి ఒలెక్సీ రెజ్నికోవ్ పేర్కొన్నారు.ఇందులో భాగస్వాములైన నార్వే,స్పెయిన్, అమెరికాలకు ధన్యవాదాలంటూ ట్వీట్ చేశారు. గతనెల రోజులవ్యవధిలో రష్యా దాడుల్లో ఉక్రెయిన్‌లోని మూడింట ఒకవంతు విద్యుత్ కేంద్రాలు ధ్వంసమయ్యాయి. దీంతో వందలాది పట్టణాలు అంధకారంలో చిక్కుకున్నాయి. దేశ రాజధాని కీవ్‌చుట్టూ విద్యుత్ సరఫరావ్యవస్థలో ఆటంకం ఏర్పడే అవకాశంఉందని అధికారులు తెలిపారు. వీలైనంతవరకు విద్యుత్‌ను ఆదాచేయాలని ప్రజలను కోరారు. ఇదిలా ఉండగా రష్యాదాడులను ఎదుర్కొనేందుకుగాను తమకు ఆయు ధాలు సరఫరా చేయాలని ఉక్రెయిన్ మొదటి నుంచి విజ్ఞప్తి చేస్తోన్న విషయం తెలిసిందే.

## వివాదంలో మరాఠీ చిత్రం 'హర్ హర్ మహాదేవ్'

### థానేలో సినిమా ప్రదర్శనను నిలిపివేయించిన ఎన్‌సిపి




**ముంబయి:** 'హర్ హర్ మహాదేవ్' మరాఠీ చిత్రం వివాదంలో చిక్కుకుంది. ఈ చిత్రంలో చరిత్రను వక్రీకరించారని ఎన్‌సిపి ఆరోపిస్తోంది. దాంతో, మహారాష్ట్రలో ఆందోళనలు ప్రారంభమయ్యాయి. థానేలో సినిమా ప్రదర్శిస్తున్న వివియానా మాల్ వద్ద ఎన్‌సిపి నిరసనకు దిగింది. చిత్ర ప్రదర్శన నిలిపివేయించారు. ఆ సమయంలో సినిమా చూస్తున్న ఓ ప్రేక్షకుడిని ఎన్‌సిపి కార్యకర్తలు కొట్టారు. హాలులో కూర్చున్న ప్రేక్షకుల్ని తరిమికొట్టినట్లు తెలుస్తోంది. ఈ ఆందోళనకు ఎన్‌సిపి నేత, ఆ రాష్ట్ర మాజీమంత్రి జితేంద్రఅవ్హాద్ నేతృత్వం వహించారు. ఈ సంఘటనపై ఈ చిత్ర దర్శకుడు అభిజిత్ దేశ్‌పాండే ఘాటుగా స్పందించారు. రాజ్‌ఠాక్రే నుంచి దేశభక్తి నేర్చుకోండి అని ఆయన వ్యాఖ్యా నించారు. ఈ సినిమాకు ఎంఎన్‌ఎస్ వ్యవస్థాపకుడు రాజ్‌ఠాక్రే వాయిస్ ఓవర్ అందించారన్నది గమనార్హం. ప్రస్తుతానికి ఈ సినిమా విషయంలో ఎలాంటి వ్యాఖ్యలు చేయొద్దని రాజ్‌ఠాక్రే తన పార్టీ నేతలకు సూచించారు. మరోవైపు ఛత్రపతి శివాజీ వారసులు కూడా ఈ సినిమా కథలో వక్రీకరణలున్నట్లు ఆరోపిస్తున్నారు. ఛత్రపతి శివాజీ జీవిత కథ ఆధారంగా అభిజిత్ దేశ్‌పాండే ఈ సినిమాను తెరకెక్కించారు. శివాజీ పాత్రలో సుబోధ్ బావే, ఆయన స్నేహితుడు బాజీప్రభు దేశ్‌పాండే పాత్రలో శరద్ కేల్కర్ నటించారు. 1200మంది బీజాపురి సైన్యాన్ని దేశ్‌పాండే నేతృత్వంలోని 300మంది సైనికులు ఎలా ఎదుర్కొన్నారన్నది ఈ సినిమాలో చూపించారు. ఈ సినిమాను అక్టోబర్ 25న హిందీ, తమిళ,కన్నడ, తెలుగు భాషల్లోనూ విడుదల చేశారు.

## సినీ ఫక్కీలో 130 యేళ్లనాటి నటరాజ విగ్రహాన్ని కనుగొన్న తమిళ పోలీసులు



**చెన్నై:** 130 ఏళ్లనాటి 26.8 కిలోల నటరాజ విగ్రహాన్ని తమిళనాడు సిఐడి పోలీసులు కోయంబత్తూర్‌లో స్వాధీనం చేసుకున్నారు. అందుకోసం పోలీస్ బృందం సినీ ఫక్కీలో విగ్రహాలు కొనేవారిగా అవతారమెత్తారు. కేరళలోని పాలక్కాడ్‌కు చెందిన శివప్రసాద్ నంబూద్రి అనే వ్యక్తి మధ్యవర్తి ద్వారా నెల రోజుల క్రితం రూ.8కోట్లకు నటరాజ విగ్రహాన్ని విక్రయించేందుకు యత్నిం చారని తమిళనాడు పోలీసులకు సమాచారమందింది. దాంతో, ఆయన దగ్గర విగ్రహం ఉందో? లేదో? తెలుసుకునేందుకు విగ్రహాలు కొనేవారిగా పరిచయం చేసుకొని ఫోన్లో సంప్రదింపులు జరిపారు. ఫోన్‌కాల్స్ రికార్డు చేశారు. నెలరో జులుగా ఫోన్ సంభాషణలు సాగించారు. అందులో భాగంగా ఓరోజు శివప్ర సాద్ మాట్లాడుతూ తన దగ్గర 300 ఏళ్లనాటి నటరాజ విగ్రహం ఉన్నదని, దానిని రూ.8 కోట్లకు విక్రయిస్తానని తెలిపారు. దాంతో, విగ్రహం కొంటానని చెప్పిన ఎస్ఐ పాండ్యరాజన్ అతడిని కోయంబత్తూర్ రావాలని సూచించారు. నవంబర్ 6న శివప్రసాద్ మరో వ్యక్తితో కలిసి కారులో కోయంబత్తూర్‌లోని పల్లాడం రోడ్డులోని ఇరుగూరు కూడలికి చేరుకున్నారు. ముందస్తు ప్రణాళికతో అక్కడే కాపుకాస్తున్న ఎడిఎస్‌పి బాలమురుగన్ నేతృత్వంలోని పోలీస్ బృందం శివప్రసాద్ కారును అడ్డగించి తనిఖీ చేశారు. కారులో విగ్రహం ఉన్నట్లు గుర్తించారు. వెంటనే శివప్రసాద్‌తోపాటు అతని వెంట వచ్చిన వ్యక్తిని అరెస్ట్ చేశారు. విగ్రహాన్ని స్వాధీనం చేసుకున్నారు. విగ్రహాన్ని తెలివిగా దొరకపట్టినందుకు సిఐడి పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు.

## దక్షిణ మధ్య రైల్వే పూర్తి స్థాయి జనరల్ మేనేజర్‌గా ఎకె జైన్

### కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోదం

**గుంతకల్లు రైల్వే, నవంబరు 8, ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే ఇన్‌చార్జ్ జిఎంగా పనిచేస్తున్న ఎజిఎం అరుణ్‌కుమార్ జైన్‌కు పూర్తిస్థాయి జనరల్ మేనేజర్‌గా పదోన్నతి కల్పిస్తూ రైల్వే బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టారు. గతంలో జిఎంగా పని చేసిన గజానన్ మాల్యా గత ఏడాది డిసెంబర్ 31న పదవి విరమణ గావించిన విషయం విధితమే. దీంతో ఈ ఏడాది జనవరి నుంచి మార్చి వరకు మూడు మాసాలకుగాను నైరుతతి రైల్వే జిఎం సంజీవ్ కిశోర్ దక్షిణ మధ్య రైల్వేకు ఇన్‌చార్జ్ జిఎంగా నియమించారు. ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు ఎజిఎంగా పనిచేస్తున్న జైన్ ఇన్‌చార్జ్ జిఎంగా విధులు నిర్వర్తించారు. అరుణ్‌కుమార్ జైన్ దక్షిణ మధ్య రైల్వే జోన్ పూర్తి స్థాయి జనరల్ మేనేజర్‌గా పదోన్నతి కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ నియా మకాల కమిటీ చేసిన సిఫార్సుల మేరకు రైల్వే బోర్డు ఆదేశాల మేరకు జారీ చేసింది.

**కొత్త జనరనల్ మేనేజర్ నేపథ్యం..**

అరుణ్‌కుమార్ జైన్ గోరఖ్‌పూర్ ఎలక్ట్రానిక్ ఇంజినీరింగ్ నుంచి బ్యాచిలర్ డిగ్రీని, ఖరగ్‌పూర్ ఐఐటి నుంచి కంప్యూటర్ ఇంజినీరింగ్‌లో పిజి పూర్తి చేశారు. 1986వ బ్యాచ్‌లో భారతీయ రైల్వే సిగ్నల్ విభాగం ఎఎస్‌టిఇ అధికారిగా సర్వీసు ప్రారంభించిన ఆయన తన మూడున్నర దశాబ్దాల సర్వీసులో నార్దన్, సెంట్రల్, లక్నోలోని రిసెర్చ్ డిజైన్‌స్టాండర్డ్ సంస్థతో పాటు రైల్ టెల్ కార్పోరేషన్‌లలో వివిధ హోదాల్లో పనిచేశారు. దక్షిణ మధ్యరైల్వే జోన్ పరిధిలో ఇన్‌చార్జ్ జిఎంగా, అదనపు జనరల్ మేనేజర్‌గా, హైదరాబాద్ డిఆర్‌ఎంగా పనిచేస్తున్న సమయంలో ప్రయాణికుల మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించి కీలక పాత్ర పోషించారు. ఈ సమయం లోనే హైదరాబాద్ డివిజన్ భద్రత, రక్షణ, పరివర్తన విభాగాలలో ప్రతిభా పురస్కారాలను సాధించింది. ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే ఇన్‌చార్జ్ జిఎంగా నపిచేస్తున్న సమయంలో సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో సికింద్రాబాద్- ఖాజీపేట-బల్హార్షా, విజయవాడ డివిజన్ పరిధిలో ఖాజీ పేట-కొండపల్లి-గూడూరు విజయవాడ డివిజన్ పరిధిలో గుంతకల్లు డివిజన్ పరిధిలోని రేణిగుంట-గుంతకల్లు-వాడి సెక్షన్‌లతో సహా రైల్వే జోన్ పరిధిలో మొత్తం హైడెన్సిటీ మార్గంలో రైళ్ల వేగన్ని గరిష్టంగా 130 కిలోమీటర్ల వేగంతో రైళ్లను నడిపించే విషయంలో రైల్వే జోన్ గణనీయంగా వృద్ధిని సాధించింది.

మాటల్ని తూటాలుగా చేసుకొని
సాగించేదే పోరాటం.
-జాన్ లాసెటర్

-రెమాండ్ మోలే

# మత్తు ముప్పులో యువతరం!

మాదకద్రవ్యాల వ్యసనం వినాశనానికి దారితీస్తుందని,దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా పాలకులు పదేపదే చెప్తున్నా అంతకు రెట్టింపుస్థాయి లో యేడాదియేడాదికి విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా ఈ వ్యసనం ఇరవైఏళ్లలోపు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. మరొకవైపు నేరాల సంఖ్య అదుపులేకుండా పెరిగిపోతున్నది. మాదకద్రవ్యాలమత్తులో వారు ఏం చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూ అవి కప్పిపుచ్చుకునేందుకు హత్యలు చేయడానికి కూడా వెను కాడడం లేదు.అక్కడా ఇక్కడా అని కాదు అనేక దేశాలతో పాటు భారతదేశంలో ఈ మహమ్మారి విజృంభించిపోతు న్నది. ఇటు తెలంగాణలోనూ, అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ మారుమూల అటవీ ప్రాంతాల్లో మాదకద్రవ్యాల ముఠాలు ప్రమాదకరంగా విస్తరిస్తున్నాయి. మెక్సికోలోని మాదక ద్రవ్యాల అక్రమరవాణా వ్యాపారం విలువ ఇప్పుడు ఇరవైవేల కోట్ల డాలర్లకుపైగా చేరి ఉంటుందని అనధికార అంచనా. ఇది యేడాది యేడాదికి పెరిగిపోతున్నది. అప్ఘా నిస్థాన్, ఇతర గల్ఫ్‌దేశాల్లోనూ పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. అన్నింటికంటే ముఖ్యంగా భారత్‌లో ముక్కుపచ్చ లారని చిన్నారులను కూడా మాదక మహమ్మారి వదిలి పెట్టడం లేదు. గతంలో విజయవాడ పరిసర ప్రాంతాల్లో కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు మత్తుమందులు వినియోగి స్తున్నట్లు వెలుగుచూసింది. మాదకద్రవ్యాలను ఉచితంగా అందిస్తూ చిన్నారులను ఒకవ్యూహం ప్రకారం ఈ రొంపి లోకి దించుతున్నారు. వాటికి బానిసలుగా చేసి ఆ తర్వాత రవాణా, సరఫరాలకు ఉపయోగించుకుంటు న్నారు. తాజాగా హైదరాబాద్‌లో గంజాయి నుంచి తీసిన హాష్‌ఆయిల్‌తో చాక్లెట్లు తయారు చేసి ఆన్‌లైన్‌లో విక్ర యిస్తున్న యువకుడిని హైదరాబాద్ నార్కోటిక్ పోలీ సులు పట్టుకున్నారు. నార్సింగ్‌కు చెందిన ఈ ఇరవై రెండేళ్ల యువకుడు ఇంట్లోనే వీటిని తయారు చేస్తున్నా డు. ఆయన ఎంతకాలం నుంచి తయారుచేస్తున్నాడో, ఎవరెవరికి సరఫరా చేస్తున్నాడో స్పష్టంగా తెలియక పోయినా గత శనివారం పోలీసులు అరెస్టు చేసే సమ యంలో దాదాపు ఐదులక్షల రూపాయల విలువ చేసే డ్రగ్ చాక్లెట్లు నలభైగ్రాముల హష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నట్లు నగర పోలీసు కమిషనర్ వెల్లడించారు. ఆ యువకుడు యూనివర్సిటీఆఫ్ ఫీనిక్స్‌లో ఆన్‌లైన్‌లో బిజినెస్ మేనేజ్‌మెంట్ కోర్సు చేస్తున్నాడు. గంజాయి హష్‌ఆయిల్‌కు బానిసగామారి ఈ-సిగరెట్‌లు,డ్రగ్ బ్రౌనీ లు విక్రయించడం ప్రారంభించి అంతగా లాభసాటి గా లేకపోవడంతో విశాఖపట్టణం చింతపల్లి అడవుల నుంచి హష్ ఆయిల్ తెప్పించుకొని డ్రగ్ చాక్లెట్ల తయారీకి శ్రీకారం చుట్టాడు. అతని ఖాతాదారులంతా యువకులే నని అందులో యాభైశాతం అమ్మాయిలున్నారని పోలీసు వర్గాలు చెబుతున్నాయి.చాలావరకు ప్రముఖ కుటుంబా లకు చెందిన వారేకావడంతో తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి రహస్యంగా ఉంచినట్టు పోలీసులు వెల్లడించారు. తల్లిదండ్రులు కూడా అప్రమత్తంగా ఉండాలని అభ్యర్థిం చారు. ఇక హైదరాబాద్, గోవా నుంచి మాదకద్రవ్యాలు సరఫరా చేస్తున్న కీలకమైన ముఠాలోని ప్రధాన వ్యక్తి అడ్విన్ న్యూన్స్‌ను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. చాలాకాలంగా పోలీసులకు దొరకకుండా తిరుగుతున్న అడ్విన్‌న్యూన్స్‌ను ఒక వ్యూహంప్రకారం వలపన్ని ప్రత్యేక బృందాలతో అతి కష్టంగా పట్టుకోగలిగారు. గోవాలోని రెస్టారెంట్‌లో పనిచేస్తున్న ఈయన అక్కడికి వచ్చే విదేశీ సందర్శకులతో సంబంధాలు పెట్టుకొని మాదకద్రవ్యాల వ్యాపారానికి తెరలేపారు.దేశవ్యాప్తంగా నెట్‌వర్క్‌నుసృష్టిం చుకున్నాడు. ఈ వ్యాపారంలో వందల కోట్ల రూపాయల ఆస్తులను సంపాదించుకోగలిగారు. ఇతని ఖాతాదారుల్లో యాభై,అరవైవేల మందికిపైగా ఉన్నట్లు పోలీసులదర్యాప్తు లో వెల్లడయింది. తెలుగురాష్ట్రాల్లో వెయ్యి, పన్నెండు వందల వరకు ఉన్నారు. మనదేశంలోనే ఇలాంటి వారెం దరో ఉన్నారు.నిరాటంకంగా వ్యాపారంకొనసాగిస్తున్నారు. డ్రగ్స్ రాకెట్‌లో సామాన్యులు, సంపన్నులు విద్యార్థులు, ఉద్యోగులు అనే భేదం లేకుండా పబ్‌లు, బార్ అండ్ రెస్టారెంట్‌లే కాకుండా అపార్ట్‌మెంట్లు, విద్యాసంస్థలు, కొన్ని ఐటి కంపెనీలు కూడా మత్తు క్రయవిక్రయాలకు అనుకూలంగా మలుచుకునేందుకు నిరంతరం ప్రయత్నం జరుగుతూనే ఉంది. ఇక కొందరు నైజీరియన్‌లు నేరాలు చేసేందుకే భారత్‌కు వస్తున్నట్లు గతంలో హోంశాఖ వెల్ల డించింది. మొత్తం మీద మత్తువినియోగం భారత్‌లో ఊహించని విధంగా పెరిగిపోతున్నది. పదేళ్లక్రితం హెరాయిన్ వినియోగం దాదాపు ఇరవై టన్నులుకాగా ఇప్పుడది పది,ఇరవై రెట్లకు పెరిగి ఉండవచ్చునని అంచనా. ఈ మత్తు పదార్థాల వల్ల మెదడు, గుండె, జీర్ణాశయం,కాలేయం వంటి శరీరభాగాలపై తీవ్రప్రభావం చూపడంతో వ్యాధిగ్రస్తులు అవుతున్నారు. అన్నింటికంటే మించి నల్లమందుతో ఆరోగ్యాన్ని సర్వనాశనం చేసుకుం టున్న యువత ఐదుదేశాల్లో భారీగా ఉన్నట్లు బయట పడింది.ఆ జాబితాలో భారత్ కూడా ఉండటంగమనార్హం. కోట్లాది రూపాయలు విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడు తున్నా, పెద్ద ఎత్తున అరెస్టు చేస్తున్నా ఈ వ్యాపారం మాత్రం ఆగడం లేదు.ఏదిఏమైనా యువత భవిష్యతును తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈ మాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది. మాటలతో కాకుండా ఆచరణలో చూపి నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఇది ప్రభుత్వంపైనే పూర్తి బాధ్యత వదిలి పెట్టకుండా స్వచ్ఛందసంస్థలు,పౌరులు అందరూ కలిసి కట్టుగా త్రికరణశుద్ధిగామాదకద్రవ్యాల నిర్మూలన యజ్ఞం లో పాల్గొంటే తప్ప ఈ ముప్పు తప్పే అవకాశం లేదు.

మాటల ద్వారా నీ శత్రువుని మిత్రునిగా మార్చుకోలేకపోవచ్చు. కానీ మిత్రుడిని శత్రువుగా మార్చుకోవచ్చు.



బెంజమిన్ ఫ్రాంక్లిన్

వ్యర్థమైన మాటలు వేలాదిగా చెప్పడం కన్నా శాంతిని, కాంతిని ప్రసాదించే ప్రయోజనకరమైన మాట ఒక్కటి చాలు.



గౌతమ బుద్ధుడు

## ప్రజావాక్కు



### రోడ్డు పక్కన బావులతో ప్రమాదాలు

రాష్ట్రవ్యాప్తంగా వివిధజిల్లాల్లో రహదారుల వెంబడి ఉన్నటు వంటి బావులు ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి. ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో ప్రమాదాలు జరిగి బావిలో పడి మృత్యువాతపడుతున్న సంఘటనలు కోకొల్లలు. తాజాగా మహబూబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రం దగ్గర ఒక కారు అదుపు తప్పి పక్కనే ఉన్న బావిలో పడి నలుగురు మర ణించిన ఘటన అందరినీ కలచివేసింది. ప్రధాన రహదారుల వెంట ఉన్నటువంటి బావుల వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా మూలమలుపు వద్దచెట్లు పెరిగి బావులు కనిపించకుండాపోవ డంతో వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు పక్కన గల బావుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### సరిపడా బస్సులు తిప్పాలి

రాష్ట్రంలో హైదరాబాద్ మహానగరంలో విద్యార్థులకు, ప్రజ లకు సామాన్యులకు సరిపడా బస్సులులేక ఇబ్బంది పడుతు న్నారు. విద్యార్థులు ఆర్టీసీబస్సుల్లో ప్రమాదకరంగా ఫుట్‌బోర్డు ప్రయాణం చేస్తున్నారు. పల్లెల్లో, హైదరాబాద్‌లో ఈ పరిస్థితి దారుణంగా ఉంది. 60సీట్ల సామర్థ్యం గల బస్సులో ముందు నుంచి వెనక్కి వరకూ దాదాపు100 మందిని కుక్కుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే తల్లిదండ్రులకు తీరని శోకం తప్ప దు. ప్రభుత్వం,ఆర్టీసీకి చెడ్డపేరు వస్తుంది.ఇవి దృష్టిలో ఉంచు కొని హైదరాబాద్ సహా రాష్ట్రంలోని మారుమూల పల్లెలకు సరిపడ బస్సులు తిప్పాలి. లేదా కనీసం ఉదయం 6-10, సాయంత్రం 4-8 మధ్యలోనైనా ఎక్కువ బస్సులు నడపాలి.

-తలారి గణేష్, వెల్లంకి యాదాద్రి జిల్లా

### ప్రకృతి సంపద దోపిడీ!

ప్రకృతి సహజ సిద్ధంగా ఏర్పడిన గుట్టలు, కొండలపై అక్ర మార్కుల కన్నుపడింది.దీంతో పచ్చటి చెట్లలతో ఆహ్లాదకరంగా కనిపించాల్సిన గుట్టలు, కొండలు స్వరూపాన్ని కోల్పోవడమే కాక వాటి ఉనికే ప్రశ్నార్థకమైంది. ఎర్రమట్టి, తెల్లరాయిని వివిధ పనుల నిమిత్తం తరలిస్తున్నారు. అభివృద్ధి పనుల పేరు చెప్పి అనుమతికిమించి మట్టినితరలిస్తూ కొందరు లక్షల రూపా యలు వెనకేసుకుంటున్నారు. మట్టిని రవాణాకురెవెన్యూశాఖ అనుమతి పొంది మైనింగ్ శాఖకు ముందుగా రాయల్టీ చెల్లించి అనుమతులు తీసుకోవాలి.ఆ తర్వాతనే మట్టితవ్వకాలు ప్రారం భించి చెల్లించిన రాయల్టీకి తగ్గట్టుగానే తరలింపు జరగాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### మునుగోడు మన గోడు కాదులే!

మునుగోడు ఎన్నికల ఫలితం ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాల్లో జరిగిన ఏడు ఉప ఎన్నికల ఫలితాల గురించి అట్టే ఆలోచించడానికి ఏమీ లేదు. ఎవరి స్థానాల్లో వారున్నారు. ఎవరూ పెద్దగా లాభపడింది లేదు. నష్టపోయింది లేదు. చివ రకు కాంగ్రెస్ కూడా ఈ ఫలితాల పట్ల బాధపడిపోనక్కర్లేదు. అంటే పరిమాణంలోను, ప్రమాణంలోనూ అంత ప్రాధాన్యత ఉన్న ఎన్నికలు కాదు. ఏడు స్థానాల్లో నాలుగు స్థానాలు బిజెపి గెలుచుకుంది. అందులో మూడు గతంలో తాను ప్రాతినిధ్యం వహించినవే. నిలుపుకుంది. ఇంకో రెండు స్థానాల ఎన్నికలు బిజెపిలోకి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేరగా వచ్చినవి. అందులో ఒకటి వచ్చింది ఒకటి పోయింది. అందరి దృష్టి తెలంగాణలో మునుగోడుపై ఉండింది. ఎందుకంటే అక్కడి అధికార పార్టీ తెరాస బిజెపి వ్యతిరేకపార్టీగా జాతీయ స్థాయిలో రూపుదిద్దు కోనుంది.పైగాఅక్కడి శాసనసభ ఎన్నికలు ఏడాదికే రానున్నా యి. ఇలాంటి పరిస్థితిలో అది గెలవడం చాలా అవసరం.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### సుప్రీంకోర్టు వ్యాఖ్యలు కనువిప్పు కావాలి!

గత మూడున్నర సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం వివాదా స్పద, ప్రజావ్యతిరేక, చట్ట వ్యతిరేక నిర్ణయాలు చేయడం, కోర్టులు ఆయా నిర్ణయాలను కొట్టివేయడమే కాకుండా ప్రభుత్వ ఉద్దేశ్యాలను తప్పుపడుతున్నారు.తాజాగా మాజీ మంత్రి నారా యణ ముందస్తు బెయిల్ కొట్టివేయాలని సుప్రీంకోర్టుకు వెళితే సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుబట్టడం ప్రభుత్వానికి కనువిప్పుకావాలి.పాలన అంతాకోర్టుల చుట్టూ తిరుగుతూ, అయిదు కోట్ల మందిని కోర్టుల చుట్టూ తిప్పడం పాలకులకు సిగ్గుచేటు. గతంలో ఎప్పుడూఇంతటి అధ్వానపు పాలన చూడ లేదు.ప్రజలపైమోయలేని పన్నులభారంమోపుతూ,ఆ డబ్బంతా కోర్టు ఖర్చులకు వినియోగించడాన్ని ఎవరూ హర్షించరు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పాలకులు సిగ్గుపడాలి!

అధికార పార్టీకి చెందిన ఓ నేత జన్మదిన వేడుకల్లో మహిళల అర్థనగ్న ప్రదర్శన, రికార్డింగ్ డ్యాన్సులు చేయడం, అందులో ఓఎస్సై పాల్గొని చిందులు వేయడం రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పతనాన్ని సూచిస్తున్నది. పాలకులు ఎప్పుడైతే పోలీసు వ్యవస్థ ను తమ రాజకీయ అవసరాలకు వాడుకోవడం మొదలెట్టారో అప్పుడే పోలీసుల్లో క్రమశిక్షణ లేకుండాపోయింది. ఇలా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నవారు కోర్టుల చివాట్లు తినడం,సస్పెండ్ కావడం ఇందుకు పాలకులు సిగ్గుపడాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# హిమగిరులలో కమలమా! హస్తమా?

**బిజెపి గత అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు అమలులో విఫలమైనందున మార్పును కోరు తున్న హిమాచల్‌ప్రదేశ్ ప్రజలు ఈసారి కాంగ్రెస్‌నే అధికారంలోకి తెస్తారని కాంగేయుల ధీమా. రాహుల్ గాంధీ భారత్‌జోడో పాద యాత్ర విరామంరోజున హిమాచల్‌లో ప్రచారం చేస్తారంటున్నారు. అయితే ఇటీవల వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఏడు ఉపఎన్నికల్లో 4 స్థానాలను బిజెపి గెలుచుకున్నందున రెండింజన్ల వృద్ధికి హిమాచల్ ప్రజలు ఓటేస్తారని కమలనాథుల విశ్వాసం.**



పతకమూరు దామోదర్ ప్రసాద్

భారత్‌కు శిరస్సు వంటి హిమగిరులలో ఈశాన్యాన వున్న12 పర్వతమయ జిల్లాలతో కూడిన హిమాచల్‌ప్రదేశ్ 14వ శాసనసభకు నవంబర్ 12న జరగనున్న ఎన్నికలలో అధికార బిజెపి, కాంగ్రెస్, కేజ్రీవాల్ ఆమ్‌ఆద్మీ పార్టీ తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాయి. వరుసగా రెండోసారి అధికారంలోకి రావడానికి బిజెపి చెమటోడ్చుతుండగా,ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ గట్టిప్రయత్నమే చేస్తోంది. ఆమ్ ఆద్మీపార్టీ కూడా రంగంలోఉన్నా పోటీ ప్రధానంగా కమలం-హస్తం పార్టీల మధ్యే నువ్వా,నేనా అనేరీతిలో సాగుతోంది. బిజెపి తరపున ప్రధాని శ్రీ నరేంద్రమోడీ, ఆపార్టీ జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా ప్రభృతులు విస్తృతంగా ప్రచారం సాగిస్తూ రెండోసారి కూడా కమలం పార్టీనిగెలిపిస్తే డబుల్ ఇంజన్ (కేంద్రం-రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వాలు) సర్కార్ హిమా చల్‌ప్రదేశ్ రాష్ట్రాన్ని మరింత సంపదవంతంగా అభివృద్ధి చేస్తుం దని ఓటర్లకు పిలుపు ఇచ్చారు. కాంగ్రెస్ తరపున ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి భూపేష్‌బాగేల్, రాజస్థాన్ ఉప ముఖ్యమంత్రి నబిన్ పైలట్ ప్రభృతులు విస్తృతంగా ప్రచారం సాగిస్తూ ఈసారి హిమా చల్‌లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రజల గోడు పట్టించుకోని కమలంపార్టీని గెలిపిస్తే వట్టిమాటలు తప్పితే అభి వృద్ధి శూన్యమని ఓటర్లకు గుర్తు చేస్తున్నారు. హిమాచల్‌ప్రదేశ్‌లో ఐదేళ్ల అధికారంలో ఉన్న పార్టీ రెండోసారి గెలవకపోవడం ఆనవాయితీగా ఉంది.అందువల్లనే ఈసారి అధికారం తమదేనని కాంగ్రెస్ ధీమాగా ఉంది. అయితే బిజెపి కాంగ్రెస్‌లను గ్రూపు తగాదాలు పీడిస్తున్నాయి. సిమ్లా (పట్టణ) నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేబినెట్ మంత్రి సురేష్ భరద్వాజ్ సహా 11 మంది ప్రస్తుత ఎమ్మెల్యేలకు టిక్కెట్లు నిరాకరించడం ద్వారా ప్రభుత్వం పట్ల గల ప్రజ్యాతిరేకతను తగ్గించడానికి కమలనాథులు ప్రయత్నిస్తున్నారు. హిమాచల్‌ప్రదేశ్‌లో కాకలుతీరిన కాంగ్రెస్ యోధుడు, మాజీముఖ్యమంత్రి వీరభద్రసింగ్ లేకపోవడం ఆ పార్టీకి వెలితిగా ఉన్నా ఆయన సతీమణి శ్రీమతి ప్రతిభాసింగ్ అన్నీతానై ప్రచారం సాగిస్తుండటం కలిసివస్తుందంటున్నారు.బిజెపి రెండోసారి అధికారంలోకి వస్తే హిమాచల్‌లో ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేస్తామని, యువతకు ఉద్యోగ,ఉపాధికల్పనకు, ఐదువైద్యకళాశాలలతో పాటు మహిళా సంక్షేమానికి ప్రాధాన్యమిస్తామని, 33శాతం రిజర్వేషన్లు ఇస్తామని కమలం పార్టీ అధినేత జెపినడ్డా ఎన్నికల ప్రణాళికలో ప్రజలకు హామీ ఇచ్చారు. చిన్న రైతులకు యేటా రూ.3వేలు సహాయంగా ఇస్తామని, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఇచ్చే రూ. 6వేలకు ఇది అదనమని, ఆపిల్‌రైతులపై 12 శాతంకంటే జిఎస్టీ ఎక్కువగా లేకుండా చర్యలు చేపడతామని, మూడు ఉచిత సిలెండర్లు, దశల వారీగా ఎనిమిది లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, అందుకోసం రూ.900 కోట్లతో అంకుర




నిధిని ఏర్పాటు చేస్తామని, ప్రతి నియోజకవర్గంలో సంచార్ వైద్య శాలలను రెట్టింపు చేస్తామని, 6 నుండి 12 తరగతి వరకు చదివే బాలికలకు ఉచిత సైకిళ్లు, కళాశాల విద్యార్థినులకు ఉచిత మోపెడ్ వాహనాలు,ఉచిత వైద్యం అందిస్తామని,ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలలో అసమానతలు తొలగిస్తామని బిజెపి తనఎన్నికల హామీల పత్రంలో వాగ్దానం చేసింది. కాగా కాంగ్రెస్‌పార్టీ సైతం లక్షన్నర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని, రూ.680 కోట్ల అంకుర నిధిఏర్పాటు చేసి ఒక్కోనియోజకవర్గంలో ఉపాధికల్పన పథకాలకు రూ.10 కోట్లు ఇస్తామని,సంచార క్లినిక్‌లు పెంచి ఆరోగ్యచికిత్సలు మెరుగుపరుస్తామని, ఆంగ్ల మాధ్యమం పాఠశాలలు ప్రారంభిస్తామని, ఒక్కో రైతు కుటుంబం నుండి పదిలీటర్ల పాలు కొంటామని, ఆపిల్‌కు గిట్టుబాటు ధర, ఇతర పంట లకు కనీస మద్దతు ధర కల్పిస్తామని,300యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని, మహిళలకు నెలకు రూ.1500 అలవెన్స్ అందిస్తామని, ప్రభుత్వ ఉద్యోగులకు రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ వలె పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ వాగ్దానం చేసి జనాన్ని ఆకర్షిస్తోంది. హిమాచల్ ప్రదేశ్ 68 శాసనసభ స్థానాలకుగాను ప్రస్తుత సభలో పాలక బిజెపి 43 స్థానాలలో శ్రీజైరామ్ ఠాకూర్ ముఖ్యమంత్రిగా పాలన సాగిస్తుండగా కాంగ్రెస్‌కి 22 స్థానాలున్నాయి. సిపిఐకి శ్యామ్‌సింగ్ చౌహాన్,సిపిఎంకు రాకేష్ సింఘాల్, ఆమ్ ఆద్మీపార్టీకి సుర్జిత్‌సింగ్ ఠాకూర్ శాసన సభలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 413 మంది పోటీలో ఉన్నారు. వీరిలో ముగ్గురు బిజెపి తిరుగుబాటు అభ్యర్థులూ ఉన్నారు. ఆమ్‌ఆద్మీ అన్నిస్థానాలకు సిపిఎం 11, సిపిఐ1, బిజెపి 53 స్థానాలకు పోటీ చేస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్ సామాజిక స్వరూపాన్ని చూస్తే జనాభాలో 33శాతం రాజపుత్రులు (ఠాకుర్లు) 27శాతం ఎస్‌సిలు, బిసిలు 14శాతం, బ్రాహ్మణులు 18 శాతం, ఎస్టీలు ఆరుశాతం ఉన్నారు. తలసరి ఆదాయం రూ. 2,12,262, నిరుద్యోగిత 5.2 శాతం,జిడిపిలో సేద్యంద్వారా 14శాతం, పరిశ్రమల ద్వారా 40 శాతం, సేవా రంగంద్వారా లభిస్తోంది.హిమాచల్ పండ్లతోటలు, ఆపిల్ ఎగుమ తుల ద్వారా యేటా మూడు బిలియన్ల ఆదాయం లభిస్తోంది. ఎన్నో సుందరప్రదేశాలు, యాత్రస్థలాలున్నా మౌలిక వసతులలేమి, తగిన రవాణా, అవిద్య,కమ్యూనికేషన్ సౌకర్యాలు, లేకపోవడం పెట్టుబడులు, నిపుణులైన కార్మికులకొరత అభివృద్ధికి అవరోధాలు.ఆమ్ ఆద్మీపార్టీరంగంలో ఉన్నా పోటీ బిజెపి కాంగ్రెస్ మధ్యేనని, 46శాతం ఓట్లు, 41 సీట్లు, కాంగ్రెస్ 42 శాతం ఓట్లు 25 సీట్లు సాధిస్తామని ఎన్నికల సర్వేలు చెబుతున్నాయి.అయితే నాలుగు శాతం ఓట్ల అంచనాలున్నందున ప్రభుత్వ వ్యతిరేకత కాంగ్రెస్‌కు కలిసొస్తుందని హస్తంనేతల ఆశ. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,ప్రియాంక గాంధీప్రభృతులు ప్రచారంతో కాంగ్రెస్ విజయా వకాశాలు మెరుగవుతాయంటున్నారు.బిజెపి గత అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు అమలులో విఫలమైనందునమార్పును కోరు తున్న హిమాచల్‌ప్రదేశ్ ప్రజలు ఈసారి కాంగ్రెస్‌నే అధికారం లోకి తెస్తారని కాంగేయుల ధీమా. రాహుల్ గాంధీ భారత్‌జోడో పాద యాత్ర విరామంరోజున హిమాచల్‌లో ప్రచారం చేస్తారంటు న్నారు. అయితే ఇటీవల వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఏడు ఉపఎన్ని కల్లో 4 స్థానాలను బిజెపి గెలుచుకున్నందున రెండింజన్ల వృద్ధికి హిమాచల్ ప్రజలు ఓటేస్తారని కమలనాథుల విశ్వాసం. ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

# ప్రమాణాల పాటింపుపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి



రామకిష్టయ్యసంగన భట్ల

వస్తువులన్నింటికీ నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలని నిబంధనలు ఉన్నా, సర్వం నాసిరకం అవుతున్న నేటి పరిస్థితుల్లో ప్రభుత్వాలు ప్రతి వస్తువు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ప్రపంచం లేదా అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 9న నిర్వహించబడుతుంది. నవంబర్ 9, 1989న ప్రపంచంలో మొదటిసారిగా ఈ దినం జరుపుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అంతర్జాతీయ ప్రమాణ సంస్థలు తమతమ దేశాలలో ప్రమాణాలను నిర్ణయించిన సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజినీర్స్ (ఏఎస్ఎంఈ), ఇంటర్నేషనల్ ఎలక్ట్రోటెక్నికల్ కమిషన్ (ఐఈసీ), ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (ఐఎస్ఓ), ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్ యూనియన్ (ఐటీయు), ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజినీర్స్ (ఐఈఈఈ), ఇంటర్నెట్ ఇంజినీరింగ్ టాస్క్‌ఫోర్స్ (ఐఈటిఎఫ్) వంటి ప్రమాణాల అభివృద్ధి సంస్థలలో విని యోగదారులు, నియంత్రకాలు,పరిశ్రమలలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు నాణ్యతా ప్రామాణీకరణ ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం ఈ దిన ఉద్దేశ్యం. వేలాదిమంది నిపుణుల కృషిని గుర్తు చేస్తూ జరుపుకుంటారు. 1946, అక్టోబరు 14న లండన్‌లో జరిగిన సమావేశంలో 25 దేశాల ప్రతినిధులు పాల్గొని వినియోగదారులకు ప్రామాణికమైన, నాణ్యమైన వస్తు ఉత్పత్తులను అందిచేందుకు అంతర్జాతీయ ప్రమాణిక సంస్థను ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు. ఒక సంవత్సరం




తరువాత అంతర్జాతీయ ప్రమాణిక సంస్థ ఏర్పాటైంది. ప్రస్తుతం ఈ సంస్థలో 125 సభ్యదేశాలు ఉన్నాయి. ప్రామాణీకరణ ప్రాముఖ్యత గురించి పరిశ్రమలు, వినియోగదారులలో అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలోని జాతీయ సంస్థలు వేర్వేరు రోజుల్లో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. 2014లో యునైటెడ్ స్టేట్స్ 2014, అక్టోబరు 23న ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని నిర్వహించింది. కెనడా దేశపు జాతీయ అక్రెడిటేషన్ బాడీ అయిన స్టాండర్స్ కౌన్సిల్‌ఆఫ్ కెనడా (ఎస్.సి.సి) అంతర్జాతీయ సంస్థలతో కలిసి ప్రపంచప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంటుంది. 2012లో స్టాండర్స్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అక్టోబరు 12 శుక్రవారం రోజున ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంది.1947లో భారతదేశంలో బ్యూరోఆఫ్ ఇండియన్‌స్టాండర్స్ చట్టాన్ని ఆమోదించి బ్యూరోను ఒక శాసనబద్ధమైనా సంస్థగా మార్చారు. అప్పటి నుంచే ఐ.ఎస్.ఐ ముద్ర ప్రకటితమైంది. ఈ ముద్రగల వస్తువులు నాణ్యతకలిగినది. 1947లో భారతీయ ప్రమాణాల సంస్థ మొదటి రెండువిభాగాలను ఏర్పాటు చేసింది. ఒకటి బట్టలకు, రెండవది ఇంజినీరింగ్‌కు సంబంధించినది. ఈ సంస్థ నిర్ణయించిన తొలిప్రమాణం ఏమిటోతెలుసా,మనజాతీయ పతాకంఎంత పొడవు,వెడల్పు ఉండాలన్నది ఈ సంస్థ నిర్ణయించింది. 1951లో ఆనాటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ సంస్థ కార్యాలయంలో స్వీకరించారు. అంతేకాదు మెట్రిక్ విధానాన్ని దేశంలో1955లో ప్రవేశపెట్టారు. తర్వాత తూనికలు, కొలతల పరిమాణాన్ని చట్టాన్ని ఆమోదించింది. కాలక్రమంలో టెలికమ్యూనికేషన్స్ టీకాలు, నూనెగింజలు, తాగునీరు, పాడి పరిశ్రమ వంటివి కూడా ఈ సంస్థ పరిధిలోకి చేర్చారు. ఐఎస్ఐ మార్కుసంస్థ అనుమతిలేనిదే ఎవరూ వాడకూడదు.అన్ని సాంకేతిక పరీక్షలు,తినిఖీలు నిర్వహించిన దరిమిలా ఒక సంవత్సరానికి ఐఎస్ఐ లైసెన్స్ ఇస్తుంది. ప్రతీసంవత్సరం రెన్యువల్ చేసుకోవాలి. ప్రమాణాలు నిర్ణయించడానికి ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ ప్రమాణ సంస్థలు ఈ రోజునే ప్రారంభించాయి. ●

# తెలుగు కథా వెలుగు కొండ రాచకొండ



రమాప్రసాద్ ఆదిభట్ల

క్లాసుఘోరు జీవితాల / కట్టడాల మేస్త్రి/ నవరసాల సెలయేరు విశ్వనాథ శాస్త్రి' ఏక కాలంలో విభిన్నమైన ఉద్వేగాలను, ఉద్రేకాలను కలిగించడం రావిశాస్త్రి ప్రత్యేకత అని అంటారు మహాకవి శ్రీశ్రీ. ఆధునిక తెలుగు సాహిత్యానికి దొరికిన మేలిమి బంగారం రావిశాస్త్రి. సాహితీ రస సింగారం రావిశాస్త్రి. కథ, నవల, నాటకాల రూపంలో వన్నె తరగని, చిన్నెలు చెరగని, సాహితీ సిరుల వినూత్న సౌందర్యం రావిశాస్త్రి. తెలుగు దనానికి, టెంపర్ తనానికి, అచ్చతెనుగు ఆథారిటీ రావిశ్రాస్తి.ఆధునిక తెలుగు కవిత్వానికి అసలు సిసలు బ్రాండ్ సంతకం మహాకవి శ్రీశ్రీ అయితే, జిలుగులు విరజిమ్మే తె(వె)లుగు కథలకు అచ్చమైన సిసలైన తెలుగు చిరునామా రావిశాస్త్రి. రావిశాస్త్రి కథలు తెలుగు కథలైనా, వస్తువు మాత్రం విశ్వజనీకమై విశ్వకథల విస్తృతిలో ఉంటాయి. శతాబ్దాల కిందట ఒక రావి గౌతముడిని ప్రభావితం చేసింది. ఈ శతాబ్దంలో ఒక రావి తెలుగు వారిని ప్రభావితం చేసి, ఎందరినో ప్రబుద్ధులను చేస్తోంది. అదే రావి శాస్త్రీయం అన్నారు శ్రీశ్రీ. ఇంట్లో విశ్వం, పేదల ప్లీడరుగా చాత్రిబాయి, పెద్దవాళ్లకు శాస్త్రిగారు, కోర్టులో ఆర్వీయస్, సాహితీ లోకానికి రావిశాస్త్రి మొత్తంగా వేయి వెలుగుల రచనా క్రాంత మూర్తి, తెలుగు దీప్తి రాచకొండ విశ్వనాథశాస్త్రి. శాస్త్రిగారి సంభాషణలు గొప్ప వేగంతో మనస్తత్వం చిత్రీకరణలా ఉంటాయి. మాండలీక లయ తాళాలతో సాగే అలంకారిక శిల్ప దృశ్యశైలి రావిశాస్త్రి సొంతం. ప్రత్యేక పదప్రయోగానికి, వాక్య విన్యాసానికి రావిశాస్త్రి పెట్టింది పేరు. కళ్లముందు కనబడేలా మనసుని కట్టిపడేసే వినూత్న రచనా సంవిధానానికి రావిశాస్త్రి చేవ్రాలు. ఆయన రచనలు రసలోకాలకు మనలను తీసుకువెళతాయి. శాస్త్రిగారి రచనలు నవ్వులా? పువ్వులా? గువ్వలా? నిప్పు రవ్వలా? చుక్కలా? మెరుపులా? ఉరుములా అంటే అన్నా ఆయనే అనక తప్పదు. ఛలోక్తులు విసరడంలో, చతురోక్తులు వినిపించడంలో, హాస్యోక్తులు పండించడంలో, మాటకు మాట అంటించడంలో, మాటను సూటిగా దట్టించడంలో రావిశాస్త్రి అందెవేసిన చేయి. శాస్త్రిగారి ఉపమానాలు చమక్కులతో గమ్మత్తుగా ఉంటాయి. కరుకుగా, చురుకుగా, వ్యంగంగా ఉంటాయి. ఉపమానాలకు శాస్త్రిగారు సిద్ధహస్తులు. అందమైన పదహారేళ్ల అమ్మాయిలు కొందరు, ఓ పర్యాయం రైలు దిగుతుంటే, వారెలా ఉన్నారో స్నేహితులతో చెబుతూ శాస్త్రిగారు 'యెండి, బంగారం, పాలు, పెరుగు, వెన్న, మీగడ, తేనె, అమృతం, గిమ్మృతం, ఎన్నెన్నో జన్మలు ఎడతెరిపి లేకుండా తిని తొంగుంటే ఏ రంగూ, పొంగూ హొయలు,ఏ పలుకులతో ఏ కులుకులతో ఉంటారో అలా ఉన్నారన్నారు శాస్త్రిగారు సరదాగా. అదేవిధంగా ఓ దుష్టుడైన సర్పంచి నవ్వు గురించి చెబుతూ ఆ నవ్వుభయంకరంగా ఉందని మామూలుగా అందరూ చెప్పేటట్టు చెప్పరు. ఆ నవ్వు ఇనుప రోలులో ఇచ్చ రూపాయలు వేసి ఇనుప రోకలితో దంచి నట్టు ఉందంటారు. ఖాళీ సంచీలా ఉండే మా ప్రెసిడెంటుగోడు కందుల బస్తాలా తయారయ్యేడంటారు. లాయర్లు క్లైంటులను తినేసినట్టు, జడ్జీలు న్యాయాన్ని తినేసినట్టు, సూరీడు తన చూపులతో లోకాన్ని తినేస్తున్నాడంటారు.అలాగే మరో సందర్భంలో,లాయర్లకు జడ్జీలంటే వీక్నెస్ అంటారు. మరి జడ్జీలకు ఉండే వీక్నెస్సులు 'బ' కారాలకు, 'భ' కారాలకు తెలుస్తుందంటారు.అంటే బంట్రోతులకు, బెంచ్ గుమాస్తాలకు, బడా లాయర్లకు భగవంతుడికీ తెలుస్తుందని.అదేవిధంగా ఆ చూపులో ఆకలి చాకు లున్నాయి.నిప్పుల నాలి కలున్నాయి అంటారు శాస్త్రిగారు. అలాగే బావు పడే జనంఏటిసేత్తారంటే,



రేపు రావిశాస్త్రి వర్ధంతి

తల్లయిందీ, తండ్రయిందీ, పిల్ల యిందీ పెనిమిటయ్యిందీ అడ్డొచ్చి నోణ్ణి ఎవుణ్ణయినాసరే అణిచిపారేస్తారు అంటారు.రావిశాస్త్రి వాక్యాలు తెలుగుతల్లి మెడలో తళుక్కు మనే నాణ్యమైన నాజూకైన సింగారాల ఆభరణాలు. రావిశాస్త్రి వాక్యాలు బడబాగ్నుల తరంగాలు.సాహితీ ఉరుములు తురంగాలు. శాస్త్రిగారు సృష్టించిన పాత్రలు సమాజంలో అణచబడిన తాడిత పీడిత వర్గాలకు ప్రతినిధులు. శాస్త్రి గారిది వ్యంగంతో కూడిన లోతైన వక్రతాశిల్పం. ఆ వక్రతలో ఎంతోలోతైన ఘాడత నాణ్యత ఉంటుంది. శాస్త్రిగారి రచనలు ఊహాజనిత లోకాలలో ఊరేగవు. కలల్లో పాఠకుల్ని పరుగులెత్తించవు.వాస్తవాలతోఆలోచింపచేస్తాయి.దోపిడీ, దౌర్జన్యం, కపటం, అరాచకం, ఆక్రోశం, పీడన, ద్రోహం, కష్టాలు,కన్నీళ్ల సమాహారాలకు ఆకృతులు శాస్త్రిగారి రచనలు. జవాబులు చూపమనే ప్రశ్నార్థకాల పదునైన కొడవళ్లు.బడాబాబుల ఆకృత్యాల ఇనుప పాదాలకింద నలిగిపోయిన నోరులేని ప్రజా సమూహాల రూపాలు.శాస్త్రిగారి రచనలుపాలకవర్గాల దౌర్జన్యాలకు బలైపోయిన జీవశ్చవాల ప్రతిరూపాలు. శాస్త్రిగారి రచనల్లో కడుపు రగిలించే వేదన ఉంటుంది. బడుగు జీవుల రోదన ఉంటుంది. అన్నార్తుల ఆక్రందన, ఆర్తనాదం ఉంటుంది. సామాన్యులకు అసామాన్యంగా పట్టాభిషేకం చేసిన రచయిత రావిశాస్త్రి. అల్పజీవి, రత్తాలు -రాంబాబు, మూడు కథల బంగారం,రాజు-మహిషి, గోవులొస్తున్నాయి జాగ్రత్త. సొమ్ములు పోనాయండి, ఇల్లు వీరి నవలలు. బుక్కులు, ఆరు సారాకథలు, ఆరు సారోకథలు, మరో ఆరుచిత్రాలు, కల కంఠి ఇత్యాది 80కిపైచిలుకు కథలు రాసేరు.'కుక్కపిల్లా,అగ్గిపుల్లా, సబ్బుబిళ్లా, హీనంగా చూడకుదేన్నీ. కవితా మయమేనోయ్ అన్నీ. అని శ్రీశ్రీ అంటే అందులో శ్రీశ్రీ చెప్పిన తొమ్మిది వస్తువులకు గాను ఎనిమిది గొప్ప కథలు సృజించిన ప్రజ్ఞాశాలి రావిశాస్త్రి అనే 'బుక్కులు' కథలు. ఇందులోని 'గుర్రపు కళ్లెం' కథను, ఆ తర్వాత కాలంలో గోవులొస్తున్నాయి జాగ్రత్త నవలగా రాసేరు. ఆణిముత్యాల్లాంటి నిజం విషాదం, తిరస్కృతి నాటకాలు నాటికలు రాసేరు. గురజాడ 'కన్యాశుల్కం- అంటే శాస్త్రిగారికెంతో ఇష్టం.కన్యాశుల్కం, నిజం నాటకాల్లో నటించేరుకూడా. అచ్చవని మొదటి నవల 'ఆడదాని సాహసం' అచ్చైన మొదటి నవల 'అల్పజీవి' 1953లో భారతిలో అచ్చైంది. మొదటి కథ 1938లో 'వినోదిని'పత్రికలో అచ్చైంది. సినిమాగా తీసిన ఈయన నవల 'రత్తాలు-రాంబాబు' మధ్యలో ఆగిపోయింది. స్త్రీ చిత్రానికి కథ, మాటలు రాసేరు. కవిత్వం రాదంటూ, కవిగా తాను విఫలమయ్యేనని చెబుతూనే కవి కాలేక కథకుణ్ణయ్యేనని చెప్పేవారు రావిశాస్త్రి. అయితే నవలల్లో,కథల్లో అద్భుతమైన కవితాసోయగాల సరాగాలు పలికించేరు. వచనాన్నే అపూర్వమైన కవితా ఖండికలుగా సృష్టించేరు. రచయిత మంచికి నిబద్ధుడైతే చాలంటారు రావిశాస్త్రి. కళాప్రపూర్ణను కాదంటూనే, సైద్ధాంతిక నవలా,కథా, నాటకరచనా పరిపూర్ణులు కాగలిగేరు.మహాకవి శ్రీశ్రీని గురువుగా భావిస్తారు.కలం పేర్లతో కూడా ఎన్నో రచనలు చేసేరు. సీతారామలక్ష్మి,నారాయణ మూర్తి దంపతులకు 1922లో శ్రీకాకుళంలో జన్మించేరు. విశాఖపట్నంలో న్యాయవాదిగా ప్రాక్టీసు చేసేరు. పిన్నవయసులోనే సాహిత్యం కోసం పెన్ను పట్టేరు. 1966లో వచ్చిన రాష్ట్ర సాహిత్య అకాడమీ పురస్కారాన్ని ఆ యేడే తిరస్కరించేరు. 1970లో 'విరసం'కి వ్యవస్థాపక ఉపాధ్యక్షులయ్యేరు. 1975ఎమెర్జెన్సీ కాలంలో అరెస్టై ఏడాదిన్నర పాటు విశాఖ సెంట్రల్ జైలులో ఉన్నారు. 1993 నవంబరు 10న సాహితీ సరస్వతి ఒడిలో సేద తీరేరు రావిశాస్త్రి. దోపిడీ, దాష్టీకం, అణచివేత, ఉన్నంతకాలం ఆకలి, అవినీతి, అధికార దౌర్జన్యం, వర్గ విభేదాలు రాజ్యమేలుతున్నంతకాలం, బీదా గొప్పా తేడాలున్నంత కాలం, రావిశాస్త్రి రచనలు నిలిచి ఉంటాయి. బతికి ఉంటాయి. శ్రావణ మాసం సప్తమి తిథిన రావిశాస్త్రి పుట్టిన కారణంగా రావిశాస్త్రిని ఏడో చంద్రుడు అన్నారు కారా మాస్టారు. శతజయంతి అంటే వయసు సంవత్సరాలలో 'నూరో మజిలీ' కాబట్టి రావిశాస్త్రి శతజయంతిని 'ఏడో చంద్రుడి నూరో మజిలీ' అని చమత్కారంతో కూడిన కవితాత్మకతతో సాహితీ అభిమానులు అభివర్ణించటం కొసమెరుపు. ●

# 'బెనిఫిట్ ఆఫ్ డౌట్'తోనే వారిని నిర్దోషులుగా తేల్చారు

## సామూహిక అత్యాచార కేసు వ్యక్తుల విషయంలో సుప్రీం తీర్పు



**న్యూఢిల్లీ, నవంబరు 8:** సామూహిక అత్యాచార కేసులో ఉరిశిక్ష పడిన ముగ్గురు వ్యక్తులను నిర్దోషులుగా నిర్ధారిస్తూ సుప్రీంకోర్టు తీర్పునివ్వడం విమర్శలకు దారితీసింది. 2012లో ఢిల్లీలోని ఛావ్లా ప్రాంతంలో ఓ 19యేళ్ల యువతి సామూహిక అత్యాచారం, హత్యకు గురైంది. ఈ కేసులో ముగ్గురు వ్యక్తులను దోషులుగా తేల్చుతూ ఢిల్లీ హైకోర్టు మరణశిక్ష విధించగా, సుప్రీంకోర్టు సోమవారం వారిని నిర్దోషులుగా ప్రకటించిన విషయం విదితమే. అయితే ఈ కేసు విచారణ సమయంలో అనేక లోపాలు చోటు చేసుకున్నాయని సర్వోన్నత న్యాయస్థానం తెలిపింది. అందుకే బెనిఫిట్ ఆఫ్ డౌట్ కింద నిందితులను కేసు నుంచి తప్పించినట్లు స్పష్టం చేసింది.' ఈ కేసులో నిందితులపై ఉన్న అభియోగాలను నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైంది. కేవలం సహేతుకమైన సందేహాలు మినహా ఎలాంటి ఆధారాలు సమర్పించకలేకపోయింది. అందుకే అత్యంత క్రూరమైన నేరంలో నిందితులుగా ఉన్నప్పటికీ, వారిని నిర్దోషులుగా ప్రకటించడం తప్ప కోర్టుకు మరో అవకాశం లేకుండా పోయింది. నైతిక నేరారోపణ ఆధారంగా లేదా అనుమానంతో మాత్రమే నిందితులను శిక్షించడానికి చట్టం అంగీకరించదు. ఏ కేసులోనైనా సరే న్యాయస్థానాలు చట్టానికి లోబడే తీర్పులు ఇవ్వాలి. అంతేకాకుండా, నైతికపరమైన బయటి ఒత్తిళ్లు, ఇతరత్రా అంశాలు తీర్పును ప్రభావితం చేయకూడదు అని కోర్టు వివరించింది. ఈ కేసు విచారణ సమయంలో లోపాలు జరిగినట్లు సుప్రీంకోర్టు ఈ సందర్భంగా గుర్తించింది. ఈ కేసులో 49 మంది సాక్ష్యులను ప్రాసిక్యూషన్ విచారించగా, ఇందులో 10 మందిని డిఫెన్స్ కౌన్సిల్ క్రాస్ ఎగ్జామినేషన్ చేయలేదని కోర్టు పేర్కొంది. అంతేకాకుండా దర్యాప్తు సమయంలో ఒక్కసాక్షి కూడా నిందితులను గుర్తించలేదని తెలిపింది. ఇక మృతదేహం వద్ద లభించిన సాక్ష్యాలు కూడా అనుమానాస్పదంగా ఉన్నాయని న్యాయస్థానం తెలిపింది. అత్యాచారం, హత్య జరిగిన మూడు రోజుల తర్వాత ఓ పొలంలో మృతదేహాన్ని గుర్తించామని పోలీసులు చెబుతున్నారని, అప్పటి వరకు ఎవరూ మృతదేహాన్ని చూడకపోవడం ఎలా సాధ్యమని ప్రశ్నించింది. ఈ కేసులో ట్రయల్ కోర్టు కొన్ని కీలక అంశాలను విస్మరించి తీర్పు వెలువరించిందని, దాన్ని హైకోర్టు కూడా సమర్థించిందని సుప్రీంకోర్టు తెలిపింది. అందుకే బెనిఫిట్ ఆఫ్ డౌట్ కింద నిందితులకు కేసు నుమచి విముక్తి కల్పించినట్లు స్పష్టం చేసింది.

# భారత్, రష్యాల మధ్య ప్రత్యేక దౌత్యబంధం

## ఇరుదేశాల విదేశాంగమంత్రుల భేటీ



**న్యూఢిల్లీ, నవంబరు 8:** భారత్ రష్యా సంబంధాలు ప్రత్యేకమైనవని, సుస్థిర బంధంతో కొనసాగుతున్నాయని, సమన్వయంతో పరస్పర ప్రయోజనకారిగా రెండుదేశాల సంబంధాలు కొనసాగుతున్నట్లు భారత విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్ పేర్కొన్నారు. ఈ రెండుదేశాలసంబంధాలతో మరింతగా ఆర్థిక పరస్పర సహకారంపెరుగుతోందని ఆయన అన్నారు. మంగళవారం మాస్కోలో ఆయన విదేశాంగమంత్రి సెర్గీ లావ్రోవ్‌తో చర్చలుజరిపారు. ఇపుడు మనం ఉక్రెయిన్ పరిణామాలుచూస్తున్నాయని, ఇది యుద్ధాల యుగం కానేకాదని ప్రధాని నరేంద్రమోడీ ఇప్పటికే చెప్పారని సామర్‌ఖండ్ ఎస్‌సిఒ సదస్సులోనే అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశం అయిన అంశాన్ని జైశంకర్ గుర్తుచేసారు. అందుకే భారత్ మళ్లీ ఉక్రెయిన్‌తో చర్చలకు ముందుకురావాలనిరష్యాకు విజప్తిచేస్తోందన్నారు. ప్రపంచ ఆర్థికవ్యవస్థకూడా ఈ వివాదంతో కొంతమేర అస్థిరత్వానికి గురయిందని, అయితే ఎక్కడా తీవ్రస్థాయి పరిస్థితులు ఉత్పన్నం కాలేదని అన్నారు. ఈవివాదంప్రారంభంనుంచి కూడా భారత్ రష్యావైఖరిని ఖండించలేదన్న సంగతి తెలిసిందే. తన స్వతంత్ర వైఖరిని ప్రకటించింది. ఐక్యరాజ్యసమితిలో అనేక వేదికల్లో భారత్ అప్పుడూ ఇప్పుడూ కూడా హింసకు ముగింపుచెప్పాలని, శాంతిచర్చలద్వారానే పరిష్కారం లభిస్తుందని చెపుతూ వచ్చిందని విదేశాంగమంత్రి తెలిపారు. అంతకంటే ముందు మరిన్ని కీలక అంశాలున్నాయి. ఉగ్రవాదం, వాతావరణ మార్పుల సమస్యలు నిరంతరం వెంటాడుతున్నాయని, ఈ రెండూ కూడా ప్రగతి, సమున్నతికి అడ్డంకులుగా మారాయని జైశంకర్ అన్నారు. కొవిడ్19 మహమ్మారి, ఆర్థిక ఒత్తిళ్లు, వాణిజ్య కష్టాలు కూడా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసాయన్నారు. ప్రస్తుతం రెండుదేశాల మంత్రులమధ్యజరిగిన చర్చలు ప్రాంతీయంగా వివిధదేశాలమధ్యనెలకొన్న పరిస్థితులతోపాటు అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులపైనే చర్చలుజరిగాయని జైశంకర్ చెప్పారు. రెండురోజులపర్యటననిమిత్తం జైశంకర్ ముందురోజే మాస్కోరకు చేరుకున్నారు. రష్యా ఉక్రెయిన్‌లమధ్య నెలకొన్న యుద్ధపరిణామాలుప్రపంచదేశాలకు ఆందోళనకలిగించేవిధంగా తయారయిన స్థితిలో జైశంకర్ మాస్కోపర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. ఉక్రెయిన్ వివాదం మొదలైన తర్వాత మొట్టమొదటిసారి భారత విదేశాంగమంత్రి మాస్కోపర్యటనకు వెళ్లారు. ద్వైపాక్షిక సహకారం, పరస్పరసహకారం, దౌత్యబంధాల సమీక్ష, అంతర్జాతీయ పరిస్థితులపైనే చర్చలుజరిగాయని భేటీ తర్వాత జైశంకర్ వెల్లడించారు.

# కాలుష్యం కోరల్లో ప్రధాన నగరాలు!



**న్యూఢిల్లీ, నవంబరు 8:** దేశం కాలుష్యకోరల్లో విలవిల్లాడుతోంది. పీల్చేగాలి ఎంతమాత్రం స్వచ్ఛంగా లేదని మరోసారి స్పష్టం అయింది. కేంద్ర కాలుష్య నియంత్రణబోర్డు ఈ వివరాలను విడుదలచేసింది. అత్యంత కాలుష్య నగరాల జాబితాను విడుదలచేసింది. పీల్చేగాలి నాణ్యత క్షీణిస్తోందని బోర్డు తన నివేదికలో ఆందోళన వ్యక్తంచేసింద.ఇ వాహనాలునుంచి వచ్చే పొగతోపాటు పంటపొలాల్లోని వ్యర్థాలను దగ్ధం చేయడంవల్ల కూడా వాయుకాలుష్యం పెరుగు తోందని వెల్లడించింది. బీహార్‌లోని కతిహార్ మొదటిస్థానంలో ఉంది. తర్వాతస్థానాల్లో ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్‌న గరాలున్నాయి. గాలి నాణ్యత360 పాయిబట్లకు చేరిందని కాలుష్యబోర్డు నివేదికలో తెలిపింది. ఇక ఢిల్లీ 354, నోయిడా 328, ఘజియాబాద్ 304 పాయింట్ల నాణ్యతతో ఉన్నాయి. వీటితోపాటు బెగూసరాయి, బల్లాట్‌ఘడ్, ఫరీదాబాద్, కైత్, గురుగ్రామ్, గ్వాలియర్‌నగరాలు కూడా అత్యంత కాలుష్యనగరాలుగా పేర్కొంటున్నది. ఉత్తర భారత్‌లో ముఖ్యంగా ఢిల్లీలో పంటపొలాల్లో మంటలు, వాహన ఉద్గారాల కారణంగా కాలుష్యస్థాయి విపరీతంగా ఉందని భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ వెల్లడించింది. పంజాబ్‌లో పంటపొలాల వ్యర్థాల కాల్చివేతలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తంచేసింది. 24 గంటలవ్యవధిలోనే పంట వ్యార్థాల కాల్చివేత ఘటనలు 3634వరకూ ఉన్నట్లు గుర్తించింది. పంటపొలాల్లోని వ్యర్థాల మంటలవద్ద పిఎం 2.5 కాలుష్యకారకాల్లో ప్రధానమైనవని తేలింది. ఈ కారకాలు రక్తప్రవాహంలోకి ప్రవేశించి అనారోగ్యానికి గురిచేస్తాయి. ముఖ్యంగా దీర్ఘకాలిక శ్వాసకోశవ్యాధులకు గురిచేస్తాయి.

# డిఎంకె వర్సెస్ తమిళి సై మధ్య మాటల యుద్ధం

**చెన్నై, నవంబరు 8:** గవర్నర్‌ను తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని డిఎంకె ఆరోపణలు చేసింది. అందుకే ఆమె చెన్నైలో ఉంటున్నారని హాట్ కామెంట్స్ చేసింది. ఈ వ్యాఖ్యలను తమిళి సై కూడా అదే రేంజ్‌లో విమర్శలు చేశారు. మీకు కూడా తెలుగు మూలాలు ఉన్నాయని మండిపడ్డారు. ఇంట్లో తెలుగు మాట్లాడుతూ, తమిళ వేషం వేస్తున్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలని కోరారు. తిరుక్కల్ సూక్తిని తాను పాటిస్తున్నానని కామెంట్ చేశారు. తమిళి సై కామెంట్లకు డిఎంకె అదే స్థాయిలో పంచ్ ఇచ్చింది. అగ్నిపర్వతంతో చెలగాటం ఆడొద్దని వ్యాఖ్యలు చేసింది. దీనికి తమిళి సై కూడా అదే స్థాయిలో విరుచుకుపడింది. హిమాలయాల ముందు అగ్నిపర్వతాలు ఏమీ చేయలేవని కామెంట్ చేశారు. సాలె పురుగులు సింహాలను ఏమీ చేయలేవని అదేస్థాయిలో విరుచుకుపడ్డారు. తమిళి సై సౌందరరాజన్ తమిళనాడుకు చెందిన వారు, అంతకుముందు బిజెపిలో క్రియాశీలక పాత్ర కూడా పోషించారు. ఆ తర్వాత గవర్నర్ పదవీని చేపట్టారు. ఆమెకు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వడం లేదని డిఎంకె అంటోంది. నిజానికి సిఎం కెసిఆర్ గవర్నర్ తమిళి సై మధ్య పాడి కౌశిక్ రెడ్డికి ఎమ్మెల్సీ సీటు ఇవ్వకపోవడంతో వివాదం నెలకొంది. ఇక అప్పటి నుంచి ఇద్దరి మధ్య దూరం పెరుగుతూ వచ్చింది. గవర్నర్ అధికార కార్యక్రమాలకు కూడా ప్రొటోకాల్ పాటించలేదు.

# ప్రభుత్వాలు, గవర్నర్ల మధ్య అంతర్యుద్ధం

## దక్షిణాదిలో ముదురుతున్న వివాదాలు



**చెన్నై, నవంబరు 8:** దక్షిణాదిరాష్ట్రాల్లో గవర్నర్లకు రాష్ట్ర సర్కార్లకు పచ్చగడ్డివేస్తే భగ్గుమంటోంది. ఆరాష్ట్రాల్లో ప్రభుత్వాలు పంపించిన బిల్లులను గవర్నర్లు ఆమోదించడంలేదని రాష్ట్రాలుచెపుతుంటే గవర్నర్ల వ్యవస్థనే శాసించేస్థాయికి ప్రభుత్వాలు చేరుకుంటున్నాయని గవర్నర్లు భావిస్తున్నారు. ఇరువురిమధ్య రోజురోజుకూ అంతరం పెరుగుతోంది. పాలకపక్షాలు తమ సొంతరాష్ట్రాల్లో గవర్నర్‌ను ఎదుర్కొనడమే కాకుండా పార్టీవ్రేణులు, రాష్ట్రాలకు అతీతంగా మద్దతును కూడగట్టే ప్రయత్నాలు చేస్తున్నాయ. మూడు దక్షిణాది రాష్ట్రాలు గవర్నర్లు కీలకమైన చట్టాలపరంగా కేంద్రం చెప్పినట్లు వ్యవహరిస్తున్నారని ఎన్నికైన ప్రభుత్వాలు ఆరోపిస్తున్నాయి. గవర్నర్‌కు సంబంధించిన రాజ్యాంగ నిబంధనలను ఆయా పాలకపక్షాలుప్రశ్నిస్తున్న నేపథ్యంలో కేంద్రం నియమించిన గవర్నర్లపై ఈమూడు రాష్ట్రాల్లో ఆగ్రహం వెల్లువెత్తింది. కేరళ, తెలంగాణ, తమిళనాడు ప్రభుత్వాలు గవర్నర్ల మధ్య పలు అంశాలపై విమర్శలు, ప్రతి విమర్శలు కొనసాగుతున్నాయి. గవర్నర్లకు వ్యతిరేకంగా నిరసనలు ఆందోళనలకు సిద్ధం అవుతున్నారు. విశ్వవిద్యాలయాల్లో నియామకాలకు సంబంధించిన ఉమ్మడిబోర్డు బిల్లు పరంగా తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ కెసిఆర్ సర్కారు మధ్య యుద్ధమే నడుస్తోంది. తాజాగా తెలంగాణ గవర్నర్‌పై తమిళనాడులోని అధికార డిఎంకె స్పందించింది. తమ అధికార పత్రిక మురసోలిలో ఘాటు వ్యాఖ్యలుచేసింది. తెలంగాణ గవర్నర్ తమిళనాడులో రాజకీయాలుచేస్తున్నారు. అది ఆమెపనికూడా కాదు. ఆమె రాజీనామాచేసి తమిళనాడులో రాజకీయాలుచేసుకోవచ్చు. తమిళిసై సౌందరరాజన్ రాజకీయ ,చట్టపరమైన పరిమితులతో రాష్ట్రాల గౌరవానికి లోబడి పనిచేయాలని చురకలు వేసింది. రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరించినందుకు గవర్నర్ ఎర్‌ఎన్‌రవిని తొలగించాలనే డిమాండ్‌తో డిఎంకె ఈనెలారంభంలో చేసిన ప్రతిపాదనకు మద్దతివ్వాలనికోరుతూ భావ సారూప్యత ఉన్న ఎంపిలందరికీ లేఖ రాసింది. ఆతని చర్యలు వ్యాఖ్యలు గవర్నర్ పదవికి అనర్హుడిగా చేస్తున్నాయని, ఎంపిలందరూ తమ ప్రతిపాదనకు మద్దతుగా సంతకాలుచేయాలనికోరింది. తమిళనాడులో ప్రభుత్వం ఆమోదించిన 20కిపైగా బిల్లులు గవర్నర్ పెండింగ్‌లో ఉంచారన్నది ప్రభుత్వ వాదన. పీట్‌నుంచి మినహాయింపుకోరుతూ అసెంబ్లీలో రెండుసార్లు ఆమోదించిన బిల్లును రాష్ట్రపతికి పంపించకుండా గవర్నర్ తనవద్దే ఉంచుకున్నారని డిఎంకె ఆరోపిస్తోంది. మరోవైపు తెలంగాణ గవర్నర్ తమిళిసై కూడా రాష్ట్ర ప్రభుత్వంతో విభేదిస్తున్నారు. యుజిసి నిబంధనలప్రకారం 15 రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు ఉమ్మడి రిక్రూట్‌మెంట్ బోర్డుపై చర్చించేందుకు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఆమె పిలిపించారు. మూడేళ్లగా అనేకసార్లు గుర్తుచేసినా ఖాళీలు ఎందుకు భర్తీచేయలేదని మంత్రిని ప్రశ్నించారు. వర్సిటీల్లో టీచింగ్ నాన్‌టీచింగ్ పోస్టులు నేరుగాభర్తీకి అనుమతించే బిల్లును తెలంగాణ ప్రభుత్వం గవర్నర్‌కు పంపించింది. సంతకంచేసేందుకు ఆమె నిరాకరించడంతో తెలంగాణ వర్సిటీ విద్యార్థులు కూడా ఆగ్రహంతో ఉన్నారు. ఆమెను కేంద్రంచేతిలో కీలుబొమ్మగా చెప్పిన వర్సిటీ జెఎసి ఛలోరాజ్‌భవన్‌కు పిలుపునిచ్చారు. అయితే రాష్ట్రప్రభుత్వం కనీస ప్రోటోకాల్ పాటించడంలేదని గవర్నర్ సౌందరరాజన్ కూడా ఆర్పోఇంచారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలనుద్దేశించి ప్రసంగించేందుకు తనకు అనుమతి లేదన్నారు. గవర్నర్‌ప్రసంగంలేకుండానే బడ్జెట్ సమావేశాలు నిర్వహించారు. టిఆర్‌ఎస్‌నేత కౌశిక్‌రెడ్డిని గవర్నర్‌కోటాకింద ఎమ్మెల్సీ ఎంపికచేస్తూ కేబినెట్ పంపిన తీర్మానాన్ని తమిళిసై తిప్పి పంపించారని రాష్ట్రం ఎదురుదాడికి దిగింది. ఇక కేరళలో అయితే గవర్నర్ ఆరిఫ్ మహ్మద్‌ఖాన్, పినరయి విజయన్ ప్రభుత్వం మధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమంటోంది. రాష్ట్రప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసంచేస్తోందని విమర్శించారు. సిపిఎంనాయకులను తనపై దాడిచేసే దమ్ముంగా అంటూ సవాల్ విసిరారు. ఈనెల15న రాజ్‌భవన్ ముట్టడిస్తామని అధికారపక్షం పిలుపునిచ్చిన క్రమంలో గవర్నర్ వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఇదేసమయంలో రెండు ఛానళ్ల జర్నలిస్టులను వెళ్లిపోవాలని ఆదేశించారు. తనపై వ్యక్తిగతంగా ఆరెండు ఛానళ్లు ప్రరాసాలుచేస్తున్నాయని ఆరోపించిన ఖాన్ వారితో మాట్లాడేందుకు నిరాకరించారు. దీనితో గవర్నర్‌కు వ్యతిరేకంగా వర్కింగ్ జర్నలిస్టులు ఆందోళనకు పిలుపునిచ్చారు. తొమ్మిది యూనివర్సిటీల ఉపకులపతులు 24 గంటల్లోగా రాజీనామాచేయాలని అక్టోబరు 26న నోటీసులు జారీచేసి పెద్ద రచ్చలాంటి చర్చకు తెరతీసారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న లాటరీపైనా ఆరిఫ్ మహ్మద్‌ఖాన్ విమర్శలుచేసారు. ఈపరిణామాలతో కేరళ సర్కారు గవర్నర్‌మధ్య రోజురోజుకూ అంతరం పెరుగుతోంది. గవర్నర్‌పదవిని రద్దుచేయాలని అధికార సిపిఎం డిమాండ్‌చేసింది. గవర్నర్‌పదవికి సంబంధించిన రాజ్యాంగ నిబంధనలపై చర్చించేందుకు తమతో కలిసిరావాలని ఢిల్లీలో సమావేశం నిర్వహించేందుకపినరయి సర్కారుయోచిస్తోంది. కేబినెట్ పంపించిన బిల్లులను ఆమోదించేందుకు ఆయన నిరాకరించడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించే అంశం పరిశీలనచేస్తోంది. కేబినెట్ లేదా శాసనసభ నిర్ణయంపై గవర్నర్ అప్పిలేట్ అథారిటీగా ఉండబోరని కూడా పినరయి సర్కారు వాదిస్తోంది. అయితే గవర్నర్ నియామకం తొలగింపు రాష్ట్రపతి చేతులమీదుగానే జరుగుతుంది. రాష్ట్ర మంత్రివర్గం ఆమోదంకోసం పంపిన బిల్లులపై గవర్నర్ ఒక్కసారి మాత్రమే వెనక్కి పంపించే వీలుందని, మళ్లీ పంపితే వాటిని ఆమోదించాల్సిందేనని ప్రభుత్వాలు వాదిస్తున్నాయి. మొత్తంగాచూస్తే ఈమూడు రాష్ట్రాల్లో గవర్నర్ వర్సెస్ సర్కార్ మధ్య అంతర్యుద్ధమే జరుగుతున్నట్లు స్పష్టం అవుతోంది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 930, మృతులు2

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,61,516

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 930 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,61,516కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,16,492మంది కోలుకోగా 14,515మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారు.

# కొత్త డెడ్లీ వైరస్‌పై పాక్,చైనాల సంయుక్త పరిశోధనలు

## కొవిడ్‌ముప్పు మరువకముందే రెండుదేశాల మరో నిర్వాకం

**రావల్పిండి, నవంబరు 8:** చైనా పాకిస్థాన్‌లో సంయుక్తంగా మరో మారణహోం సృష్టించేందుకు సిద్ధం అవుతున్నాయా, మానవాళికి పెనుముప్పు తెచ్చే మరో వైరస్‌పై పరిశోధనలుచేస్తున్నారా అంటే అవుననే వినిపిస్తోంది. పాకిస్థాన్‌లోని రావల్పిండిలో అత్యంత భద్రత మధ్య ఒక ల్యాబ్‌లో ఇందుకు సంబంధించిన పరిశోధనలు జరుగుతున్నాయట. వూహాన్ ఇన్‌స్టిట్యూట్ అండ్ డెఫెన్స్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ ఆర్గనైజేషన్ నేతృత్వంలో 2020నుంచే ఈపరిశోధనలు జరుగుతున్నట్లు ప్రముఖ వార్తసంస్థ ఒకటి ప్రకటించింది. జియోపాలిటిక్ కథనాన్ని కోట్‌చేసి ఆ వార్తాసంస్థ ఈ కథనం ప్రచురించింది. జియోపాలిటిక్‌కథనాన్ని పాకిస్థాన్ ఖండించింది. రావల్పిండిలో ప్రత్యేక ప్రాజెక్టు నిర్వహిస్తున్నట్లు వచ్చిననివేదికలను కొట్టివేసింద.ఇ నివేదికలోప్రస్తావించిన పాకిస్థాన్ బయోసేఫ్టీలెవెల్3 ల్యాబ్‌గురించి ఎలాంటి రహస్యం లేదని పాకిస్థాన్ విదేశాంగశాఖ ప్రకటించింది. నివేదికలో పేర్కొన్న ల్యాబొరేటరీ రావల్పిండిలోని చక్లాల కంటోన్మెంట్‌లో ఉంది. ఇది అత్యంత కట్టుదిట్టమైన రక్షణ వలయం మధ్య ఉంది. ల్యాబ్‌చుట్టూ టూస్టార్ జనరల్ భద్రతాధికారులు ఉంటారని సదరు నివేదికలో పేర్కొన్నారు. కొవిడ్‌కంటే చాలా ఎక్కు వప్రాణహాని కలిగించేసామర్థ్యాలను కలిగి ఉన్న పాతోజెన్స్ అంటే వ్యాధికారక క్రిములను అభివృద్ధిచేయడంలోచైనా అత్యంత గోప్యంగా కృషిచేస్తోందని గతంలోకూడా పలు అంతర్జాతీయమీడియా కథనాలు వవచ్చాయి. కొవిడ్ వైరస్ ఇప్పటికే ప్రపంచంలోని పలుదేశాల్లో కల్లోలం సృష్టించినేపథ్యంలో ఈ వార్తలు మరింత భయాందోళనలను రేకెత్తించాయి. ఇక చైనాలో కరోనా వైరస్ మరోసారి విజృంభిస్తోంది. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు చైనా అధికారులు కఠినమైన ఆంక్షలు విధించారు. ఈక్రమంలోప్రపంచంలోని అతిపెద్ద ఐఫోన్ ఫ్యాక్టరీని లాక్‌చేసినట్లు తెలుస్తోంది. చైనాలో కరోనా ఆంక్షలకారణంగా జియాంఘ్జౌలోని ఐఫోన్14 ప్రొ అసెంబ్లీ ప్లాంట్ తీవ్రంగా దెబ్బతిన్నది. ఎగుమతులు ఆలశ్యం అవుతాయని ఆపిల్‌సంస్థప్రకటించింది.

# హిమాచల్‌లో కాంగ్రెస్‌కు భారీషాక్

## 26 మంది కీలకనేతలు బిజెపిలో చేరిక

**సిమ్లా, నవంబరు 8:** హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మరో నాలుగురోజుల్లోపోలింగ్ జరుగుతుందనగా సొంతపార్టీనాయకులే హస్తం పార్టీకి షాక్ ఇచ్చారు. కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గానికిచెందిన 26 మంది కీలక నేతలు కాంగ్రెస్‌ను వీడి బిజెపిలోకి చేరారు. హిమాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి ధరంపాల్‌ఠాకూర్‌ఖండ్‌తోపాటుపలువురునేతలు బిజెపిలోచేరారు. వీరందరికీ సీఎం జైరామ్‌ఠాకూర్ బిజెపి రాష్ట్ర ఎన్నికల ఇన్‌ఛార్జి సుధాన్‌సింగ్‌లు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సిమ్లాబిజెపి అభ్యర్థి సంజయ్‌సూద్‌తోపాటు మరికొంతమంది నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైరాంఠాకూర్ మాట్లాడుతూ హిమాచల్‌లో బిజెపి చారిత్రక విజయానికి అందరం కలిసి కట్టుగాపనిచేయాలన్నారు. 26 మంది నాయకులు కాంగ్రెస్‌కు కోలుకోలేని షాకిస్తే వారి చేరికతో బిజెపి బలపడింది. ఈనేతల సాయంతోనే బిజెపి మళ్లీ అధికారంలోకి రావాలని పావులు కదుపుతోంది. కాంగ్రెస్‌నేతల చేరికతో హిమాచల్‌లో కాషాయ జెండా ఎగురుతుందో లేదో చూడాలి. 68 అసెంబ్లీస్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. గతనెల 17వ తేదీ నోటిఫికేషన్ వెలువడింది. నామినేషన్ల దాఖలుకు అక్టోబరు 25చివరితేదీ. 27న నామినేషన్లుపరిశీలిస్తారు. ఉపసంహారణకు 19 చివరితేదీకాగా ఇపుడు 12వ తేదీపోలింగ్‌కు వస్తోంది. వచ్చేనెల 8న రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల కౌంటింగ్ జరుగుతుంది. ఈ ఎన్నికలను ఒకే విడతలో జరుపుతున్నట్లు కేంద్ర ఎన్నికలసంఘంకూడా ప్రకటించింది. మొత్తంస్థానాల్లో మెజార్టీసంఖ్య 35కాగా 2017లో రాష్ట్రంలోని 17 అసెంబ్లీ స్థానాలు ఎస్సీలకు, 3 అసెంబ్లీస్థానాలు ఎస్టీలకు రిజర్వుచేసారు. బిజెపికి 45, కాంగ్రెస్ 20, ఇతరులు మూడుస్థానాల్లో గెలిచారు. 1985నుంచి హిమాచల్‌లో వరుసగా ఏ పార్టీ గెలవలేదు.

# ప్రపంచదేశాల్లో 63.82 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 66.07 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు

**జెనీవా, నవంబరు 8:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మంగళవారం నాటికి మొత్తం 63.82 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.07 లక్షలమంది చనిపోయారు. మరో 35,664 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 61.79 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.36 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.52 కోట్లమందికికరోనాసోకి 190.47 లక్షలమంది చనిపోయారు. మరో 7691 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 22.89 కోట్లవరకూ ఉంటే మరో 43.08 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.81 కోట్లమందికికరోనాసోకి 15.55 లక్షలమందిచనిపోయారు. మరో 7754 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 11.36కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.38 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.49 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.91 లక్షలమందిచనిపోయారు. మరో 9176 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.80 కోట్లవరకూ ఉంటే మరో 54.57 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.45కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 13.33 లక్షలమంది చనిపోయారు. మరో 10,102 మందిపరిస్థితి మరింత ఆందోళనగా ఉంది. రికవరీలు 6.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,17,470 మంది పరిస్థితి సీరియస్‌గా ఉన్నట్లు తేలింది.

ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,946 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరరో 4.16లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే సతమతం అవుతున్నారు.

19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 21,754 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.25 కోట్లకుపైగా ఉంటేమరో 1.51 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నట్లుప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలు అందాయి.

# గుజరాత్ బిజెపి ప్రభుత్వంపై చిదంబరం ఫైర్

## తీగల వంతెన ప్రమాదంపై సీరియస్




**గాంధీనగర్, నవంబరు 8:** గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికల నగారామోగింది. ఈ నేపథ్యంలో అధికార బిజెపి, ప్రతిపక్ష పార్టీల నేతలు ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు గుర్పించుకుంటున్నారు. కాగా ఈ ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్ పార్టీ ప్లాన్స్ రచిస్తోంది. ఈ క్రమంలో బిజెపి ప్రభుత్వంపై కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇక చిదంబరం మంగళవారం మీడియాతో మాట్లాడుతూ, గుజరాత్ ప్రభుత్వాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నడపడం లేదని, ఢిల్లీ నుంచి నడుస్తోందని విమర్శించారు. ఇటీవల గుజరాత్‌లో కుప్పకూలిన మోర్బీ తీగల వంతెన ఘటన దారుణమైందన్నారు. ఈ ఘటన గుజరాత్‌కే తలవంపులు తెచ్చిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాగా ఈ ప్రమాదంపై బిజెపి ప్రభుత్వం తరపున ఇప్పటి వరకు ఎవరూ క్షమాపణ చెప్పలేదన్నారు. ఈ ప్రమాద ఘటనకు ఎవరూ బాధ్యత వహించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు కేంద్ర దర్యాప్తు సంస్థలపై కూడా చిదంబరం ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ఏజెన్సీలైన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి), సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) బిజెపి ఆదేశాల మేరకు పనిచేస్తున్నాయన్నారు.

# పర్యావరణ సదస్సును మధ్యలోనే వీడిన బ్రిటన్ ప్రధాని రిషి సునాక్




**లండన్, నవంబరు8:** ఈజిప్టు వేదికగా జరుగుతున్న వాతావరణ సదస్సు కాప్ 27 నుంచి బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ అర్థాంతరంగా వెళ్లిపోయారు. దీంతో ఏం జరిగిందా? అని అక్కడున్న సభ్యులంతా గందరగోళానికి గురయ్యారు. సమావేశ గది నుంచి రిషి హడావుడిగా బయటికెళుతున్న దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. యుకెకు చెందిన కార్బన్ బ్రీఫ్ అనే మీడియా వెబ్‌సైట్ డైరెక్టర్ లియో హికమన్ తన ట్విటర్ ఖాతాలో ఓ వీడియో షేర్ చేశారు. కాప్ 27 సదస్సులో భాగంగా అడవుల పరిరక్షణ భాగస్వామ్య కార్యక్రమాన్ని ప్రారంభిస్తుండగా రిషి సునాక్ మధ్యలోనే వెళ్లిపోయారు అని హికమన్ ట్వీట్ చేశారు. బ్రిటన్ ప్రధాని వేదికపై కూర్చుని ఉండగా ఆయన సిబ్బంది ఒకరు వచ్చి సునాక్ చెవిలో ఏదో చెప్పారు. దాని గురించి వారిద్దరూ ఏదో మాట్లాడుకున్నారు. అప్పటికి రిషి అలాగే కూర్చుని ఉన్నారు. కొద్దిసేపటికి మరో సిబ్బంది వచ్చి రిషిని అక్కడి నుంచి వెళ్లిపోదామని కోరారు అని హికమన్ మరో ట్వీట్‌లో రాసుకొచ్చారు. ఇది జరిగిన రెండు నిమిషాలకే రిషి వేదికపై నుంచి దిగి తన సిబ్బందితో కలిసి హడావుడిగా సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు. అయితే రిషి చెవిలో సిబ్బంది ఏం చెప్పారు? ఆయన అంత హడావుడిగా ఎందుకు వెళ్లిపోయారు అన్నది తెలియరాలేదు. బ్రిటన్ ప్రధాని అర్థాంతరంగా బయటకు వెళ్లడంతో అక్కడున్న వారంతా గందరగోళానికి గురయ్యారు. గత ఆదివారం కాప్ 27 సదస్సు ప్రారంభమైంది. ఈ సదస్సుకు తొలుత రిషి హాజరుకాకూడదని నిర్ణయించుకున్నారు. దీంతో ఆయనపై విమర్శలు వ్యక్తమవడంతో తన నిర్ణయాన్ని మార్చుకుని సమావేశాల్లో పాల్గొని పర్యావరణ మార్పులపై ప్రసంగించారు.



# కాశీలో ఘనంగా దేవ్ దీపావళి వేడుక

## చిత్రాలను ట్వీట్ చేసిన ప్రధాని మోడీ

**వారణాసి:** కాశీ మహాక్షేత్రంలో దేవ్ దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. త్రిపురాసురుడిపై మహాశివుడు విజయం సాధించడానికి గుర్తుగా పవిత్రమైన కార్తీక పౌర్ణమి రోజున ఈ వేడుకలు నిర్వహిస్తారు. దేవ్ దీపావళిని పురస్కరించుకొని కాశీ క్షేత్రాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులు గంగానది వద్ద 10 లక్షల ప్రమిదలు వెలిగించారు. ఇది ప్రపంచ రికార్డు.

# వడ్డీవ్యాపారుల ఆగడాల నియంత్రణకు పటిష్ట చట్టాలు అవసరం

## వినియోగదారుల వ్యవహారాల కమిటీ చైర్మన్ మందడి కృష్ణారెడ్డి




మంగళవారం జరిగిన సదస్సులో మాట్లాడుతున్న కృష్ణారెడ్డి, కృష్ణప్రసాద్ తదితరులు

**హైదరాబాద్, నవంబరు 8,ప్రభాతవార్త:** రుణగ్రహీతలపై ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు, ఫైనాన్స్ సంస్థలు చేస్తున్న ఆగడాలను అడ్డుకుని ప్రజలకు రక్షణ కల్పించేందుకు ప్రస్తుతం ఉన్న చట్టాలను కఠినంగా అమలు చేయడం తోపాటు మారుతున్న కాలానుగుణంగా మరింత పటిష్ట మైన ఆర్థిక చట్టాలను తీసుకురావాలని పలువురు వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనుమతి లేకుండా నడుపుతున్న వడ్డీ వ్యాపారులపై ప్రభుత్వ పర్యవేక్షణ లోపించడం వల్లే వారి వేధింపులు, దౌర్జన్యాలు అధికమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఇండియన్ నేషనలిస్ట్ మూమ్మెంట్-ఎల్డర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో వడ్డీ వ్యాపారుల ఆగడాలు' అంశంపై సదస్సును నిర్వహించారు. ఇండియన్ నేషనలిస్ట్ మూమ్మెంట్ అధ్యక్షులు డాక్టర్ మోటూరి కృష్ణప్రసాద్ అధ్యక్షత వహించగా భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల కమిటీ చైర్మన్ మందడి కృష్ణారెడ్డి, ఎల్డర్స్‌క్లబ్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ డాక్టర్ ఆవులప్ప, తెలంగాణ రాష్ట్ర సైబర్ క్రైమ్ ఏసిపి కెవిఎం ప్రసాద్, న్యాయవాది గౌరీశంకర్, సర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షులు ఆర్.శంకర్ తదితరులు హాజరై ప్రసంగించారు.

ఈసందర్భంగా మందడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ ఆర్థిక సంస్థల అరాచకాలను అరిక ట్టేందుకు పటిష్టమైన చట్టాలు లేకపోవడం, ఉన్నచట్టా లను పటిష్టంగా ఉన్న చట్టాలను పటిష్టంగా అమలు చేయకపోవడంవల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా అనేకమంది ప్రజలు బాధితులుగా మారిపోయి ఆత్మహత్యలు చేసుకుం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వడ్డీ వ్యాపారుల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదర్కొంటున్నారని చెప్పారు. ఎలాంటి రిజిస్ట్రేషన్, అనుమతులు లేకుండా అనేకప్రైవేట్ వడ్డీ వ్యాపారులు మార్కెట్‌లోకి ప్రవేశించి అధిక వడ్డీ వ్యాపారాన్ని చేస్తూ అప్పులు తీసుకునే వారిని వేధిస్తున్నా రన్నారు. అలాంటి అనుమతి లేనిసంస్థలు, వ్యక్తులు చేస్తున్న ఆరాచాలపై తమిళనాడు రాష్ట్రంలో మాదిరిగా ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలన్నారు. అలాగే పేదలు, మధ్యతరగతి వారికి వ్యాపారాలు, వ్యక్తిగత అవసరాల కోసం రుణాలు ఇచ్చేందుకు బంగ్లాదేశ్ తరహాలో అప్నా బ్యాంక్‌లాంటి బ్యాంకులను ఏర్పాటు చేయాలని కోరారు. డాక్టర్ ఆవులప్ప మాట్లాడుతూ ప్రైవేట్ ఆర్థిక సంస్థల నుంచి సమస్యలను ఎదర్కొంటున్న వారికి మనోధైర్యాన్ని కల్పించేందుకు, మధ్యవర్తిత్వం చేసేందుకు ఆర్బిట్రేషన్ కమిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏసిపి కెవిఎం ప్రసాద్ మాట్లాడుతూ ఆర్థికపరమైన అంశాలల్లో, రుణాలు తీసుకునే విషయంలో మొబైల్ ఫోన్లకు వస్తున్న సమాచారం, లింకుల పట్ల అప్రమతనతంగా ఉండాలని సూచించారు.

# ఉపాధ్యాయుల పదోన్నతులు, బదలీల షెడ్యూల్ జారీ చేయాలి

### 13 జిల్లాల్లో స్పౌజ్ కేసులను వెంటనే పరిష్కరించాలి

### మంత్రి సబితకు ఎస్‌టియు టిఎస్ వినతి

**హైదరాబాద్, నవంబరు8, ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు. బదలీలకు షెడ్యూల్‌ను జారీ చేయాలని ఎస్‌టీయూ టీఎస్ డిమాండ్ చేసింది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను జారీచేయాలని ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జి సదానందం గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎం పర్వత్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి బి.భుజంగరావు, హెడ్‌క్వార్టర్ సెక్రటరీ పోల్‌రెడ్డిలు మంగళ వారం విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం లోని ఉపాధ్యాయులు గత 7సంవత్సరాలుగా పదోన్నతులు, బదలీల కోసం ఎదురు చూస్తున్నారని, కాబట్టి రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదలీలకు సంబంధించిన్త షెడ్యూల్‌ను జారీచేయాలని మంత్రిని కోరారు. అలాగే 13 జిల్లాల్లో బ్యాన్ చేసిన స్పౌజ్ కేసులను ఎత్తివేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. వీటితోపాటు 317 జీవో మూలంగా నష్టపోయిన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# మాస్టర్ ఆఫ్ ఫిజియోథెరపీలో ప్రవేశాలకు 10న పరీక్ష

**హైదరాబాద్, నవంబరు8, ప్రభాతవార్త:** నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో మాస్టర్ ఆఫ్ ఫిజియోథెరపీలో ప్రవేశాల కోసం ఈ నెల 10న ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నట్టు డీన్ డాక్టర్ ఎన్ బీరప్ప మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 7నుంచి తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. నిమ్స్ అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్న వారికిమాత్రమే పరీక్షరాసే అవకాశం ఉంటుందన్నారు. హాల్ టికెట్లు లేని అభ్యర్థులను పరీక్షలకు అనుమతించబోమని ప్రకటనలో పేర్కొన్నారు.

# తక్షణమే ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులకు షెడ్యూల్ జారీ చేయాలి

### విద్యాశాఖ మంత్రికి ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి వినతి

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు. బదలీలకు తక్షణమే షెడ్యూల్‌ను జారీ చేయాలని ఎమ్మెల్సీ కూరరఘో త్తమ్‌రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావుతోపాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డితో కలిసి ఎమ్మెల్సీ మంగళవారం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిశారు. ఉపాధ్యా యులు గత 5 సంవత్సరాలుగా పదోన్నతుల మరియు సాధారణ బదలీలు లేక ఎంతో మనో వేదనకు గురవుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమేప్రమోషన్లు, బదలీల కోసం షెడ్యూల్‌ను విడుదల చేయాలని కోరా రు.ఇందుకు విద్యా మంత్రి సానుకూలంగా స్పందించారని పీఆర్‌టీయూ టీఎస్ నేతలు తెలిపారు. త్వరలోనే సీఎం కేసీఆర్‌తో మాట్లాడి ప్రమోషన్లు, బదలీలకు షెడ్యూల్ విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్టు శ్రీపాల్‌రెడ్డి, కమలాకర్ రావు తెలిపారు.

# గద్వాల బాధితులకు అండ రాష్ట్ర మహిళా కమిషన్ నిర్ణయం

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** గద్వాల జిల్లా ఘటన బాధితులకు అండగా ఉండేందుకు రాష్ట్ర మహిళా కమిషన్ నిర్ణయించింది. ఈ మేరకు దీనికి సంబంధించి కమిషన్ చైర్‌పర్సన్ వి సునీతాలక్ష్మారెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సంఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని పోలీసులకు సూచించారు. ప్రేమ పేరుతో మహిళలు, బాలికలను ట్రాప్ చేసి వారి నగ్న చిత్రాలను తీసి మానసికంగా. శారీరకంగా చిత్రహించలకు గురిచేస్తున్న సంఘటనలపై ఆగ్రహం వ్యక్తంచేశారు. గద్వాల్ సంఘటన బాధాకరమన్నారు. ఈ సంఘటనపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలన్నారు.

# విభజన సమస్యలపై 23న సమావేశం

### పూర్తిస్థాయిలో చర్చకు నిర్ణయం

### టిఎస్, ఎపిలకు కేంద్రం సమాచారం

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014 ననుసరించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న విభజన సమస్యలపై ఈ నెల 23వ తేదీన ఢిల్లీలో సమావేశం నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ సమావేశంలో రెండు రాష్ట్రాల మధ్య ఏర్పడిన విభజన సమస్యలపై పూర్తి స్థాయిలో చర్చించాలని భావిస్తోంది. ఈ మేరకు దీనికి సంబంధించి రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు కేంద్ర హోం శాఖ సమాచారాన్ని అందించింది. ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కార్యదర్శి అజయ్ భల్లా నేతృత్వంలో ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో ఉమ్మడి సమస్యలు, రాష్ట్రాల సమస్యలను వేర్వేరుగా చర్చించనుంది. రాజధాని నిర్మాణానికి నిధులు, విద్యుత్ పెండింగ్ నిధులు, ప్రభుత్వ రంగ సంస్థల విభజన సమస్యలు వంటి వివిధ అంశాలపై చర్చ జరగనుంది. ప్రధానంగా రెండు రాష్ట్రాలకు చెందిన అంశాల్లో బ్యాంకుల్లో ఉన్న నగదు, బ్యాలెన్స్ విభజన, క్యాష్ క్రెడిట్, ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్ల విభజన, షెడ్యూల్ 9, 10లోని సంస్థల విభజన, ఎపి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, సింగరేణి కాలరీస్, ఎపి హెవీ మెషినరీ ఇంజనీరింగ్ లిమిటెడ్ తదితర సంస్థలు, ఎపి సివిల్ సప్లైస్ కార్పొరేషన్, టిఎస్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌తో పాటు, చట్టంలో లేని ఇతర సంస్థల విభజన తదితర వాటిపై చర్చ జరగనుంది. అలాగే ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన విభజన చట్టం అంశాల్లో కొత్త రాజధాని ఏర్పాటుకు కేంద్ర సహకారం, విభజన చట్టం కింద పన్ను ప్రోత్సాహకాలు, వెనుకబడిన ఏడు జిల్లాలకు గ్రాంట్ మంజూరు, పన్ను మదింపులో జరిగిన పొరపాట్లు, వాటి సవరణ, నూతన విద్యా సంస్థల ఏర్పాటు, కొత్త రాజధానిలో రాపిడ్ రైల్వే కనెక్టివిటీని ఏర్పాటు చేయడం, రిసోర్స్ గ్యాప్ తదితర అంశాలు, తెలంగాణలో గిరిజన విశ్వవిద్యాలయం తదితర అంశాలు చర్చకు రానున్నాయి. కాగా రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్ని విభజన సమస్యల పరిష్కారం కోసం కేంద్రం ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అధికారులతో కేంద్రం ఇప్పటి వరకూ 26 సమావేశాలు జరిగాయి. ఈ ఏడాది నాలుగు దఫాలుగా సమావేశాలు జరగ్గా తాజాగా ఈ నెల 23వ తేదీన జరగనున్న సమావేశం నాల్గవది కానుంది.

# మునుగోడు విజయంలో కెటిఆర్ రాజకీయ చతురత అద్భుతం: కోలేటి దామోదర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్8:** మునుగోడు ఉప



ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాక ర్‌రెడ్డి విజయం సాధించడంలో క్రియాశీ లకంగా వ్యవహరించిన పార్టీ వర్కిగ్‌ప్రెసి డెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామా రావుకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ అభినందనలు తెలియజేశారు. ఉప ఎన్ని కలో టిఆర్ఎస్ పార్టీ విజయంలో కేటిఆర్ ప్రదర్శించిన రాజకీయ చతురత,అను సరించిన వ్యూహాలు, ప్రచారంలో ప్రతి కార్యకర్తను భాగస్వామి చేసిన తీరు అభినందనీయమని దామోదర్ ప్రశంసించారు. మంగళవారం ప్రగతి భవన్‌లో కెటిఆర్‌ను కలిసి పూల మొక్కను అందజేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలే టిఆర్ఎస్ విజయానికి శ్రీరామరక్షగా నిలిచాయని దామోదర్ అన్నారు. మునుగోడు నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటామని ఇచ్చినహామీ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుందని, దీంతో టిఆర్ఎస్‌కు పట్టం కట్టారని దామోదర్ మంత్రి కెటిఆర్‌తో ప్రస్తావించారు. పచారంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు రేయింబవళ్లు శ్రమించడం వల్లే టిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధ్యమైందని కెటిఆర్ అన్నారు.

# ప్రధాని మోడీ రాకను అడ్డుకుంటాం

## 12న మోడీ 'గో బ్యాక్' నిరసన: తెలంగాణ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 8 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి వస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాకనుఅడ్డుకుంటామని తెలంగాణ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు ప్రకటించాయి. సింగరేణి బొగ్గు బావుల అమ్మకం నిలిపివేయాలని, విద్యుత్తు సంస్కరణల చట్టం-2022ను వెంటనే ఉపసంహరించాలని నిరసిస్తూ కార్మిక సంఘాల కార్యాచరణ కార్యక్రమం మంగళవారం సాయంత్రం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో టిఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నేతలు వి.సీతారామయ్య, ఐఎన్‌టియుసి ఉపాధ్యక్షుడు ఎంబి. విజయ్‌కుమార్ యాదవ్, టిఆర్ఎస్‌కెవి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నారాయణ, ఏఐటియుసి నేతలు ఎస్. బాల్‌రాజ్, వివిఎస్.బోస్, సిఐటియు నేతలు భూపాల్, ఎం.వెంకటేశ్, జె.వెంకటేశ్, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రెబ్బరామారావు, ఐఎఫ్‌టియు నేతలు తదితరులు పాల్గొన్నారు. నవంబరు 12న ప్రధానమంత్రి మోదీ ఆర్ఎఫ్‌సిఎల్ రామగుండం ఫర్టిలైజర్స్‌ను జాతికి అంకితం చేసే కార్యక్రమానికి వస్తున్న సందర్భంగో మోదీ గో బ్యాక్' నిరసన కార్యక్రమానికి కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 'నేషనల్ మానిటైజేషన్' పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తోందని, సింగరేణి 4 బొగ్గుబావులను అమ్మకాలను పెడుతోందని, ఎన్‌టిపిసిలో ప్రైవేటీకరణ చర్యలను పాల్పడుతోందని, విద్యుత్తు సవరణ చట్టం-2022 బిల్లు ద్వారా రైతాంగానికి, పారిశ్రామిక రంగానికి, కోట్లాది ప్రజానీకానికి తీవ్రమైన భారాలు వేయనున్నదని, 4 లేబర్ కోడ్‌ల ద్వారా దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హరించేందుకు పూనుకోవడం దుర్మార్గమని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు, కార్మిక వర్గం, శ్రామిక ప్రజల హక్కులకు విఘాతం కలిగిస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలను ప్రతిఘటిస్తూ రాష్ట్రంలో సమ్మెలు, పోరాటాలు ఉధృతం చేసినా మోదీ సర్కార్ లెక్కచేయడం లేదని పేర్కొన్నారు. రాష్ట్ర విశాల ప్రయోజనాల కోసం తలపెట్టిన ఈ నిరసనలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, కార్మికులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సింగరేణి బొగ్గుబావుల ప్రైవేటీకరణకు కేంద్రం ప్రయత్నిస్తోందని, 4 బొగ్గుబావుల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సింగరేణి జేఏసీ, కార్మిక సంఘాలు 2015 నుంచి పోరాడుతున్నాయని, 15 బొగ్గుబావుల కొత్తగా తవ్వడానికి సింగరేణి యాజమాన్యానికి, రాష్ట్ర ప్రభుత్వానికి అనుమతించడం లేదని,



సమావేశంలో పాల్గొన్న టిఆర్ఎస్‌కెవి రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్, వివిఎస్.బోస్ తదితరులు

దేశంలో 240 బొగ్గు బావులలో 166 బొగ్గుబావులను సింగరేణి ఓపెన్‌కాస్ట్ మైన్స్‌ను ప్రైవేట్‌వారికి అప్పగిస్తోందని, కోల్ రంగాన్ని ధ్వంసం చేస్తూ అంబానీ, అధాని వంటి బహుళజాతి సంస్థలకు కట్టబెట్టడం దేశానికి తీవ్ర నష్టం అని తెలిపారు. 2022 విద్యుత్తు సవరణ చట్టం వల్ల ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలకు విద్యుత్తుత్పత్తి, పంపిణీ, సరఫరా సంస్థలను అప్పగిస్తోందని, ఈ బిల్లును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు 13 రాష్ట్రాలలో వ్యతిరేకిస్తున్నా కార్పొరేట్ సంస్థల లాభాల కోసమే మోదీ సర్కార్ మొగ్గుచూపుతోందని, ఎన్‌టిపిసి వాటాలు విక్రయిస్తోందని, రైల్వే, రక్షణ, జీవిత బీమా, రోడ్లు, మౌళిక సదుపాయాలు తదితర రంగాలను ప్రైవేటీకరిస్తూ ప్రభుత్వరంగాన్ని ధ్వంసం చేయడమే లక్ష్యంగా నిరంకుశంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను 'ఈజీ డూయింగ్ బిజినెస్' పేరుతో విదేశీ, స్వదేశీ పారిశ్రామికవేత్తలకు కార్మికవర్గ హక్కులను హరించడానికే మోదీ సర్కార్ పూనుకోవడం దారుణమన్నారు.

# హైదరాబాద్ శివార్లలో బాలికపై అత్యాచారం

### జిరాక్స్ కోసం వచ్చి కామాంధులకు చిక్కిన వైనం

### ఇద్దరు నిందితుల్లో ఒకరు మైనర్

**హైదరాబాద్ (సరూర్‌నగర్) నవంబర్ 8 ప్రభాత వార్త:** హైదరాబాద్ నగర శివార్లలో కామాంధుల బారిన పడ్డ ఓ బాలిక అత్యాచారానికి గురైంది. జిరాక్స్ కాపీల కోసం బయటకు వచ్చిన బాలిక తిరిగి వెళ్తుండగా కన్నేసిన ఓ యువకుడు ఇంటి వద్ద దిం పుతానని మాయమాటలు చెప్పి ఘోరానికి పాల్పడ్డారు. బాలికపై సదరు యువకునితో పాటు ఓ మైనర్ బాలుడు సైతం అత్యాచారానికి ఒడిగట్టడం గమనార్హం. బాలికను బైక్‌పై ఎక్కించుకున్న యువకుడు దారిలో పరిచయం ఉన్న మైనర్ బాలుడిని కూడా ఎక్కిం చుకొని ఆ తర్వాత వారిరువురూ అఘాయిత్యానికి పాల్పడ్డారు. అత్యాచారానికి నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల సముదాయం ఉన్న ప్రాంతాన్ని నిందితులు ఎంచుకోవడం గమనార్హం. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని లెనిన్‌నగర్ ప్రశాంత్‌నగర్ ఫేజ్-2 వీకర్ సెక్షన్ ప్రాంతానికి చెందిన 9వ తరగతి చదువుతున్న పదమూడేళ్ల బాలిక గత శనివారం సాయంత్రం ఏడున్నర గంటల సమయంలో జిరాక్స్ కాపీల కోసం బయటకు వచ్చింది. అయితే ఆ బాలిక తిరిగి వెళ్తున్న సమయంలో లెనిన్‌నగర్ డబుల్ బెడ్ రూం ఇళ్ల ప్రాంతానికి చెందిన రతన్ (22)అనే యువకుడు గమనించి తాను మీ ఇంటి వైపే వెళ్తున్నాననీ మభ్యపెట్టి బాలికను బైక్ ఎక్కించుకున్నాడు. ఆ తర్వాత అతను బాలిక ఇంటి వైపు వెళ్ళకుండా దారి మధ్యలో తెలిసిన ఓ మైనర్ బాలుడు (17)ను వాహనంపై ఎక్కించుకొని బడం గ్‌పేట్, బాలాపూర్‌ల వైపు దాదాపు గంట సేపు తిరిగాడు. ఆ తర్వాత లెనిన్‌నగర్‌లో నిర్మా ణంలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్దకు అందులో తీసుకెళ్ళి బాలికపై ఒకరి తర్వాత ఒకరు అత్యాచారానికి ఒడిగట్టారు. ఆ తర్వాత నిందితులు బాలికను కొద్ది దూరంలో వదిలి వెళ్ళిపోయారు.

ఇదిలా ఉంటే అంతకు ముందు జిరాక్స్ కోసం వెళ్ళిన బాలిక ఇంటికి తిరిగి రాకపో వడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు వెతికినా బాలిక కనిపించకపోవడంతో ఫిర్యాదు చేయడానికి మీర్‌పేట్ పిఎస్‌కు వెళ్ళారు. అంతలో బాలిక ఇంటికి వచ్చిందని సమాచారం అందడంతో వారు తిరిగి వెళ్ళిపోయారు. అయితే మరుసటి రోజు బాలి కను తల్లిదండ్రులు కనిపించకపోయిన విషయమై గట్టిగా అడగడంతో బాలిక జరిగిన విషయమంతా చెప్పింది. దీంతో ఆగ్రహించిన తల్లిదండ్రులు సంఘటనా ప్రాంతానికి వెళ్లి బాలిక చెప్పినట్లు ఆనవాళ్ళు ఉన్న నిందితుడిగా భావించడంతో పోగైన స్థానికులు అతడిని కొట్టి పోలీసులకు అప్పగించారు. ఆ తర్వాత విచారణ లో సదరు యువకునికి ఎలాంటి సంబంధం లేదని తేలడంతో పోలీసులు అతడిని విడిచి పెట్టా రు. అయితే బాలికపై అత్యాచారానికి పాల్పడింది రతన్ అనే యువకుడు, ఒక మైనర్ బాలుడు అని తేలింది. ఈ నేపథ్యంలో పోలీసులు వారిపై కేసు కిడ్నాప్, అత్యాచారం కేసులతో పాటు పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం నిందితులు ఇద్దరూ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కాగా నిందితుడు రతన్ పాత నేరస్తుడనీ దొంగతనాల కేసులు అతనిపై ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇన్స్‌పెక్టర్ మద్ది మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు జరుగుతున్నది.

# భవిష్యత్‌లోనూ కలిసే పనిచేస్తాం

### టీఆర్ఎస్‌ను గెలిపించిన వామపక్షాలకు ధన్యవాదాలు: మంత్రి జగదీష్‌రెడ్డి




**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మతోన్మాద బీజేపీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీలతో కలిసి భవిష్యత్‌లోనూ కలిసి పనిచేస్తామని విద్యుత్ శాఖ మంత్రి జి జగదీష్ రెడ్డి అన్నారు. మతతత్వ, అభివృద్ధి నిరోధక శక్తులను నిలువరించేందుకు ప్రగతిశీల శక్తులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే పద్ధతిలోనే భవిష్యత్‌లోనూ సీపీఐ, సీపీఐఎంతో కలిసి పనిచేస్తామన్నారు. సీపీఐ, సీపీఐఎం మద్దతుతో మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ విజయం సాధించిన నేపథ్యంలో మంత్రి జగదీష్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌తో కలిసి మంగళవారం సీపీఐ రాష్ట్ర నాయకులను ముగ్ధూమ్ భవన్‌లో, సీపీఐఎం నేతలను రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో కలిసి ధన్యావాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడులో టీఆర్ఎస్‌ను గెలిపించిన వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు ధన్యవాదాలు తెలిపారు. సీపీఐ, సీపీఐఎం నాయకులకు కృతజ్ఞతలు చెప్పడానికే వచ్చినట్టు మంత్రి తెలిపారు. బీజేపీ మళ్లీ గెలిస్తే ఈ దేశాన్ని మధ్యయుగాల నాటి పరిస్థితులకు తీసుకెళ్తుందని మండిపడ్డారు. బీజేపీని నిలువరించే శక్తి టీఆర్ఎస్‌కు, సీఎం కేసీఆర్‌కు ఉన్నందున సీపీఐ, సీపీఐఎం మద్దతిచ్చాయన్నారు. మునుగోడులో ఉప ఎన్నికను బీజేపీ కుట్రపూరితంగా తీసుకొచ్చిందన్నారు. ఎమ్మెల్యేలను కొనడం, ప్రభుత్వాలను పడగొట్టడం, అక్రమాలు, దుర్మార్గాలకు పాల్పడిందన్నారు. కేసీఆర్‌ను తెలంగాణకే పరిమితం చేయాలనీ, రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని కుట్ర చేసిందని విమర్శించారు. బీజేపీ నుంచి దేశానికి విముక్తి కల్పించాలని కోరారు. నిరంకుశ నిజాంకు వ్యతిరేకంగానే తెలంగాణలో కమ్యూనిస్టులు పోరాడారని.. ఇప్పుడున్న బీజేపీ లెక్కే కాదని, అయితే బీజేపీ ప్రమాదాన్ని ప్రతిఇంటికి తీసుకెళ్తామని సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. గవర్నర్ వ్యవస్థ సక్రమంగా పనిచేయడం లేదని విమర్శించారు. ఏడాది క్రితమే ప్రారంభమైన రామగుండం ఎరువులు పరిశ్రమను ఇప్పుడు మళ్లీ ప్రధాని మోడీ ప్రారంభించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ నెల 12న రామగుండంలో ప్రధాన మోడీ పర్యటన సందర్భంగా నిరసనలు వ్యక్తం చేయనున్నట్టు చెప్పారు. ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా.. వారిద్దరూ.. అంబానీ, అదానీల కోసం పనిచేస్తూ.. వారిద్దరూ.. వారిద్దరూ లాగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మునుగోడు ఉప ఎన్నికలో బీజేపీని ఓడించి తెలంగాణలో అక్కడే ముగింపు కార్డు వేశామని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో అయితే బీజేపీ వాసనే లేదన్నారు. రాజగోపాల్‌రెడ్డి లాంటి వాళ్ల ద్వారా బీజేపీ బలపడటానికి చూస్తోందని.. అందుకే ఆదిలోనే దానిని తుంచివేశామన్నారు.మునుగోడు ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ అస్త్ర సన్యాసం చేస్తానని రాజగోపాల్‌రెడ్డి చేసిన ప్రకటనను కూనంనేని గుర్తు చేశారు.

### పెంచిన ఇంజనీరింగ్ ఫీజులను ఉపసంహరించాలని

# 19న రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు

### పీడీఎస్‌యూ రాష్ట్ర మహాసభల్లో తీర్మానం

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పెంచిన ఇంజనీరింగ్ ఫీజులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేయాలని పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఈ నెల 17, 18న రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్‌ను, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డివిజన్, మండలస్థాయిల్లో ఆందోళన చేయాలని నిర్ణయించినట్టు నూతనంగా ఎన్నికైన పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు మామిడికాయల పరశురాం, ప్రధాన కార్యదర్శి ఇడంపాక విజయ్ కన్నా తెలిపారు. పీడీఎస్‌యూ రాష్ట్ర మహాసభల్లో పలు తీర్మానాలు చేసినట్టు వారు. ఇందుకు సంబంధించిన వివరాలను మంగళవారం హైదరాబాద్‌లో మీడయాకు తెలిపారు. నూతన జాతీయ విద్యా విధానం-2020ని రద్దు చేయాలని.. ప్రైవేటు, విదేశీ యూనివర్సిటీలను వ్యతిరేకించాలని తీర్మానాలు చేసినట్టు తెలిపారు. విద్యార్థినులు, మహిళలపై పెరుగుతున్న ప్రేమోన్మాద దాడులను వ్యతిరేకించాలని, బిల్కిస్ బానో నిందుతలను విడుదల చేయాలని.. ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబను విడుదల చేయాలని తీర్మానించారు. రేషనలైజేషన్ పేరుతో పాఠశాలల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్స్‌లో ఉంటున్న విద్యార్థులు చలికాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. వారికి తక్షనమే దుప్పట్లు పంపిణీ చేయాలన్నారు. యూనివర్సిటీల్లో సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సు విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం, మెస్ సౌకర్యం కల్పించాలని కోరుతూ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్‌కు మెమోరాండం ఇవ్వనున్నట్టు వారు తెలిపారు.

# ఎంసెట్ బైపీసీ విభాగంలో 8909 సీట్లు

### మొదటి ఫేజ్‌లో 98.301శాతం కేటాయింపు పూర్తి

### 77 కాలేజీల్లో 100శాతం సీట్ల కేటాయింపు, 13లోపు కాలేజీల్లో చేరాలి

### సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిత్తల్

**హైదరాబాద్, నవంబరు8, ప్రభాతవార్త:** ఎంసెట్ ఇంజనీరింగ్ బైపీసీ విభాగంలో మొదటి విడత సీట్ల కేటాయింపు పూర్తయింది. బీ ఫార్మసీ, ఫార్మా డీ, బైయో మెడికల్ ఇంజనీరింగ్, ఫార్మాసూటికల్ ఇంజనీరింగ్, బైయో టెక్నాలజీ కోర్సుల్లో మొదటి ఫేజ్‌లో సీట్ల కేటాయింపును మంగళవారం కేటాయించారు. రాష్ట్రవ్యాప్తంగా 9062 సీట్లు ఉండగా మొదటి ఫేజ్‌లో 8909 సీట్లను కేటాయించినట్టు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిత్తల్ తెలిపారు. రాష్ట్రంలో ఎంసెట్-2022 ద్వారా అర్హత సాధించిన వారు 71,166 మంది కాగా వారిలో 18,522 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. వారిలో 17,999 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. రాష్ట్రంలో కన్వీనర్ కోటాలో 9062 సీట్లు అందుబాటులో ఉండగా వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 8909 సీట్లను కేటాయించారు. మరో 153 సీట్లు ఖాళీగా ఉన్నాయి.బీ-ఫార్మసీలో 116 కాలేజీల్లో 7586 సీట్లు ఉండగా7433 సీట్లు (97.88శాతం) కేటాయించారు. ఇంకా 153 సీట్లు మిగిలిఉన్నాయి.

ఫార్మాడీలో 60 కాలేజీల్లో 1312 సీట్లు అందుబాటులో ఉండగా మొత్తం 1312 (100శాతం) సీట్లను కేటాయించారు. బయోమెడికల్ ఇంజనీరింగ్‌లో 1కాలేజీలో 10సీట్లు ఉండగా 10 సీట్లను కేటాయించారు. ఫార్మాసూటికల్ ఇంజనీరింగ్‌లో ప్రైవేటులో 2 కాలేజీల్లో 88 సీట్లు ఉండగా,88సీట్లను కేటాయించారు. బైయో టెక్నాలజీలో 2 ప్రైవేటు కాలేజీల్లో 66 సీట్లు ఉం డగా 66 సీట్లను కేటాయించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 9090మందికి సీట్ల కేటాయింపు చేయలేదు. ఈడబ్ల్యూఎస్ కోటాలో 617మందికి సీట్ల కేటాయింపు జరిగింది.

5యూనివర్సిటీ కాలేజీలతో పాటు, 72ప్రైవేటు కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు చేశారు. మొదటి ఫేజ్‌లో సీట్లు పొం దినవారు ఈనెల 13లోపు ట్యూషన్ ఫీజు చెల్లించి కాలేజీలో చేరడానికి సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలని నవీన్ మిత్తల్ సూచించారు.

# విద్యుత్ దొంగతనం కేసులో రూ.60 వేలు ఫైన్

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** విద్యుత్‌ను దొంగతనంగా వినియోగిస్తునన ఒక వ్యక్తికి కోర్టు 60 వేల రూపాయల జరిమానా విధించింది. వివరాల్లోకి వెళితే కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి గ్రామానికి చెందిన అబ్దుల్ మజీద్ అనే వ్యక్తి తన ఇంటికి బిగించిన కరెంటు మీటరును తిరగకుండా చేశారు. తదుపరి దొంగతనంగా విద్యుత్‌ను వినియోగిస్తున్నారు. దీనిపై 2019 మార్చి నెలలో ఖమ్మం విద్యుత్ విభాగానికి సంబంధించిన విజిలెన్స్ అధికారులు తనిఖీ చేయడంతో ఈ విద్యుత్ చౌర్యం జరుగుతున్నట్లు గుర్తించి కేసు నమోదు చేశారు. 2019 ఏప్రిల్ నెలలో అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. ఈ క్రమంలో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా, ఈ కేసును విచారించి నేరం రుజువు కావడంతో మొదటి అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి అతనికి 60 వేల రూపాయల చొప్పున జరిమానా విధించారు.

# అభివృద్ధి కేవలం మునుగోడు నియోజకవర్గానికేనా?

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, నవంబరు 8 ప్రభాతవార్త:** అభివృద్ధి పనులు అంటే కేవలం మునుగోడు నియోజకవర్గానికేనా? రాష్ట్రంలో ఇతర నియోజకవర్గాల అభివృద్ది సిఎం కెసిఆర్‌కు పట్టదా? అంటూ టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ ప్రశ్నించారు. మునుగోడులో ఎన్నికల హామీలు వెంటనే అమలుకు పెట్టాలని, అమలు చేయడానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించి, ప్రణాళిక సిద్ధం చేయాలని, ఆర్థిక శాఖ నుంచి వెంటనే నిధులు మంజూరు చేస్తుందని మునుగోడు నియోజకవర్గ టిఆర్‌ఎస్ నాయకుల సమావేశంలో ప్రకటించారన్నారు. సిఎం కెసిఆర్‌కు రాష్ట్రంలోని ఇతర అసెంబ్లీ నియోజకవర్గాలలో కూడా ప్రజా సమస్యలు ఉన్నాయని తెలియదా? ఆ నియోజకవర్గ ప్రజల సమస్యలు తీర్చాల్సిన బాధ్యత సిఎం కెసిఆర్‌ది కాదా అంటూ ప్రశ్నించారు. గతంలో ఇచ్చిన హామీలు మరిచారా? వాటిని అమలు చేసే బాధ్యత లేదా? అన్నారు. గతంలో తమను గెలిపించిన నియోజకవర్గాల అభివృద్ది జరగాలంటే ఆయా నియోజకవర్గాల్లో తిరిగి ఉప ఎన్నికలు రావాలా అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సమాంతరంగా అభివృద్ధి చేయాల్సిన సిఎం, ఉప ఎన్నికల్లో గెలిపిస్తే అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామనే ధోరణితో ఇతర నియోజక వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో మునుగోడును దత్తత తీసుకుంటామని చెప్పిన మంత్రి కెటిఆర్ తన సొంత డబ్బులతో అభివృద్ధి చేసి చూపించాలన్నారు. కానీ మొత్తం రాష్ట్రానికి చెందిన ఖజానాను ఖాళీ చేసి మునుగోడుపై పెట్టి రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేయవద్దన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకే రాహుల్ యాత్ర

## మాజీ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, నవంబరు 8 ప్రభాతవార్త:** దేశ ప్రజల స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు రాహుల్‌గాంధీ భారత్ జోడోన యాత్ర చేపట్టారని మాజీ ఎంపి మల్లు రవి అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్రను తెలంగాణ సమాజం విజయవంతం చేసినందుకు కాంగ్రెస్ పార్టీ తరుపున కృతజ్ఞతులు తెలిపారు. దేశంలతో ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా రాజ్యాంగ బద్ద పాలన సాగడం లేదన్నారు. తెలంగాణలో పాదయాత్ర సాగుతున్న సమయంలో రైతులు, చేనేత, కళాకారులు, మేధావులు, సామిజిక వేత్తలు ఇలా అన్ని వర్గాల వారితో రాహుల్‌మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారన్నారు. తెలంగాణ ప్రజలు అత్యంత చైతన్య వంతులు, పోరాట పటిమకలవారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏకతాటిపైకి వచ్చి జోడో యాత్రను సఫలీకృతం చేశారన్నారు. ప్రజలకు అన్యాయం జరిగితే పోరాటం చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. అధికారంతో సంబంధం లేకుండా సర్కార్‌తో ప్రజల పక్షాన కొట్లాడుతున్నామన్నారు. బిజెపి, టిఆర్‌ఎస్ విధానాలను వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఎదిరించి పోరాడుతున్నదన్నారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. దేశ ప్రజల కోల్పోయిన స్వేచ్ఛ, ప్రజాస్వామ్యాన్ని మళ్లీ తిరిగి తెచ్చేందుకు ఈ జోడో యాత్ర అన్నారు. పార్టీ వ్యక్తిగా కాకుండా భారత జాతీయ నాయకునిగా రాహుల్ ఈ సుదీర్ఘ పాదయాత్రకు శ్రీకారం చుట్టారన్నారు. మునుగోడులో 3వ స్థానంలో ఉన్నంత మాత్రన పార్టీపనైపోయిందనుకుంటే పొరపాటు అన్నారు. అక్కడ ప్రజాస్వామ్యయుత ఎన్నికలు జరిగాయా? లేదా అన్నది అక్కడ ప్రజలను అడిగితే తెలుసుకుందన్నారు. నూటికి నూరు పాళ్లు అప్రజాస్వామిక ఎన్నికలు జరగలేదన్నారు. టిఆర్‌ఎస్, బిజెపి కలిసి డబ్బుతో మాయ చేశారన్నారు. ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రజల తరుపున న్యాయం కోసం పోరాటం చేసిందన్నారు.

# భారత్ జోడో యాత్ర ఘన విజయం

## టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, నవంబరు 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ పాదయాత్రకు తెలంగాణ సమాజం హృదయ పూర్వకంగా స్వాగతం పలికారు. ఈమేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 15రోజుల యాత్ర విజయవంతంలో ప్రతికార్యకర్త, నాయకుడి శ్రమ ఉందన్నారు. జోడో యాత్ర విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి దన్యవాదాలు తెలిపారు. ఏఐఇసిఇంచార్జ్ మణికం ఠాగూర్, ఏఐసిసి కార్యదర్శుల పర్యవేక్షణలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సిఎల్ నేత భట్టి విక్రమార్క, ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, నాయకులు బాగా పనిచేశారన్నారు. 16జోడో కమిటీలు అప్పగించిన బాధ్యతలను అద్భుతంగా నిర్వహించారన్నారు. 15రోజులపాటు 19అసెంబ్లీ, ఏడు పార్లమెంట్ నియోజకవర్గాలలో 375 కిలోమీటర్ల పాదయాత్ర ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా సాగిందన్నారు. వందలాది ప్రజాస్వామిక సంఘాలు, స్వచ్ఛంద సంఘాలు, రైతు సంఘాలు, మేధావులు, రైతులు,యువకులు, మహిళలు, విద్యార్థులు, కుల,మత సంఘాలు ఇలా అనేక సంఘాల ప్రతిని ధులు రాహుల్‌గాంధీకి మద్దతు పలికడం హర్షణీయంఅన్నారు. సిఆర్‌పిఎఫ్ భద్రతఉన్న దృశ్య కొంత మందికి కలిసే అవకాశం రాలేదన్నారు. జోడోయాత్ర లో తెలంగాణప్రజలు స్వచ్ఛందంగా పాలుపంచుకుని యాత్ర లక్ష్యాన్ని నెరవేర్చారన్నారు.

# చెన్నై నుంచి మైసూర్‌కు ఆరున్నర గంటల్లో చేరిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు



**చెన్నై:** దక్షిణ భారత దేశంలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు చెన్నై.. బెంగళూర్..మైసూర్ మార్గంలో పరుగులు తీయనుంది. ఈ క్రమంలో ట్రయ ల్ రన్ నిర్వహించగా, నిర్ణీత సమయంకన్నా 16 నిమిషాల ముందే చేరుకుంది. ఈ ట్రయల్ రన్‌లో సౌత్ వెస్ట్రన్ రైల్వే అధికారులు, సదరన్ రైల్వే అధికారులు రైలులో ప్రయాణించారు. వందేభారత్ రైలు చెన్నైలో ఉదయం 5..50కి బయలుదేరి కెఎస్‌ఆర్ బెంగళూర్ రైల్వే స్టేషన్‌కు 10..21కి చేరుకున్నది. షెడ్యూల్ ప్రకారం బెంగళూర్‌కు 10..25కు చేరుకోవాలి. ఆ తర్వాత మైసూర్‌కు మధ్యాహ్నం 12 గంటల 14నిమిషాలకు చేరుకుంది. షెడ్యూల్ ప్రకారం 12..30కి చేరుకోవాలి. మొత్తమ్మీద చెన్నై నుంచి బెంగళూర్ మీదుగా మైసూర్‌కు 6 గంటల 24 నిమిషాల్లో చేరుకుంది. మొత్తం 504 కిలోమీటర్లు ప్రయాణించిన ఈ వందేభారత్ రైలు మధ్యలో కాట్పాడి, కెఎస్‌ఆర్ బెంగళూర్ స్టేషన్లలో ఆగింది. ఈ రైలును ప్రధాని మోడీ శుక్రవారం బెంగళూర్‌లో ప్రారంభించనున్నారు.

# 15న చాలా పెద్ద ప్రకటన చేస్తా : అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్



**వాషింగ్టన్ :** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మూడోసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది. అమెరికాలో జరుగుతున్న మధ్యంతర ఎన్నికల ప్రచారం కోసం ఒహైయోలో పర్యటిస్తున్న ట్రంప్ తాను నవంబర్ 15న ఫ్లోరిడాలో చాలా పెద్ద ప్రకటన చేయబోతున్నానని తెలిపారు. ఆ ప్రకటన అధ్యక్ష ఎన్నికల్లో పోటీ పడే విషయమే అయి ఉంటుందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. మరోసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నట్లు పలు సందర్భాల్లో ట్రంప్ చేసిన వ్యాఖ్యలబట్టి అర్థమవుతోంది. ప్రకటన అనంతరం ప్రచారాన్ని ముమ్మరం చేయనున్నట్లు భావిస్తున్నారు. 2016లో రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ చేసిన ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. రెండోసారి 2020లో పోటీ పడి..డెమోక్రటిక్ అభ్యర్థి జోబైడెన్ చేతిలో ఓడిపోయారు. ఇటీవల అంతర్జాతీయ రాజకీయాలపై ఏదోఒక వ్యాఖ్య చేస్తూ ట్రంప్ తన ఉనికిని చాటుకుంటున్నారు.

# వర్సిటీ బిల్లుపై సమాచారం ఇచ్చాం: రాజ్ భవన్



నాకు ఎలాంటి లేఖ రాలేదు: మంత్రి సబిత

మరింత ముదిరిన వివాదం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్8:** పెండింగ్ బిల్లులపై వివాదం ముదురుతోంది. యూనివర్సిటీ బిల్లు విషయంలో తనకు గవర్నర్ నుంచి ఎలాంటి లేఖ రాలేదన్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి వ్యాఖ్యలపై రాజ్‌భవన్ వర్గాలు స్పందించాయి. గవర్నర్ నుంచి లేఖ రాలేదనడం సరికాదని, యూనివర్సిటీల బిల్లు వ్యవహారంపై మెసెంజర్ ద్వారా సోమవారం సమాచారం ఇచ్చామని రాజ్‌భవన్ వర్గాలు పేర్కొన్నాయి. తెలంగాణ యూనివర్సిటీ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లు-2022 విషయంలో పలు సందేహాలు ఉన్నాయని,దీనిపై రాజ్‌భవన్‌కు వచ్చి తనతో చర్చించాలని విద్యాశాఖ మంత్రికి సోమవారం గవర్నర్ లేఖ రాశారు. వర్సిటీల్లో పోస్టుల భర్తీకి ఇప్పుడు విధానంలో ఇబ్బందులేమిటని...కొత్త విధానంలో న్యాయపరమైన చిక్కులు వస్తే ఎలాగని ప్రశ్నించారు. కొంతకాలం నుంచి రాజ్‌భవన్,ప్రగతి భవన్ మధ్య విభేదాలు కొనసాగుతున్న నేపథ్యంలో గవర్నర్ తమిళిసై లేఖలు చర్చనీయాంశంగా మారాయి. యూనివర్సిటీల బిల్లుకు సంబంధించి విద్యామంత్రికి రాసిన లేఖలో గవర్నర్ పలు సందేహాలు లేవనెత్తారు. అయితే, గవర్నర్ కార్యాలయం నుంచి ఎలాంటి సమాచారం రాలేదని, లేఖ అందిన వెంటనే స్పందించేందుకు సిద్దంగా ఉన్నామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. గవర్నర్ కార్యాలయం ప్రజలను తప్పదోవ పట్టించే చర్యలు మానుకోవాలని మంత్రి సూచించారు. కాగా, ప్రగతి భవన్, రాజ్‌భవన్ మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయి. పరస్పరం బహిరంగ ఆరోపణలు,విమర్శలు వినవస్తున్నాయి. ఇప్పడీ విభేదాలు ముదిరినట్టుగా కనిపిస్తున్నాయని రాజకీయ వర్గాలు అంటున్నాయి. గతంలో నామినేటెడ్ ఎమ్మెల్సీగా పాడి కౌశిక్‌రెడ్డి పేరును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించగా, గవర్నర్ ఆమోదించకుండా పెండింగ్‌లో పెట్టడంతో విభేదాలు బయటపడ్డాయి. సమ్మక్క-సారక్క జాతరకు వెళ్లేందుకు గవర్నర్ హెలికాప్టర్ కోరగా, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం వివాదంగా మారింది. అదీగాక గణతంత్ర వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేయనీయకుండా రాష్ట్ర ప్రభుత్వం తనను రాజ్‌భవన్‌కే పరిమితం చేసి సాదాసీదాగా నిర్వహించడం పట్ల గవర్నర్ బహిరంగంగానే విమర్శలు చేశారు.

**యూనివర్సిటీ బిల్లుపై మోదీ సమాధానం చెప్పాలి: విద్యార్థుల జేఏసీ :** ప్రధాని పర్యటనపై తెలంగాణ యూనివర్సిటీల విద్యార్థుల జేఏసీ భగ్గుమంటోంది. మోదీ రామగుండం వస్తే అగ్నిగుండమేనని విద్యార్థి జేఏసీ నేతలు హెచ్చరించారు. యూనివర్సిటీ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు అంశంలో అసెంబ్లీలో ఆమోదించిన బిల్లుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలపకపోవడంపై విద్యార్థి జేఏసీ కొన్ని రోజులుగా ఆందోళనలు చేపడుతోంది. కేంద్రం తెలంగాణ అభివృద్దిని అడ్డుకుంటోందని,మోదీ తెలంగాణ వస్తే తాము అడ్డుకుంటామని జేఏసీ నేతలు పేర్కొన్నారు. ఇప్పటికే ప్రారంభమైన పరిశ్రమను మళ్లీ ప్రారంభించడం ఏంటని ప్రశ్నించారు. ఇదంతా తెలంగాణ ప్రజలను మభ్య పెట్టడానికేనని విమర్శించారు.

# నిజాం కాలేజీ విద్యార్థినుల సమస్య పరిష్కరించండి

## మంత్రి సబితా ఇంద్రారెడ్డికి మంత్రి కెటిఆర్ ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్8:** నిజాం కాలేజీ విద్యార్థినుల ఆందోళనలపై పరిశ్రమలు, ఐటీ,మున్సిపల్ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పందించారు. ఈ సమస్య పరిష్కరించేలా చూడాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి సూచించారు. గత కొన్నిరోజులుగా నిజాం కాలేజీలో విద్యార్థులు ఆందోళన చేస్తుండగా, ఇటీవల తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. కాలేజీ ఆవరణలో కొత్తగా నిర్మించిన మహిళా హాస్టల్‌ను అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు రోడెక్కారు. వసతి గృహం కేటాయింపుపై ట్విటర్ వేదికగా కెటిఆర్ స్పందించారు. సమస్య పరిష్కరించేలా చూడాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కోరారు. సమస్యకు ముగింపు పలకాలని నిజాంకాలేజీ ప్రిన్సిపల్‌కు కెటిఆర్ సూచించారు. నిజాంకాలేజీలోనూతనంగా నిర్మించిన మహిళా హాస్టల్‌ను అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థినులు ప్రిన్సిపాల్‌తో వాగ్వాదానికి దిగారు. దూర ప్రాంతాల నుంచి వచ్చి చదవుతున్న విద్యార్థినులకు హాస్టల్ సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఐదురోజులు సమయంఇవ్వాలన్న చెప్పిన ప్రిన్సిపాల్ దొంగచాటుగా పీజీ విద్యార్థి నులకు కేటాయించారని విద్యార్థులు ఆరోపి స్తున్నారు. తమకు స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఆందోళన కొనసాగిస్తామని ప్రిన్సిపాల్ కార్యాలయంలో బైఠాయించి ఆయనకు వ్యతిరే కంగా నినాదాలు చేశారు.పోలీసులు అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.తమకు హాస్టల్ వసతి కేటాయించే వరకుఆందోళన కొనసాగిస్తామని అక్రమ అరెస్ట్‌లకు భయపడమని విద్యార్థులు స్పష్టం చేశారు.

# రాజాసింగ్ కేసు నేటికి వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్8:** ఎమ్మెల్యే రాజాసింగ్ కేసును తెలంగాణ హైకోర్టు బుధవారం నాటికి వాయిదా వేసింది. పోలీసులు పీడీ యాక్టు నమోదు చేయడాన్ని వ్యతిరేకిస్తూ రాజాసింగ్ సతీమణి ఉషా భాయి హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు.దీనిపై ప్రభుత్వం తరఫున ఇప్పటికే అడ్వకేట్ జనరల్ కౌంటరు దాఖలు చేశారు. ప్రభుత్వం దాఖలు చేసిన కౌంటర్‌ను వ్యతిరేకిస్తూ రాజాసింగ్ తరఫు న్యాయవాది రవిచందర్ వాదనలు వినిపించారు. పీడీ యాక్ట్ కింద నమోదైన కేసులను కొట్టివేస్తూ గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రవిచందర్ ప్రస్తావించారు. రాజాసింగ్ ఏ మతాన్నీ కించపరచలేదని,ఏ మతాన్ని టార్గెట్ చేయలేదని వివరించారు. కేవలం బాల్య వివాహం అనే ఒక నాటకాన్ని మాత్రమే ప్రజెంట్ చేశారని చెప్పారు. మహమ్మద్ ప్రవక్త అనే పదాన్ని ఎక్కడ కూడా రాజాసింగ్ ప్రస్తావించేదని స్పష్టం చేశారు. రాజకీయ కక్షతోనే రాజాసింగ్‌పై పీడీ యాక్ట్ నమోదు చేశారని చెప్పారు. నాంపల్లి కోర్టు రిమాండ్ చెల్లదని రిజెక్ట్ చేసిందని, అందుకే పీడీ యాక్ట్‌ను పోలీసులు నమోదు చేశారని రవిచందర్ కోర్టుకు తెలిపారు. కాగా, రాజాసింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ సమాజంలో రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్నారని అడ్వొకేట్ జనరల్ ప్రసాద్ వాదించారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు విచారణను బుధవారం నాటికి వాయిదా వేసింది. కాగా, రాజాసింగ్ జైలు నుంచి బయటకు వస్తే లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తే అవకాశం ఉందని అడ్వొకేట్ జనరల్ బిఎస్ ప్రసాద్ హైకోర్టుకు తెలిపారు. ఎమ్మెల్యే రాజాసింగ్‌పై పీడీ యాక్ట్ విధించడంపై హైకోర్టులో వాదనలు సుదీర్ఘంగా కొనసాగాయి. రాజాసింగ్ ఓ వర్గాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేశాడని,ఎమ్మెల్యే రాజాసింగ్‌పై ఇప్పటికే 101 కేసులు ఉన్నాయని,అందులో 18 కేసులు మత విద్వేషాలు రెచ్చగొట్టేలా చేసిన వ్యాఖ్యలకు సంబంధించి ఉన్నాయని కోర్టుకు వివరించారు.

ఈ సమయంలో రాజాసింగ్ బయ టికి వస్తే లా ఆర్డర్ సమస్య తలెత్తుందుని పేర్కొ న్నారు, గతంలో రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలతో హైదరాబాద్‌లో ఓ వర్గం వారు నిరసనలు తెలియజేశారని ఏజీ హైకోర్టుకు గుర్తు చేశారు. ఎమ్మెల్యే రాజాసింగ్ పై పీడీ యాక్ట్ పెట్టడం సరైనదేనని బిఎస్ ప్రసాద్ వాదించారు.

# ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, అనుచరులపై ఐటి దాడులు

## రెండుకోట్ల నగదు, రూ.100 కోట్ల విలువైన అక్రమ లావాదేవీలు గుర్తింపు

**న్యూఢిల్లీ, నవంబరు 8:** ఆదాయపు పన్నుశాఖ అధికారులు నిర్వహించిన ఆకస్మిక దాడులు సోదాల్లో వందకోట్ల రూపాయల విలువైన లెక్కలు తేలని లావాదేవీలుజరిగినట్లు గుర్తించింది. జార్ఖండ్ లోని ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై నిర్వహించిన దాడులు, సోదాల్లో ఈ గుట్టుబయటపడింది. తాజాగా వీరివద్దనుంచి రెండుకోట్ల నగదును కూడా స్వాధీనంచేసుకున్నారు. సిబిడిటి ఇందుకు సంబం ధించి సమగ్ర ప్రకటన విడుదలచేసింది. మంగళవారం సుమారు 50 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. రాంచి, గోడ్డా, బెర్మో, దుంకా, జంషెడ్‌పూర్, ఛాయిబాసా ప్రాంతాలను, బీహార్‌లోని పాట్నా, హర్యానాలోని గురుగ్రామ్, పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కత్తాల్లో నిర్వహించిన సోదాల్లో పలు కీలక మైన ఆధారాలను సేకరించారు. ఈనెల 4వ తేదీనుంచి ఈ దాడులు సోదాలు కొనసాగాయి. ఎమ్మెల్యేల్లో ఒకరు కుమార్ జైమంగళ్ అలియాస్ అనూప్‌సింగ్, ప్రదీప్ యాదవ్‌లుగా వెల్లడి అయింది. బెర్మోస్థానం ఎమ్మె ల్యేగా జైమంగళ్ ఎన్నికయ్యారు. రాంచిలో తన నివాసంలో మాట్లాడుతూ దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తామని వెల్లడించారు. జెవిఎంపినుంచి చీలికతో కాంగ్రెస్‌లోచేరిన యాదవ్ పోరియాహాత్ అసెంబ్లీస్థానంనుంచి గెలుపొందారు. జార్ఖండ్‌లోని హేమంత్‌సోరెన్‌ప్రభుత్వంలో కాంగ్రెస్ మిత్రపక్షంగా కొనసాగుతోంది. బొగ్గు వాణిజ్యం వర్తకం రవాణా, సివిల్‌కాంట్రాక్టుల కేటాయింపు, ముడి ఇనుము వెలికితీత, దుక్క ఇనుము తయారీల్లో పలు అవకతవకలు జరిగినట్లు వెల్ల డించారు. ఇద్దరు ఎమ్మెల్యేలతోపాటు వారి అనుయాయుల ఇళ్లపైనా నిఘా పెంచారు. దాడులు సోదాల్లో అనేక కీలకమైన ఆధారాలు పత్రాలతో పాటు డిజిటల్ సాక్ష్యాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పన్ను ఎగవేత లకు సంబంధించి, ఖర్చులను భారీగాపెంచి రాబడులు తగ్గినట్లు చూపించడం, నగదురూపంలో రుణాలు చెల్లింపులు, నగదు రసీదులు, ఉత్పత్తిని తగ్గించి చూపించడం వంటి అనేక లోపాలున్నట్లు సిబిడిటి వెల్లడించింది. అక్రమ సంపాదన మొత్తం స్థిరాస్థుల కొనుగోలుకు బదలాయించినట్లు ఐటిశాఖ వెల్లడించింది. సివిల్‌కాంట్రాక్టులు నిర్వహించే గ్రూపులు సరైన రికార్డులు కూడా నిర్వహించలేదని ఐటి శాఖ దాడుల్లో తేలింది. లెక్కల్లోకిరాని భారీ ముడి ఇనుము నిల్వలు కూడా గుర్తించారు. అయితే వీటి విలువలను ఇంకా మదింపుచేయాల్సి ఉందని సిబిడిటి తన ప్రకటనలో వివరించింది. జైమంగళ్ గత ఆగస్టునెలలోనే ముగ్గురు తన పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు సోరెన్‌ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలుచేస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదుచేసాడు. వారిలో ఇర్ఫాన్ అన్సారి, రాజేశ్ కచ్చప్, నమన్ బిక్సల్‌ఖకొంగరిలపై ఫిర్యాదులుచేసాడు.

# 50వ సిజెఐగా నేడు చంద్రచూడ్ బాధ్యతల స్వీకారం



**న్యూఢిల్లీ, నవంబరు 8:** సుప్రీంకోర్టు 50వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ డా.వైవి చంద్రచూడ్ నేడు బాధ్యతలు స్వీకరిం చనున్నారు. ఇప్పటివరకూ ప్రధానన్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ యుయు లలిత్ ఒకరోజు ముందే పదవీ విరమణచేసారు. ఆయన స్థానంలో జస్టిస్ చంద్రచూడ్‌ను ప్రస్తుత చీఫ్ జస్టిస్ లలిల్ సిఫారసు చేసిన సంగతి తెలిసిందే. 49వ న్యాయమూర్తిగా జస్టిస్ లలిత్ అనితరసాధ్యమైన సేవలందించారని, న్యాయాన్ని మరింతగా ప్రజలకు చేరువ చేసేందుకు కృషిచేసారని చంద్రచూడ్ ఆయన వీడ్కోలుసభలో పేర్కొ న్నారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన లలిత్ వీడ్కోలు సభలో చంద్రచూడ్ కూడా పాల్గొన్నారు. రాజ్యాంగపరమైన అంశాలకు ప్రాధా న్యతిచ్చారని, కేసుల పెండింగ్ స్థితిని తగ్గించాలనే కోరుకున్నారన్నారు. అంతే కాకుండా బ్రిటిష్‌కాలంనాటి న్యాయవ్యవస్థ తీరును మార్చేందుకు కృషిచేసా రన్నారు. ఆనాటి సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వైవిచంద్రచూడ్ తనయుడైన డివై చంద్రచూడ్ 2016 మే 13వ తేదీనే సేఉప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. చీఫ్‌జస్టిస్‌గా ప్రమాణస్వీకారంచేయన్ను చంద్రచూడ్ రెండేళ్ల సర్వీస్‌కాలం ఉంది. 2024 నవంబరు పదవ తేదీ ఆయన పదవీవిరమణ చేస్తారు. జస్టిస్‌చంద్రచూడ్‌ను ప్రధాన న్యాయమూర్తిగా సిఫా రసుచేస్తూ అందిన ప్రతిపాదనలకు రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆమోద ముద్ర వేసారు. అలాగే కేంద్రన్యాయశాఖ ఈమేరకు నోటిఫికేషన్‌కూడా జారీచేసింది.

# భారత్ జోడో యాత్రలో విషాదం

## యాత్రలోనే కుప్పకూలిన సేవాదళ్ నేత కృష్ణకుమార్ పాండే



**రాహుల్ సహా కాంగ్రెస్ నేతల ఘన నివాళి**

**ముంబయి:** రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో 62వ రోజున (మంగళవారం) విషాదం చోటుచేసుకుంది. కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కృష్ణకుమార్‌పాండే యాత్రలో కొనసాగుతూ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. ఆస్పత్రికి తరలిస్తుం డగా తుదిశ్వాస విడిచారు. కాంగ్రెస్ ఎంపి జైరామ్ రమేశ్ ఈ సంఘటన గురించితెలిపారు. భారత్‌జోడో యాత్ర 62వ రోజున కృష్ణకుమార్ పాండే తనతోపాటు దిగ్విజయ్ సింగ్‌తో కలిసి జాతీయ జెండా పట్టుకొని కొద్దిసేపు నడిచారని రమేశ్ తెలిపారు. ఆ తర్వాత జెండానుతన సన్నిహితుడికి ఇచ్చి అక్కడికక్కడే కుప్పకూలారని రమేశ్ వెల్లడించారు. ఆయన ఎంతో నిబద్ధత గల అసలు సిసలు కాంగ్రెస్‌వాది అని రమేశ్ ట్విటర్‌లో పేర్కొన్నారు. ఆయనకు యాత్రలో పాల్గొంటున్నవా రంతా శ్రద్ధాంజలి ఘటించారని తెలిపారు. ప్రస్తుతం రాహుల్ యాత్ర మహారాష్ట్రలో సాగుతోంది. నాందేడ్‌లోని అట్కాలి గ్రామంలో యాత్రను నిలిపి వేసి కృష్ణకుమార్ పాండేకు రాహుల్ సహా కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. కృష్ణకుమార్ పాండే అంతిమ యాత్ర ఫోటోను జైరామ్ రమేశ్ ట్విటర్‌లో పోస్ట్ చేశారు.


# షార్ ఆసుపత్రి నర్సుకు రాష్ట్రపతి ప్రశంసలు

## రూపకళకు దక్కిన అరుదైన గౌరవం



**శ్రీహరికోట (తడ), నవంబరు 8 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ మెమోరియల్ ఆసుపత్రిలో సీనియర్ నర్సుగా పనిచేస్తున్న డి.రూపకళకు అరుదైన అవకాశం దక్కింది. కొత్త ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఆమెకు దేశ ప్రథమ మహిళ నుంచి ప్రశంసలు దక్కాయి. దేశంలోని వివిధ ప్రాంతాల్లో వివిధ విభాగాలకు చెందిన వారి సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం 2020 సంవత్సరానికి గాను నేషనల్ ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డును ప్రకటించారు. గతంలోనే ఈ అవార్డును ప్రకటించినప్పటికీ సోమవారం మరోసారి రాష్ట్రపతి భవన్‌కు వీరిని పిలిపించుకున్నారు. తెలంగాణలోని కొత్తగూడెంకు చెందిన డి.రూపకళ కొంతకాలంగా సతీష్‌ధవన్ మెమోరియల్ ఆసుపత్రిలో సీనియర్ నర్సుగా పనిచేస్తున్నారు. ఆమెకు ఈ అవార్డు దక్కడంతో ఆమె రాష్ట్రపతి భవన్‌కు చేరుకున్నారు. అక్కడ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో రెండేళ్ల అవార్డు విజేతలతో కలిసి గ్రూపు ఫోటోదిగారు. గత రాష్ట్ర పతి రామ్‌నాథ్ కోవింద్ వద్ద వర్చువల్ మీటింగ్‌లో ప్రశంసలు అందుకొని, ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపది ముర్మువద్ద మరోసారి అభినందనలు అందుకోవడం పట్ల రూపకళ సంతోషం వ్యక్తం చేశారు. తనతో పాటు మరో ఇద్దరు ఏపీ ఆరోగ్య శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. మొత్తం 102 మంది రాష్ట్రపతి భవన్ దర్బార్ హాలులో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చంద్రగ్రహణం శాంతి అభిషేకాలకు పోటెత్తిన భక్తులు



## అభిషేకాల్లో పాల్గొన్న విఐపిలు

**శ్రీకాళహస్తి, నవంబరు 8 ప్రభాతవార్త:** సాధారణంగా గ్రహణ సమయాల్లో దేవాలయాలను మూసివేయటం గ్రహణం వీడిన తరువాత శుద్ధి చేసి అభిషేకాలు,అలంకారాలు నిర్వహించటం ఆనవాయితీ.అయితే నవగ్రహాలు,27 నక్షత్రాలను తన అలంకారకవచంలో పొందుపరచుకున్న స్వయంభువు వాయులింగేశ్వరుని సన్నిధిలో 'గ్రహణ సమయంలో' శాంతి అభిషేకాలు నిర్వహిం చటం ఆనవాయితీ. అయితే ఈ అభిషేకాలకు అంచనాలకు మించిన రద్దీ ఏర్పడుతుంది.ఎన్ని సార్లు శాంతి అభిషేకాలు నిర్వహిస్తున్నా ఆలయా ధికారుల్లో మార్పు లేదు. ముందు జాగ్రత్త లేదు. విఐపిల దర్శనాలకు ఇస్తున్న ప్రధాన్యత సామాన్య భక్తుల దర్శనాలకు ఇవ్వటం లేదు. అదే మంగళవారం సాయంత్రం 'చంద్రగ్రహణ శాంతి అభిషేకాలో' చోటు చేసుకుంది. అభిషేక దర్శనా నికి వేలాది మంది భక్తులు క్యూలైన్లలో నిలబడి నిరీక్షిస్తుండగా అదికారులు విఐపిలకు అభిషేకాల్లో కూర్చొబెట్టి సామాన్య భక్తుల పరిస్తితి ఆగమ్య గోచరంగా మారింది,పిల్లలతో వచ్చిన తల్లిదండ్రులు తన బిడ్డలను భుజాలపై ఎత్తుకొని నిరీక్షిస్తుండగా క్యూలైన్లలో భక్తులు పెరగటంతో 'హాహా కారాలు' ఆర్తనాదాలు చోటు చేసుకున్నాయి.అభిషేకాలకు శాసన సభ్యుని కుటుంబసభ్యులు, కర్నాటక ఇన్‌కం టాక్స్ చీఫ్ కమిషనర్, తిరుపతి అడిషనల్ ఎస్‌పి, తదితరులు హాజరు అయ్యారు.

**విభిన్న సంప్రదాయం:**

'గ్రహణాల సందర్భంగా దేవాలయాలను మూసి వేయటం గ్రహణం వీడిన తరువాత శుద్ధి చేయటం,పూజలు నిర్వహించటం ఆనవాయితీ. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో భిన్న రీతిలో ఆచార వ్యవహారాలుంటాయి. మంగళవారం సాయంత్రం గ్రహణ కాలంలో వీధులన్ని నిర్మాను ష్యమయ్యాయి. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులు,విఐపిలతో కిట కిటలాడింది. దాంతో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. అధికారులు ముందుగానే భక్తుల రద్దీని పరిగణలోకి తీసుకొని ఏర్పాట్లు చేపట్టారు. మంగళవారం ఆలయానికి భక్తుల తాకిడి పరిమితంగా ఉంటుంది.మధ్యాహ్నం రాహుకాల సమయంలో మాత్రం రద్దీ ఉంటుంది. అలాంటిది మంగళవారం గ్రహణం సందర్భంగా భక్తులు పోటేత్తారు.వేలాది మంది హాజరు కాగా పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.

**గ్రహణకాల శాంతాభిషేకం:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే గ్రహణ కాలాభిషేకంను శాంతి అభిషేకంగా నిర్వహించి న్నట్లు అందుకు సంబంధించిన వివరాలను ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వివరించారు. సాధారణంగా గ్రహణం సందర్భంగా ఆలయాలను మూసివేసి గ్రహణం వీడిన తరువాత ఆలయాన్ని తీసి శుద్ధి కార్యక్రమాలు నిర్వహించి తరువాత దర్శనాలకు అనుమతించటం జరుగుతుందన్నారు. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం సాయంత్రం 3గంటల 39 నిముషాల నుంచి 6.19 గంటల వరకు గ్రహణంలో స్వామి అమ్మవార్లను శాంతిపజేయుటకు అభిషేకాలను నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఐదు కాలాల్లో అభిషే కాలు నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో సాయంత్రం నిర్వహించే నాల్గవ కాలాభిషేకం సందర్భంగా శాంతి అభిషేకంగా నిర్వహించారు. కాగా నాల్గవ కాలాభిషేకంను సాయంత్రం 7గంట లకు నిర్వహించారు. శాంతి అభిషేకానికి భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. అయితే వచ్చిన భక్తులు అసంతృప్తి చెందకుండా చక్కటి ఏర్పాట్లును ఆలయ ఇఓ వికెసాగర్‌బాబు ఉదయం నుంచి ఆలయంలోనే తిష్ఠ వేసి పర్యవేక్షించారు.కానీ సాయంత్రం ఆచరణలో అంతా విఫలమైంది. భోళాశంకరునిరెప్పపాటు దర్శ నానికి నోచుకోకుండా ఇబ్బంది పద్దారు.

# నేను మొండి.. ప్రాణం పెట్టి చేశా..

**'యశోద'లో సమంత భావోద్వేగభరిత పాత్ర చేశారు. తనకు ఎదురైనపరిస్థితుల నుంచి బయట పడటం కోసం పోరాటం చేసే మహిళగా కన్పించనున్నారు. రియల్‌లైఫ్‌లో కూడ సమంత ఫైటర్... మయోసైటిస్‌తో పోరాటంచేస్తూ చికిత్స (సిలైన్) తీసుకుంటూ యశోద డబ్బింగ్ పూర్తిచేశారు.. హరి, హరీష్ దర్శకత్వంలో శ్రీదేవి మూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించారు.. ఈచిత్రం ఈనెల 11న ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల అవుతుంది.. ఈ సందర్భంగా సినిమాతో పాటు తన ఆరోగ్య పరిస్థితి గురించి సమంత మాట్లాడారు.**





**ఇపుడు మీ ఆరోగ్యం ఎలా ఉంది?**
థాంక్యూ.. ఈ మాట అడిగినందుకు. ఇపుడు నేను రికవరీ అవుతున్నాను.. త్వరలో పరిస్థితులు మెరుగు అవుతాయని ఆశిస్తున్నాను. ఈ క్షణం, నేను ఈ రోజు గురించి మాత్రమే ఆలోచిస్తున్నాను.. ఈ రోజు యశోద విడుదల గురించి ఎగ్జయిట్ అవుతున్నాను.

**మీ ఆరోగ్యం గురించి చాలా వార్తలు వస్తున్నాయి.. ఇపుడు మీరు ఎలా ఉన్నారు?**
అవును. నేను చాలా ఆర్టికల్స్ చూశాను.. ప్రస్తుతానికి నేను చావలేదు (నవ్వుతూ). ఆ హెడ్డింగ్ అప్రస్తుతం.. నేను ఇంకా ఇక్కడే ఉన్నాను. ఫైట్ చేస్తున్నాను.. నేను ఉన్న పరిస్థితిలో అది అంత ప్రాణాంతకం ఏమీ కాదు.

**ప్రస్తుత పరిస్థితుల్లో ఎదుర్కొనే ధైర్యం మీకు ఎక్కడ నుంచి వస్తోంది?**
సోషల్ మీడియాలో పోస్ట్‌చేసినట్టు. కొన్ని మంచి రోజులు ఉంటాయి.. కొన్ని చెడ్డ రోజులు ఉంటాయి.. ఒక్కోరోజు ఇంకొక్క అడుగు కూడ ముందు వేయలేనేమో అన్పిస్తుంది.. కొన్ని రోజులు వెనక్కి తిరిగి వస్తుంటే ఇంత దూరం వచ్చానా? అన్పిస్తుంది.. చాలా మంది ఎన్నో సవాళ్లతో యుద్ధం చేస్తున్నారు.. అంతిమంగా మనమే విజయం సాధిస్తాం

**కమింగ్ టు యశోద.. టీజర్, ట్రైలర్‌కు సూపర్ రెస్పాన్స్ లభిస్తోంది. ఆడియెన్స్ రియాక్షన్ చూస్తుంటే మీకు ఏమనిపిస్తోంది?**
చాలా సంతోషంగా ఉంది. ఎగ్జయిట్ అయ్యాను. అదే సమయంలో కొంచెం నెర్వస్ కూడ ఉంది.. టీజర్, ట్రైలర్‌లో మేంచూపించింది నిజమే.. సినిమాలో ఏం ఉందో అదే చూపించాం.. ప్రేక్షకులు బాగా రిసీవ్ చేసుకున్నారు. వాళ్లకు టీజర్, ట్రైలర్ నచ్చాయి..సినిమా కూడ నచ్చుతుందని ఆశిస్తున్నాను.

**యశోద అంటే ముందుగా గుర్తుకొచ్చేది ఏంటి? కథ చెప్పినపుడు వెంటనే ఓకే చేశారా? లేదంటే ఆలోచించారా?**
సాధారణంగా నేను ఏదైనా స్క్రిపుట ఓకేచేయటానికి ఒక రోజు సమయం తీసుకుంటాం.. కానీ యశోదను వెంటనే ఓకే చేశా.. నేను విన్న వెంటనే ఓకే చేసేసిన కథలో యశోద ఒకటి. యశోద క్యారెక్టర్ నాకు బాగా నచ్చింది.. పవర్‌ఫుల్ స్టోరీ ఇది.. అందుకని, ఎక్కువగా ఆలోచించటానికి ఏమీ లేదు.. కథ విన్నపుడు గూప్‌బంబ్స్ వచ్చాయి.. థ్రిల్ అయ్యాను. ప్రేక్షకులు కూడ అదేవిధంగా థ్రిల్ అవుతారని , వాళ్లకూ గూప్ బంప్స్ వస్తాయని ఆశిస్తున్నాను. సినిమాలో అంత పవర్ ఉంది.. దర్శకులు హరి, హరీష్ కొత్త కాన్సెప్ట్ ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు.

**పురాణాల్లో యశోద గురించి విన్నాం. మోడ్రన్ యశోద ఎలా ఉంటుంది?**
ఇద్దరూ మహిళలే. ఇద్దరూ అమ్మలే.. చాలా మందిని రక్షించారు. ప్రేక్షకులకు శ్రీకృష్ణుడిని పెంచిన యశోద గురించి తెలుసు.. పురాణాలపై అందరికీ అవగాహన ఉంది.. మా సినిమాచూసిన తర్వాత యశోద క్యారెక్టర్ గురించి అర్ధం అవుతుంది.. నేను చెప్పే విషయాన్ని అందరూ అంగీకరిస్తారనే నమ్మకం ఉంది..

**ఇపుడు సరోగసీ అనేది కామన్ అయ్యింది.. సరోగసీ మీద మీ అభిప్రాయం?**
సరోగసీ మీద నాకు బలమైన అభిప్రాయం లేదు. తల్లిదండ్రులు కావాలని అనుకునే వాళ్లకు అదొక పరిష్కారం మాత్రమే. వాళ్ల ఆశలకు ఆయువు పోస్తుంది.

**సినిమాలో సరోగసీ మాత్రమే కాదని, ఇంకా పాలిటిక్స్, వరల్డ్ రిచ్‌విమెన్ ఇష్యూస్ ఉన్నాయని తెలుస్తోంది. కథ గురించి ఇంకొంచెం చెబుతారా?,**
కథ గురించి నేను ఇంకేమైనా చెప్పానంటే.. సినిమా చూసేటపుడు థ్రిల్ మిస్ అవుతారు.. యశోద ఒక మంచి థ్రిల్లర్. థియేటర్‌లోచూసేటపుడు తర్వాత ఏం జరుగుతుందోనని కుర్చీ అంచుకు వచ్చేస్తారు. దర్శకులు కథ,స్క్రీన్‌ప్లే రాసిన విధానం ..స్క్రీన్ మీకు తీసుకువచ్చిన తీరు, ఫైట్స్, సెట్స్, ఆర్ట్ వర్క్ మ్యూజిక్ ప్రతితదీ సూపర్..తప్పకుండా థియేటర్లలో చూడాల్సిన చిత్రమిది. వెండితెరపై ఎంజాయ్ చేయాలి

**యాక్షన్‌సీన్స్ కోసం ఎలాంటి ట్రైనింగ్ తీసుకున్నారు? యాక్షన్ చేయటం ఎలా అన్పించింది?**
యూనిక్ బేస్‌తో ఫ్యామిలీ మ్యాన్ 2 కి పనిచేశా.. ఆ క్యారెక్టర్ కోసం కిక్ బాక్సింగ్, బాక్సింగ్‌లోట్రైనింగ్ తీసుకున్నాను. యశోదలో నేను సింపుల్ ప్రెగ్నెంట్ లేడీగా చేశా.. ఆ పాత్రకు తగ్గట్టు యాక్షన్ డిజైన్ చేశారు. యూనిక్ బేస్, వెంకట్ మాస్టర్, ఇద్దరూ ఫైట్స్ అన్నీ రా అండ్ రియల్‌గా ఉండేలా చూసుకున్నారు. అదే సమయంలో పాత్రకు తగ్గట్టు ఉండేలా చూశారు. చాలా ప్రిపేర్ అయ్యాను.

**పాన్‌ఇండియా రిలీజ్ ఆలోచనతో కథ మీ దగ్గరకు వచ్చిందా? లేదంటే..**
కథ చూస్తే. కథలోసినిమాలో గొప్ప ఎమోషన్ ఉంది. ప్రేక్షకులను ఎంగేజ్ చేసే విధంగా సినిమా ఉంటుందని అర్ధమైంది.. బిగినింగ్ నుంచి కథలో పొటెన్షియల్ ఉందని మాకు అర్ధమైంది.. షూటింగ్ చేసేటపుడు మా కాన్ఫిడెన్స మరింత పెరిగింది.. ఎమోషనల్ పాయింట్ కావటంతో అన్ని భాషల ప్రేక్షకులు కనెక్ట్ అవుతారని, అందరినీ నచ్చుతుందని అనుకున్నాం. ఇపుడు ఐదు భాషల్లోవిడుదల చేస్తున్నాం.. ప్రేక్షకులు, మీడియా పాన్‌ఇండియా అంటున్నారు.. పాన్ ఇండియా హిట్ అవుతుందని ఆశిస్తున్నా.

**సెలైన్ బాటిల్ పెట్టుకునే డబ్బిగ్ చెప్పారు. వేరొకరితో డబింగ్ చెప్పించే అవకాశం ఉన్నప్పటికీ మీరే డబింగ్ చెప్పటానికి కారణం?**
యశోదకు డబి ంగ్ చెప్పాలని ముందు నుంచి డిసైడ్ అయ్యాను.. ఒక్కసారి నేను కమిట్ అయ్యానంటే చేయాల్సిందే.. ఓక్యారెక్టర్ చేసేటపుడు ఆర్టిస్టు ప్రాణం పెట్టారంటే వాళ్లే డబి ంగ్ చెప్పాలని కోరుకుంటాం. తమవాయిస్ విన్పించాలనిఅనుకుంటారు. నేను ఇంతే. నాలో ఆ పట్టుదల ఉంది. నాకు మొండితనం ఎక్కువ సవాళ్లు ఎదరైనప్పటికీ డబి ంగ్ చెప్పగలిగినందుకు సంతోషంగా ఉంది..

**యశోదలో మీ క్యారెక్టర్ కాకుండా మీకు బాగా నచ్చిన రోల్?**
వరలక్ష్మీశరత్‌కుమార్ క్యారెక్టర్ .సినిమా చూస్తే నేను ఈ మాట ఎందుకు చెబుతున్నానో అర్ధం అవుతుంది. ఇంతకుమించి ఏమైనా చెబితే స్పాయిలర్ అవుతుంది.

**ప్రజంట్ మీ హెల్త్ గురించి ఎక్కువ డిస్కషన్ జరుగుతోంది.. అభిమానులకు ఏం చెబుతారు?**
వాళ్లు చూపిస్తున్న ప్రేమ, అభిమానం మద్దతుకు థాంక్స్ . నేను త్వరగా కోలుకోవాలని ప్రార్ధనలుచేస్తున్నారు.. ప్రస్తుతం నేను కోలుకుంటున్నాను.. ఇదొక యుద్ధం.. ఆ యుద్ధంలో పోరాటం చేయటానికి మీరందరూ చూపిస్తున్న ప్రేమ, మద్దతే కారణం.



# 'వీరసింహారెడ్డి' అనంతపురం షెడ్యూల్

నటసింహ నందమూరి బాలకృష్ణ, గోపీచంద్ మలినేని మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ వీరసింహారెడ్డి. గోపీచంద్ మలినేని ఈచిత్రాన్ని పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నారు. సినిమాకు సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. బుధవారం నుంచి అనంతపురం షెడ్యూల్ ప్రారంభం కానుంది.. అనంతపురంలోని పెన్నా, అహోబిలం, లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, ఉరవకొండ, పెనుగొండ పోర్ట తదితర రపదేశాల్లో చిత్రానికి సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై భారీఎత్తున రూపొందుతున్న ఈచిత్రంలో శ్రుతిహాసన్ కథానాయికగానటిస్తోంది.. దునియా విజయ్, వరలక్ష్మీశరత్‌కుమార్ ఇతర కీలకపాత్రలు పోషిస్తున్నారు.. బాలకృష్ణ, గోపీచంద్ మలినేని చిత్రాలకు బ్లాక్ బస్టర్ అల్బమ్‌లను అందించిన సంగీతం సంచలనం ఎస్ థమన్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.. రిషి పంజాబి సినిమాటో గ్రాఫర్ పనిచేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు.. స్టార్ రైటర్ సాయిమాధవ్ బుర్రా డైలాగులు అందించగా, నవీన్ నూలి ఎడిటర్‌గా, ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. చందు రావిపాటి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి ఫైట్ మాస్టర్స్‌గా రామ్‌లక్ష్మణ్ పనిచేస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్, టైటిల్ టీజర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.. ఎపుడెపుడా అని ప్రేక్షకులు భారీఅంచనాలతో ఎదురుచూస్తున్న వీరసింహారెడ్డి 2023 సంక్రాంతి ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది..

# కార్తి 25వ చిత్రం జపాన్ ప్రారంభం

విలక్షణమైన నటనతోవైవిధ్యమైన కథలు ఎంపిక చేసుకుంటూ వినోదాత్మక చిత్రాలు అందించటంలో హీరో కార్తి తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకుని ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు.. 2022 వరుస విజయాలతో కార్తీకి బ్లాక్ బస్టర్ ఇయర్‌గా నిలిచింది.. వరుసగా మూడు సూపర్ హిట్‌లను అందుకున్నారు.. 5 సూపర్ హిట్‌ల తర్వాత హీరో కార్తి 6వ పర్యాయం ప్రతిష్టాత్మక చిత్రం జపాన్ కోసం డ్రీమ్‌వారియర్ పిక్చర్స్ మరోసారి జతకలిశారు.. వినోదంతో పాటు సామాజిక



విలువతో చిత్రాలు అందించే రాజు మురుగన్ జపాన్ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు డ్రీమ్ వారియర్స్ పిక్చర్స్, రాజు మురుగన్ కాంబినేషన్‌లో వచ్చిన జోకర్ జాతీయ అవార్డును గెలుచుకుంది.. ఇపుడు మళ్లీ అదేకాంబినేషన్ కార్తి జపాన్ కోసం రాబోతోంది... కార్తికి ఇది 25వసినిమా కావటం మరింత విశేషం. ఈచిత్రంలో తొలిసారిగా కార్తి సరసన అను ఇమ్మాన్యుయేల్ జోడీ కడుతోంది.. అల్లు అర్జున్ పుష్పలో మంగళం శీను పాత్రలో ఆకట్టుకున్న సునీల్ జపాన్‌లో కీలక పాత్ర పోషిస్తున్నారు.. ఈచిత్రంతో సునీల్ తమిళ్‌లో అరంగేట్రం చేస్తుండటం మరో విశేషం.తమిళచిత్ర పరిశ్రమలో సినిమా టోగ్రాఫర్‌గా 25 ఏళ్ల అనుబంధంతో పాటు కోలి సోడా, కడుగువంటి చిత్రాలతో దర్శకుడిగా తన సత్తాను నిరూపించుకున్న విజయ్ మిల్టన్ జపాన్ చిత్రంతో తొలిసారిగా నటిస్తున్నారు.. బెస్ట్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌గా 2020 నేషనల అవార్డు గెలుచుకున్న జీవి ప్రకాష్ కుమార్ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం పూజా కార్యక్రమాలు మంగళవారం ఉదయం గ్రాండ్‌గా జరిగాయి.. త్వరలోనే తొలి షెడ్యూల్ షూటింగ్ ప్రారంభంకానుంది. రాజు మరుగన్, కార్తీ, డ్రీమ్ వారియర్ పిక్చర్స్ క్రేజీ కాంబినేషన్‌లోవస్తున్న జపాన్ ప్రేక్షకుల్లో భారీ బజ్ క్రియేట్ చేస్తోంది.. జపాన్ అభిమానులు అంచనాలను మించేలా ఉంటుందని చిత్రయూనిట్ నమ్మకంగా చెబుతోంది..జపాన్ ఫస్ట్ లుక్ త్వరలో విడుదల కానుంది

# రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా 'లవ్ టుడే'

ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన చిత్రం లవ్‌టుడే.. ఇవనా హీరోయిన్‌గా నటించింది. తమిళంలో విడుదలైన ఈచిత్రం ఫన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తి ఘన విజయం అందుకుంది. ఇపుడీ చిత్రం తెలుగు ప్రేక్షకులకు అందించటానికి సక్సెస్‌ఫుల్



నిర్మాత దిల్‌రాజు సిద్ధమయ్యారు.. రోమ్ కామ్ మూవీగా రూపొందిన లవ్ టుడే సినిమాను దిల్‌రాజు తెలుగులో విడుదల చేయనుండటం తో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. నవంబర్ మూడో వారం తెలుగు రాష్ట్రాల్లో ఈచిత్రం భారీ విడుదల చేయటానికి సన్నా హాలు చేస్తున్నారు.. 2019లో రిలీజై బ్లాక్ బస్టర్ అయిన కోమాలి సినిమాను ప్రదీప్ రంగనాథ్ తెరకెక్కించారు. లవ్ టుడే ఆయనకు రెండో సినిమా.. ఈ సినిమాకు దర్శకత్వం వహించ టంతో పాటు హీరోగా ఆయన నటించారు..తమిళంలో గత శుక్రవారం విడుదలైన లవ్ టుడే చిత్రం హిట్ టాక్‌తో దూసుకెళ్తోంది.. సత్య రాజ్, రాధికా శరత్‌కుమార్ పోషించిన ప్రధాన పాత్రలు సినిమా కు ప్రధాన బలంగా మారాయి.. సినిమా బడ్జెట కంటే పదిరెట్లు లాభాన్ని సాధిస్తుందని కోలీవుడ్ సినీవర్గాలు అంటున్నాయి.. ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై లవ్ టుడే చిత్రాన్ని కలప్పతి అఘోరం, కల్పతి ఎస్.గణేష్ నిర్మించారు.. యువన్ శంకర్ రాజా సంగీతం అందించారు.

# సరైన శరీరాకృతిలో కన్పించటానికి షారుఖ్‌ఖాన్ కృషి: సిద్ధార్థ్ ఆనంద్



షారూఖ్‌ఖాన్, దీపిక పడుకొనె,జాన్ అబ్రహం నటించిన సినిమా పఠాన్.. ఈ చిత్రం టీజర్‌కు విశేష స్పందన వచ్చింది. దాదాపు నాలుగేళ్ల తర్వాత షారూఖ్‌ఖాన్ నటిస్తున్నచిత్రమిది.. ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. యష్‌రాజ్ ఫిలిమ్స్ నిర్మిస్తున్న ఈచిత్రం పఠాన్‌లో షారూఖ్ అవయవసౌష్టవం చూసి ప్రేక్షకులు, అభిమానులు అబ్బురపడి పోతున్నారు. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈసినిమా కోసం కంపోజ్ చేసిన అత్యంత భారీ యాక్షన్ సీక్వెన్స్‌లో నటించటానికి బాలీవుడ్ మెగాస్టార్‌షారూఖ్ అంకితభావంతోపనిచేశారని,ఇలాంటి శరీర సౌష్టవం పొందాలంటే , హద్దులు దాటిన ప్యాషన్ ఉండాలని, అది షారూఖ్‌లో కన్పించిందని దర్శకుడు అన్నారు. పఠాన్‌లో షారూఖ్ చూపించిన ఫిజిక్ కోసం ఆయన అత్యంత కృషిచేశారన్నారు.ఆయన కష్టానికి ఫలితం దక్కిందన్నారు. టీజర్ చూసిన ప్రతి ఒక్కరూ ఆయన్ని ప్రశంసిస్తు న్నారని అన్నారు. ఈచిత్రంలో ఆయన అత్యంత ప్రమాదకర స్టంట్స్ చేశారన్నారు. ఆ యాక్షన్ సీక్వెన్స్‌కు థియేటర్లలో మరో రేంజ్ అప్లాజ్ దక్కితీరుతుందన్నారు..సినిమాల పట్ల ఆయనకు ఉండే అంకితభావం , ప్రేమను అర్ధంచేసుకోవాలంటే పఠాన్‌విడుదలయ్యేదాకా వెయిట్ చేయాల్సిందే అని అన్నారు.



# సంధ్య క్యారెక్టర్‌లో ఆకట్టుకుంటా:

**ఉదయ్ శంకర్, జెన్నీహీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా నచ్చింది గాళ్ ఫ్రెండూ.. ఈచిత్రాన్నిశ్రీరామ్ ఆర్ట్స్ పతాకంపై అట్లూరి ఆర్.సౌజన్య సమర్పణలో అట్లూరి నారాయణరావు నిర్మిస్తున్నారు. దర్శకుడు గురు పవన్ తెరకెక్కిస్తున్నారు. లవ్, థ్రిల్లర్‌గా రూపొందు తున్న ఈసినిమా ఈనెల 11న విడుదలకు సిద్ధమైంది.. ఈసందర్భంగా సినిమా గురించి హీరోయిన్ జెన్నీఫర్ ఇమ్మాన్యుయేల్ మాట్లాడారు.. ఆ విశేషాలు..**

నేన ముంబైనుంచి వచ్చాను.. ఇంగ్లీష్ లిటరేచర్‌లో మాస్టర్స్ చేశాను.. తర్వాత జర్నలిజం డిప్లొమో పూర్తయ్యాక యాక్టింగ్ కోర్సులో జాయిన్ అయ్యాను. వెస్టన్ డ్యాన్సులతో పాటు భరతనాట్యం వంటి సంప్రదాయ నృత్యాలు నేర్చుకు న్నాను. అవకాశం కోసంఎదురుచూస్తున్న సమయం లో తెలుగు నుంచి ఆఫర్స్ వచ్చాయి.. నేను టాలీవుడ్లఓ చేసిన మొదటిచిత్రం బాయ్స్‌విల్ బీ బాయ్స్.. ఈసినిమా ఇంకా విడుదల కాలేదు. ఆచిత్రానికి సినిమాటోగ్రఫీ చేసిన సిద్ధం మనోహర్ ఈ నచ్చింది గాళ్ ఫ్రెండూ సినిమా కోసం రిఫర్ చేశారు. అలా ఈచిత్రంలో అవకాశం వచ్చింది.. అపుడు కోవిడ్ టైమ్ కాబట్టి ఫోన్‌లోనే ఆడిషన్ ఇచ్చాను.. దర్శకుడు నా ఆడిషన్ చూసి హీరోయిన్ గా తీసుకున్నారు. ఈ సినిమాలో నేను సంధ్య అనే క్యారెక్టర్‌లో నటిస్తున్నాను.. శాండీ అని పిలుస్తుంటారు. ఈ పాత్రకు రెండు భిన్నమైన షేడ్స్ ఉంటాయి.. కొద్దిసేపు గ్రే షేడ్ క్యారెక్టర్‌గా అన్పిస్తుం టుంది.. నా క్యారెక్టర్ వరకు ఒక మంచి ట్విస్ట్ కూడ ఉంటుంది.. ఈ కథ విన్నపుడు తర్వాత సన్నివేశం ఎలా ఉండబోతుంది అనే ఆసక్తి కలిగిఆంది.. కథతోపాటు నా క్యారెకర్ చాలా బాగుండటంతో సినిమాను సంతోషంగా ఒప్పుకున్నాను. ఈ సినిమాలో కొన్ని సన్నివేశాల్లో బికినీ ధరించాను.. బికినీ వేసుకున్నా.. దర్శకుడు నన్ను అందంగా చూపించారు గానీ అసభ్యత అన్పించదు.. ఈ సీన్ కోసం రెండు రోజులు చాలా తక్కువగా ఫుడ్ తీసుకున్నాను.. ఈసినిమాలోని ప్రధాన ఇతివృత్తాంతానికి అన్ని ప్రధాన పాత్రలకు సంబంధం ఉంటుంది. ఒకవైపు ప్రేమకథ సాగుతూనే థ్రిల్లర్ఎలిమెంట్స్ అండర్‌కరెంట్‌గా ఉంటాయి.. ఇందులో ఇన్వెస్ట్‌మెంట్ యాప్ అంశం ఆసక్తికరంగా ఉంటుంది. దీని గురించి ఏమాత్రం ఎక్కువ చెప్పినా. కథ రివీల్‌అవుతుంది. హీరో ఉదయ్‌శంకర్ తో కలిసి నటించటం ప్లెజర్‌గా ఫీలవుతున్నాను.. తెలుగు పరిశ్రమకు నేను కొత్త కాబట్టి ఆయన సపోర్ట్‌చేశారు.. గురుపవన్ కథ విషయంలో పూర్తి స్పష్టత ఉన్న దర్శకులు.. సినిమాను ఎలా తెరకెక్కిం చాలో అవగాహనతో చేశారు. మంచి పాటలు కుదిరాయి.. వాటిని అందంగా పిక్చరైజ్ చేశారు. . పరీక్షల సమయంలోఒక విద్యార్థిని ప్రిపేర్ అయినట్టు తెలుగు నేర్చుకున్నాను.. ఈచిత్రంతో ఒక కొత్త తరహా ప్రయత్నంచేశాం. మీరు ఆదరిస్తారని ఆశిస్తున్నాను. తమన్నా,కృతిశెట్టి ఫీచర్స్ నాలో ఉంటాయని చెప్పటం ఆనందంగా ఉంది.. టాలీ వుడ్‌లో నాకు నచ్చిన హీరో ఎన్టీఆర్.. నాయిక సమంత.అన్ని రకాల పాత్రలు చేసి పేరు తెచ్చు కోవాలని ఉంది.

# ' ఏది నిజం నా ప్రేయసి'



యువ దర్శకుడు వివేక్ కైపా పట్టాభిరామ్ దర్శకత్వం వహించిన చిరం ఏది నిజం నా ప్రేయసి... ద్విభాషా చిత్రం తమిళ, తెలుగు భాషల్లో ప్రయోగాత్మక కాన్సెప్ట్‌తోఒక అల్బమ్ పాట ఇపుడు ప్రజాదరణ పొందుతోంది. అంతేకాకుండా తెలుగు, తమిళ ఇండస్ట్రీల్లో చర్చనీయాంశమైంది.. యువ ప్రతిభను ప్రోత్సహించే వసంత్ రామసామి ఈపాటను నిర్మించారు.. సుభాష్ అన్నాద్ సంగీతం అందించారు. ఈ ప్రైవేట్‌ఆల్బమ్ పాటను గోవా, చెన్నైలోని అద్భుతమైన లొకేషన్స్‌లోచిత్రీకరించారు. తెలుగు ఆల్బమ్స్‌లో ఎన్నడూ చూడని విజువల్స్‌తోపాటు ఆకట్టుకునే గ్రాఫిక్స్‌తో కూడ విభిన్నమైన కాన్సెప్ట్ కలిగిన సాంగ్ఇది.. దర్శకుడు వివేక్ కెపి గతంలో తెలుగు, తమిళ సినిమాలు, టివి కమర్షియల్స్‌లో అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేశారు. హీరో విశ్వంత్ దుద్దుంపూడి ఈపాటలో ప్రధాన పాత్ర పోషించారు.

# స్వీడిష్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌లో.. 'దహిణి'

తన్నిష్ట చటర్జీ, జెడీచక్రవర్తి ప్రధాన పాత్రలోజాతీయ పురస్కార గ్రహీత ప్రముఖ దర్శకుడు రాజేష్‌టచ్‌రివర్ తెరకెక్కించిన సినిమా దహిణి.. ఆషిక్ హుస్సేన్, బద్రుల్ ఇస్లాం, అంగన రాయ్ , రిజు బజాజ్, జగన్నాథ్ సేథ్, శ్రుతి జయన్ దిలీస్ దాస్, దత్తాత్రేయ ఇందులో ప్రధాన తారాగణంగా నటించారు. ఓరియన్ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రై.లి , సన్‌టచ్‌ప్రొడక్షన్స్ బ్యానర్లపై ఈసినిమాను పద్మశ్రీ గ్రహీత సునీత కృష్ణన్, ప్రదీప్ నారాయణన్ సంయుక్తంగా నిర్మించారు. స్వీడిష్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌కు దహిణి ఎంపికైంది.. ఈసినిమాకు ఇంటర్నే షనల్‌ఫిలిం ఫెస్టివల్‌లో గౌరవం దక్కటం ఇది రెండోసారి.. ఈచిత్రానికి పసిఫిక్ బీచ్ ఇంటర్నేషనల్ ఫెస్టివల్‌లో బెస్ట్ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ అవార్డు లభించింది.. వాస్తవ సంఘట నల ఆధారంగా రాజేష్ టచ్‌రివర్ సినిమాలు తీస్తారనే సంగతి తెలిసిందే. దర్శ కుడు ప్రయాణం ప్రారంభం నుంచి ఆయనది ఒకే పంథా..గతంలో ఎన్నో సమస్యలను సినిమాల ద్వారా వెలుగులోకి తెచ్చారా యన..ఇపుడు విచ్ హంటింగ్ పేరుతో పలు రాష్ట్రాల్లో జరుగుతున్న దారుణాలను వెలుగు లోకి




తీసుకురావాలనే ప్రయత్నంతో వివాదాస్పద అంశాలన స్పృశిస్తూ దహిణిని తెరకెక్కించారు..



## ఆరోగ్యంపై దృష్టి ..

**పండగలు, విందు వినోదల్లో నచ్చిన పిండి వంటల్నీ ఆస్వాదించేస్తాం. తరువాత ఎంత బరువు పెరిగారో చూసుకున్నా? తిరిగి ఆరోగ్యంపై దృష్టి పెట్టెదామా మరి..**

- స్వీట్లు, పిండివంటలు, ఆహారం.. ప్రతిదీ కెలోరీలతో నిండిపోయిందే! శరీరంలోకి చేరిన వాటిని తగ్గించాలంటే తేలికపాటి ఆహారానికి ప్రాధాన్యమివ్వాలి. కూరగాయల కిచిడి, ఉప్మాలను ఎక్కువగా తీసుకోండి. పాలకూర, క్యాబేజీలను తరచూ తీసుకుంటే మంచిది. కొద్ది రోజులు బయటి ఆహారం, నూనె పదార్థాలకు దూరంగా ఉంటే మంచిది.
- చక్కెరలకు పూర్తిగా దూరంగా ఉండాలి. తీపి తినాలనుకుంటే సహజ ప్రత్యామ్నాయాలు.. బెల్లం తేనె, ఖర్జూరాలను ఎంచుకోండి. నోటికీ రుచి, కెలోరీలు తక్కువ. ఆరోగ్యం కూడా.
- రోజుకు 2-3 లీటర్ల మంచినీటిని తాగండి. శరీరంలో మలినాలు బయటకు పోతాయి. నీటిలో కీర, పుదీనాగానీ నిమ్మ, తేనె, ఖర్జూర కలిపి లేదా జీలకర్ర వేసి ఉంచైనా తాగొచ్చు. శరీరం డీటాక్స్ అవ్వడమే కాదు. కావాల్సి యాంటీ ఆక్సిడెంట్లూ అందుతాయి. ఫ్రైట్ గ్రీన్ టీ, అల్లం వేసి మరిగించిన నీళ్ల తీసుకున్నా మంచిదే. ఇవి పొట్టలో ఇన్ఫెక్షన్లను తగ్గించడంతోపాటు రోగ నిరోధకతనీ పెంచుతాయి.
- తాజా పండ్లకీ రోజువారీ ఆహారంలో చోటివ్వాలి. మిటమిన్లు మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉండే వీటిలో ఫైబర్ కూడా ఎక్కువే తెలిగ్గా అరగడమే కాకుండా శరీరాన్ని లోపల్నుంచి శుభ్రం చేయడంలోనూ సాయపడతాయి.
- రోజూ వ్యాయామం తప్పని సరి చేసుకోండి. పావుగంట నడక, యోగా, తేలికపాటి ఎక్సర్‌సైజ్‌లూ కెలోరీలను తగ్గించి శరీరాన్ని తేలికగా మారుస్తాయి. అయితే దాన్ని కొనసాగించడం ప్రధానం.

## వినూత్న పద్ధతుల్లో బోధన..

సాధారణంగా టీచర్-స్టూడెంట్ మధ్య అనుబంధం ఎలా ఉంటుంది? టీచర్ పాఠాలు బోధించడం, విద్యార్థులు నేర్చుకోవడం వరకే పరిమితమవుతుంది. ఇలా వీళ్ల మధ్య ఓ క్రమశిక్షణతో కూడిన కఠిన వాతావరణం ఏర్పడుతుంది. కానీ ఢిల్లీకి చెందిన మనూ గులాటీ అనే ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మాత్రం మరో అడుగు ముందుకేసి.. పిల్లలకు ఓ స్నేహితురాలిగా విద్యా బోధన చేస్తోంది. వినూత్న పద్ధతుల్లో పాఠాలు బోధిస్తూ పిల్లలకు సబ్జెక్టుపై, పాఠశాలపై మక్కువ పెంచుతోంది. విద్యార్థులకు స్కూల్లో సానుకూల వాతావరణం కల్పించినప్పుడే వాళ్లు చదువుపై శ్రద్ధ చూపగలుగుతారంటోన్న మను.. తన వినూత్న విద్యా బోధనలతో పలు అవార్డులు, రివార్డులు సైతం అందుకుంది. అంతేకాదు.. తన టీచింగ్ వీడియోలతోనూ సోషల్ మీడియాలో పాపులర్‌గా మారిన ఈ టీచరమ్మకు.. అసలు క్రియేటివ్ టీచింగ్ ఆలోచన ఎలా వచ్చిందో తెలుసుకుందాం..



మనూ గులాటీ తల్లిదండ్రులిద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులే! దీంతో ఇంట్లో ఒక క్రమశిక్షణతో కూడిన వాతావరణం ఉండేది. అలాగని చదువు విషయంలో తమను తమ పేరెంట్స్ ఎప్పుడూ ఒత్తిడి చేయలేదని, వాళ్ల నిర్ణయాలు తమపై రుద్దలేదని చెబుతున్నారామె. కెరీర్‌ను ఎంచుకునే విషయంలో తమకు పూర్తి స్వేచ్ఛనిచ్చారని అంటున్నారు మను. వాళ్ల సమస్యలు నుంచి ఇంటికొచ్చాక బోలెడన్ని విషయాలు చెప్పేవారు. తమ స్కూల్ విశేషాలతో పాటు అక్కడి స్కూల్ పిల్లల సమస్యలూ వివరించేవారు. అలాగే ఆసక్తి లేని సబ్జెక్టుల్ని పిల్లలు నేర్చుకోవడానికి ఎంతగా కష్టపడేవారో కూడా చెప్పేవారు. ఇవన్నీ వినే క్రమంలోనే నా వసులో ఒక ఆలోచన తట్టింది. నేనూ టీచర్నై పిల్లలకు అనువైన స్కూల్ వాతావరణం కల్పించాలని! వాళ్లకు సబ్జెక్టుపై మక్కువ పెంచాలని! ఎదిగే క్రమంలో ఈ కలనే కొనసాగిస్తూ ముందుకెళ్లా.. ఇంగ్లీష్ ఆనర్స్‌లో డిగ్రీ, పిజి పూర్తిచేసి.. ఆపై బిఇడి కూడా చదివాను. రెండేళ్ల పాటు ప్రైవేటు పాఠశాలలో పనిచేశా. ఇక 2006లో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం వచ్చింది. అయితే తొలిసారి నేను అడుగుపెట్టిన స్కూల్లో సదుపాయాలు, వాతావరణం నేను ఊహించిన దానికేంటే భిన్నంగా ఉన్నాయి. దీంతో ఈ పరిస్థితిని మార్చాలని నిర్ణయించుకున్నా.' అంటూ చెప్పుకొచ్చారు మను.



**వినూత్న పద్ధతుల్లో బోధన..** 'ఢిల్లీ ప్రభుత్వ పాఠశాల'లో సుమారు ఐదేళ్ల పాటు ప్రాథమిక తరగతులకు ఇంగ్లీష్ బోధన చేసిన ఈ టీచరమ్మ. ఆపై అదే స్కూల్లో ఉన్నత తరగతులకు ప్రమోట్ అయ్యారు. సాధారణంగానే ఇంగ్లీష్ సబ్జెక్టు అంటే చాలామందిలో భయం, అనాసక్తి ఉంటాయి. వీటిని దూరం చేయడానికి వివిధ బోధనా పద్ధతుల్ని అనుసరించేవారు మను. ఈ క్రమంలో గేయాన్ని హాలీవుడ్ పాటలా మలిచేవారు. పాఠాల్ని ఆర్ట్స్-క్రాఫ్ట్స్‌గా, డ్యాన్స్-సంగీతం రూపంలో, సైన్స్-సాంకేతికతను జోడిస్తూ.. ఇలా విభిన్న పద్ధతుల్లో ఆమె చేసే బోధన పిల్లలను ఆకట్టుకునేది. వాళ్లూ టీచర్‌ని అనుకరిస్తూ ఉత్సాహంగా పాఠాలు నేర్చుకునేవారు. 'నేను చెప్పే పాఠాలు పిల్లలు ఆసక్తిగా విన్నా.. కొంత మంది ఇతర ఉపాధ్యాయులకు ఇవి ఇచ్చకపోయేవి. అయినా నేను వెనక్కి తగ్గలేదు. నా పాఠాల ద్వారా పిల్లల్లో ఆసక్తి పెరిగి వారు లబ్ధి పొందితే చాలనుకున్నా..' అంటున్నారు మను. ❑

**కొందరు కోరుకొన్న లక్ష్యాలు చేరుకొంటూ కెరీర్‌లో చకచకా ముందుకు వెళ్లిపోతుంటారు! మరికొందరికి ప్రతిదీ వెనకడుగే అవుతుంది. అలాంటివాళ్లు ఈ విషయాలపై ఓసారి దృష్టిసారించండి..**

## నమ్మకంతో మొదలుపెట్టండి..



- మీరే పనిచేసినా దానికి ఆటంకాలు వస్తున్నాయా? ఇందుకు ప్రధాన కారణం 'ఈ పనికాదేమో' అనే అనుమానంతో మొదలు పెట్టడమే. అందువల్ల మీరు పనిచేస్తున్నంత సేపూ ప్రతికూలంగానే ఆలోచిస్తుంటారు. అలాకాకుండా 'ఈ పని పూర్తయితీరుతుంది'. అనే ఆశావహ దృక్పథంతో పనిని ప్రారంభించండి. మీ సామర్థ్యానికి మించిన పనులు కూడా చేసేస్తారు.
- కెరీర్‌లో ఒడుదొడుకులు సహజం. కానీ దాన్నే పట్టుకొని కూర్చుంటే విజయదారులు మూసుకుపోయినట్టే అలాంటి పరిస్థితులు ఎదురయినప్పుడు 'ఇదీ తొలగిపోతుందిలే' అనుకోండి. అప్పుడే ఆ సమస్యని వదిలి వేరే విషయాల్లో విజయం సాధించడానికి ప్రయత్నిస్తారు. అందులో విజయం సాధిస్తే మీ పాత సమస్య అసలు సమస్యగానే అనిపించదు. ఆత్మవిశ్వాసంతో దాన్ని అధిగమించగలుగుతారు.
- నిర్ణయాలు తీసుకొనేటప్పుడు ఎవరో ఒకరు సలహా ఇవ్వకపోరా? అని ఎదురుచూడొద్దు. సమయం కేటాయించి, అధ్యయనం చేసి తెలుసుకోండి. అలాగని ఇతరుల సలహాలను తీసుకోవద్దని కాదు. ఆ సలహాలు మీ నిర్ణయంలో లోటుపాట్లను సరిదిద్దేవిగా ఉండాలే కానీ, వాళ్ల ఆలోచనల మూసలో మీరు ఒదిగిపోకూడదు.
- పాత స్నేహితుల నుంచీ సహోద్యోగుల వరకూ ప్రతీ ఒక్కరినీ సందర్భం చూసుకొని పలకరిస్తూనే ఉండాలి. ఈ నెట్‌వర్క్ ప్రక్రియ మిమ్మల్ని ఎప్పటికప్పుడు ఈతరం వ్యక్తిగా ఉంచుతుంది.
- రాత్రి పడుకోబోయే ముందు కనీసం ఈ రోజు సాధించిన మూడు విజయాలని ఓసారి మనసులో తలచుకోండి. అది మీలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. ❑

**చెలి చిట్కా**

కూరమాడిపోతే దానిలో మూడు బ్రెడ్‌స్లైసులు వేసి ఐదునిమిషాలయ్యాక తీసి వేయాలి. మాడు వాసనను బ్రెడ్ పీల్చేస్తుంది.



## తమలపాకులతో తల ఒత్తుగా..



తమలపాకు జీర్ణాశయ పనితీరును మెరుగుపరచడమే కాదు. శిరోజాలనూ ఆరోగ్యంగా ఉంచుతుందంటున్నారు నిపుణులు. యాంటీమైక్రోబియల్, యాంటీ బాక్టీరియల్ గుణాలున్న ఈ ఆకుల లేపనాలు జుట్టును ఒత్తుగా పెరిగేలా చేస్తాయని చెబుతున్నారు.

పది తమలపాకులకు తగినంత నీటిని కలిపి మిక్సీలో వేసి పేస్టు చేయాలి. ఇందులో మూడు చెంచాల నెయ్యి, చెంచాన్నర తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మాడుకు, శిరోజాలకంతటికీ లేపనంలా పట్టించి మృదువుగా నాలుగైదు నిమిషాలు మర్దనా చేసి అరగంట ఆరనివ్వాలి. గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఈ లేపనం మాడును ఆరోగ్యంగా ఉంచుతుంది. శిరోజాల చివర్లు చిట్లడం తగ్గడంతోపాటు రాలే సమస్యను దూరం చేస్తుంది. మృదుత్వాన్ని అందించి జుట్టును ఒత్తుగా చేస్తుంది.

**ఆముదంతో..** అయిదరు తమల పాకులను తీసుకొని తగినంత నీటిని చేర్చి పేస్టు చేయాలి. ఇందులో రెండు చెంచా కొబ్బరినూనె, చెంచా అముదంవేసి బాగా మెత్తగా చేయాలి. ఇందులో రెండు చెంచాల కొబ్బరినూనె కలిపి తలకు రాసి గంట తర్వాత స్నానం చేయాలి. వారానికి కనీసం రెండుసార్లు ఈ లేపనాలు వేసి తలస్నానం చేస్తే మృదువైన ఒత్తైన జుట్టు సొంతమవుతుంది. ❑

**పూలతో..** అర గుప్పెడు చొప్పున మందార పూలు, కరివేపాకు, తులసి ఆకులు, అయిదారు తమలపాకులను మిక్సీలో వేసి తగినంత నీటిని కలుపుతూ.. కలిపి తలకు పట్టించాలి. గంట ఆరనిచ్చి రసాయనాల్లేని షాంపుతో తలస్నానం చేసి చివర్లో కండిషనర్ వేసుకోవాలి. అయిదారు తమలపాకుల పేస్టుకు రెండు చెంచాల నువ్వుల నూనె లేదా కొబ్బరినూనె కలిపి తలకు పట్టించి గంటసేపు ఆరనిచ్చి స్నానం చేస్తే, జుట్టు మృదువుగా మారుతుంది. శిరోజాలు రాలే సమస్య తగ్గుతుంది.

## పిల్లల్ని చురుగ్గా ఉంచే.. పనీర్ !

**పనీర్‌తో చేసిన కూరలంటే లొట్టలేసుకుని తింటారు కొందరు. పనీర్‌తో చేసిన వంటకాలు రుచికరమే కాదు.. ఆరోగ్యదాయకం కూడా !**

- క్యాల్షియం, డి విటమిన్ సమృద్ధిగా ఉండటం వల్ల ఎముకలు బలహీనంగా ఉండే పిల్లలు, మహిళలకు ఇది మంచి ఆహారం. పనీర్‌ని రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే గుల్లబారిన ఎముకలు గట్టిపడతాయి. రొమ్ముక్యాన్సర్‌ని అదుపులో ఉంచుతుందని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి.
- పనీర్‌తో మనలో వ్యాధినిరోధకశక్తిని పెరుగుతుంది. వర్షాకాలంలో వచ్చే ఇన్‌ఫెక్షన్ల నుంచి శరీరానికి రక్షణ దొరుకుతుంది.
- పిల్లలు చురుగ్గా లేకపోయినా, జ్ఞాపకశక్తి లేకపోయినా.. వాళ్లకి పనీర్ వంటకాలని తినిపించండి. దీనిలోని ఒమెగా- పిల్లల్లో చురుకుదనం పెంచుతుంది.




- విటమిన్ ఇ, సెలీనియం, యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.
- సలాడ్లు, కూరలు, చిరుతిళ్లలో పనీర్‌ని భాగం చేస్తే బరువు తగ్గడం తేలిక అవుతుంది. ❑

## మెదడుకు స్వీట్ స్పాట్ ..

**వయసు పెరుగుతున్న కొద్దీ మెదడు ఆరోగ్యంపై నిద్రపోయే సమయం ప్రభావాన్ని చూపిస్తుందని ఓ అధ్యయనం తేల్చింది. నాలుగు పదులు నిండేసరికి సరిగ్గా ఏడు గంటల నిద్ర మెదడును నిత్యం ఆరోగ్యంగా ఉంచుతుందని పేర్కొంది. కేంబ్రిడ్జి, ఫుడాన్ విశ్వ విద్యాలయాలు చేసిన పరిశోధనలో ఇంకా ఏం తేలిందంటే..**

ఏడు గంటలకన్నా తక్కువగా, ఎనిమిది గంటలకన్నా ఎక్కువగా నిద్రను పరిగణనలోకి తీసుకుంటే ఈ రెంటి మధ్యలో ఆరోగ్యకరమైన స్వీట్ స్పాట్ 7 గంటల నిద్రగా పరిశోధకులు గుర్తించారు. లండన్ బయోబ్యాంకు నుంచి 38-73 ఏళ్ల మధ్య ఉన్న 5 లక్షల మంది డాటాను తీసుకొన్నారు. ఇందులో నిద్ర పోయే సమయం నుంచి మానసికారోగ్యానికి సంబంధించిన అంశాల వరకూ వారు చెప్పిన సమాధానాలున్నాయి. వీరిలో 40 వేలమందివి మెదడు స్కాన్స్, జెనిటిక్ డాటాను కూడా సేకరించి పరిశీలించారు. అతి తక్కువ సపమయం నిద్రపోయే వారి మెదడులో కొన్నిరకాల మార్పులను గుర్తించారు. సరిగ్గా ఏడు గంటల నిద్ర ఉన్నవారి మానసికారోగ్యాన్ని పరిశీలించాక, నిద్ర సమయం, వేళలు తదితర అంశాలన్నీ మెదడు ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్నట్లు పరిశోధకులు భావించారు. 8 గంటలకన్నా ఎక్కువ నిద్ర. అలాగే నిద్రలేమి వంటివి డిమెన్షియా, అల్జీమర్ వంటి వ్యాధులకు కారణం అవుతున్నట్లు తెలిసింది. మెదడులోని ఎమిలాయిడ్ ప్రోటీన్ల ఉత్పత్తిలో నిద్ర ప్రముఖ పాత్ర వహిస్తుండటంతో అతి తక్కువ సమయం నిద్రపోయే వారిలో పలు అనారోగ్యాలు చోటు చేసుకుంటున్నట్లు



పేర్కొంటున్నారు. మానసిక రుగ్మతలకు గురి కావడంలో నిద్రలేమి పాత్రా ప్రధానంగా ఉందని పరిశోధకులు అనుమానిస్తున్నారు.

**నిర్ణీత సమయం.. ప్రయోజనాలెన్నో...**

ఎక్కువ, తక్కువ కాకుండా సరిగ్గా ఏడు గంటల నిద్రలో ప్రయోజనాలెన్నో ఉన్నాయి. మానసికారోగ్యంతోపాటు వీరి మెదడు చురుగ్గా పనిచేస్తోంది. రోజూ 7 గంటల నిద్రను పాటిస్తున్న వారిలో మెండైన జ్ఞాపకశక్తి, ఎలాంటి సమస్యనైనా తేలికగా పరిష్కరించగల నైపుణ్యాలు కనిపించాయి. ఆదమరిచి నిద్రపోయినప్పుడు మెదడులోని టాక్సిన్లు బయటకు పంపే ప్రక్రియ సక్రమంగా జరిగి, మెదడు ఆరోగ్యంగా ఉంటోంది. ఇందుకోసం రోజూ నిర్ణీత సమయంలో నిద్ర అలవరచుకోవాలంటున్నారు పరిశోధకులు. నిద్రకు ముందు ఫోన్‌కు దూరంగా ఉండాలని, డిన్నర్‌లో తేలికగా జీర్ణమయ్యే, పోషక విలువలున్న ఆహారాన్ని రాత్రి ఏడులోపే తీసుకోవాలని సూచిస్తున్నారు. రోజూ అరగంట వ్యాయామం తప్పనిసరిని, నిద్రపోయే ముందు పుస్తకపఠనం, మనసుకు నచ్చిన సంగీతం వినడం వంటివన్నీ స్వీట్ స్పాట్ ఏడు గంటల నిద్రను అందిస్తాయని చెబుతున్నారు. ❑

## కార్తిక పురాణం



పురాణాలన్నీ బ్రాహ్మణులు వారి స్వార్థ ప్రయోజనాల కొరకు రాసుకొన్నవే అను ఆరోపణ పూర్తి నిరాధారమైనదని తెలుస్తుంది. కార్తీక పురాణాన్ని పరిశీలిస్తే మనకు బ్రాహ్మణుడే ఆదర్శమని స్వామి వివేకానంత అంటారు. బ్రాహ్మణ స్త్రీ, పురుషుల్లో శీల నిర్మాణాన్ని చేసి వారిని సంఘానికి ఆదర్శ ప్రాయంగా నిలబెట్టాలన్నది కార్తీక పురాణ లక్ష్యంగా గోచరిస్తుంది. పూర్వం ఎవరికి ఏది బోధించాలన్నా దేవాలయ ప్రాంగణమే కేంద్రం. పండుగలు, ఉత్సవాలు అలాంటి బోధనకు తగిన సమయం. యువతీ యువకులతో పూజలు, వ్రతాలు చేయించి, వారికి కొన్ని నీతి కథలను బోధించి, సద్గుణాల, సౌశీల్య ప్రాధాన్యతను తెలియబరచి సన్మార్గంలో నడిపించి వారిని మంచి వ్యక్తులుగా తీర్చి దిద్దే వారు-సాధారణంగా నేడు కూడా సత్యనారాయణస్వామి వ్రతాన్ని జరిపించి, కథలను చదివి వినిపిస్తుంటారు. ఆ కథలన్నీ సత్యం చెప్పటమే శ్రేయస్కరమని బోధించి ప్రజలను సత్యవ్రతులుగా చేయటానికి ఉద్దేశింపబడినవి. అట్లే కార్తీక పురాణ కథలు కూడా ఎంతో ఉన్నత లక్ష్యాన్ని కల్గినవే. ఒక కథలో దుష్టరాలైన సుకేశి పడరాని కష్టలను అభవిస్తుంది. మరొక కథలో మొదటి బ్రాహ్మణుడు విద్వాంసుడే కానీ దుష్టుడు. రెండవాడు తల్లి తండ్రులను నానవిధాలుగా హింసిస్తాడు. మూడవ వాడు అర్చకుడు అయినా చెడు అలవాట్లకు బానిస.



వారంతా రాక్షసులై కర్మఫలితాన్ని అనుభవిస్తారు. ఇలాంటి కథలు చెప్పి,' మీరు అలాంటి పొరబాట్లు చేయకండి. సత్ప్రవర్తనను, సదాచారాన్ని కల్గి జీవించండి. సంఘానికంతా మీరే ఆదర్శం మీరు బాగుంటే సంఘమంతా బాగుంటుంది. సంఘక్షేమం మీపై ఆధారపడింది. సంఘాన్ని సురక్షితంగా కాపాడ వలసిన బాధ్యత మీపై ఉంది. అని యువతీ, యువకులను బ్రాహ్మణ పెద్దలు హెచ్చరిస్తున్న విధానమే కార్తీక పురాణంలో అడుగడుగునా కనపడుతుంది. నిష్పక్ష పాతంగా, నిసితంగా పరిశీలిస్తే నిజం తెలుతుంది.

**- రాచమడుగు శ్రీనివాసులు.**

**ఆధ్యాత్మికం**

## జీవన నైపుణ్యాలు నేర్పాలి

**అల్లరిగా గెంతుతూ.. తుళ్లుతూ.. పరుగులు పెట్టే చిన్నారులను అదుపు లేకుండా తయారవుతున్నావంటూ ఆపేయకూడదు అంటున్నారు నిపుణులు. మరేం చేయాలని నిపుణులు చెబుతున్నారో చూడండి..**

పెద్దవాళ్లకు నచ్చకుండా పిల్లలు ఆడే విధానమే అల్లరి. కిందపడితే దెబ్బ తగులుతుందని, పరుగులు పెట్టేటప్పుడు గాయాలవుతాయని అవగాహన ఉండదు. ఇది పెద్దలకు ఆందోళన కలిగిస్తుంది. అందుకే వారిని భయపెట్టి కూర్చోబెడతారు. దీంతో పిల్లలు భయస్తులుగా మారతారు. ఏ పని చేసినా చెడు జరుగుతుందేమో అనే అనుమానం వారితోపాటు పెరుగుతుంది. అలాకాక వారికి జాగ్రత్తలు చెబుతూ, స్వేచ్ఛగా పరుగులు పెట్టనివ్వాలి. చిన్నా చితకా దెబ్బలు తగిలినా వాటి నుంచి పాఠాలు నేర్చుకుంటారు. ఇది స్వేచ్ఛగా నిర్ణయం తీసుకోవడాన్ని నేర్పుతుంది.



**గోడలపై..** పిల్లలు వారి మనసులోని ఆలోచనలను గోడలపై గీస్తుంటారు. అప్పుడు కోపడకూడదు. గది అందమే పోయిందని విమర్శిస్తే.. వారి మనసు గాయపడుతుంది. దీంతో వారిలోని సృజనాత్మకతకు ఫుల్‌స్టాప్ పడుతుంది. ఇది వారి మెదడును ఎదగనివ్వదు. అలాకాకుండా పిల్లలు గీసిన ప్రతి గీతనూ మెచ్చుకోవాలి. అయితే అక్కడ కాదు. అని వారి కోసం డ్రాయింగ్ బోర్డును ఏర్పాటు చేయాలి. వారి సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు రంగు పెన్సిళ్లను కొనివ్వాలి. దీంతో ఆ చిట్టి మెదడు కొత్తగా ఆలోచించస్తుంది.

**ధమవుతుంది. అలాగే..** ఎప్పుడూ స్నేహితులేనా అనకుండా ఇతరులతో కలిసి ఆడుకునేలా చేయాలి. అప్పుడే గెలుపోటములు, స్నేహం, త్యాగం, ఒదార్పు వంటివి అలవడతాయి.

**పనిలో..** కూరగాయలు తరగడం వంటి చిన్నచిన్న పనులు చేస్తామంటూ ఆరిందాల్లా వస్తారు. ఆ, ఇక అంతా చెడినట్లే అనకూడదు. కాయ కూరలు కడగడం, సర్దడం, కోసినవి గిన్నెలో వేయడం వంటివి వారికి ప్రతి పని పైనా ఆసక్తిని పెంచుతాయి. బయట తీసుకెళితే అల్లరి చేస్తున్నారనుకోకుండా పిల్లలకు ప్రపంచాన్ని చూపించాలి. బయటి నుంచే వారు రకరకాల అనుభవాలను నేర్చుకుంటారు. వస్తువుల కొనుగోలు, అమ్మకాలు వంటివన్నీ అర్థమయ్యేలా చెప్పాలి. కొత్త వారిని పరిచయం చేసుకోవడం నేర్పాలి. ఎదుటి వారితో తేలికగా కలిసిపోయేలా అలవాటు చేయాలి. ఇవన్నీ వారికి జీవన నైపుణ్యాలను నేర్పుతాయి. ❑



## సానియా, షోయబ్ వైవాహిక బంధానికి బీటలు?

**ఇస్లామాబాద్:** భారత్ టెన్నిస్‌స్టార్ సానియామీర్జా, పాకిస్థాన్‌క్రికెటర్ షోయబ్‌మాలిక్‌ల 12 ఏళ్ల వైవాహిక బంధం బీటలు వారిందా? వీరిద్దరిమధ్య అంతరాలు పెరిగాయన్న కథనాలు ఎక్కువయ్యాయి. దీనికితోడు సానియా చేసిన ఇన్‌స్టాపోస్టు ఈ ఊహలకు మరింత బలం చేకూర్చింది. దేవుణ్ణి వెతకడంకోసం ముక్కలైన గుండెలు ఎక్కడికి వెళ్లాలి అంటూ సానియా తన ఇన్‌స్టాలోపోస్టుచేసారు. సానియా షోయబ్‌లమధ్య దూరం పెరిగిందా, వారి మధ్య గొడవలేంటి అనేది మాత్రం కచ్చితంగా తెలియరాలేదు. గతకొంతకాలంగా ఇద్దరూ కలిసిమెలిసి కాకుండా వేరువేరుగా జీవిస్తున్నారని కూడా పాక్‌మీడియా చెపుతోంది. ఇద్దరూ ఇపుడు ఇజహాన్‌కు తల్లితండ్రులు మాత్రమేననేరూమర్లుప్రచారంలో ఉన్నాయి. ఇదే విషయమై అటుసానియా ఇటు షోయబ్ ఇద్దరూ స్పందించలేదు. 2010 హైదరాబాద్‌లో సానియా, షోయబ్ నిఖా ఘనంగాసాగింది. ఈ దంపతులకు నాలుగేళ్లకుమారుడు ఇజహాన్ ఉన్నాడు. ఈ మధ్యే సానియా షోబయ్‌లు కలిసి దుబాయ్‌లో తమ కుమారుడి పుట్టినరోజు వేడుకలు జరిపారు. షోయబ్ సోషల్‌మీడియాలో షేర్‌చేసినా సానియా మాత్రం చేయలేదు. అయితే సానియా ఇలా నిగూడార్థం ఉన్న పోస్టులు చేయడం ఇదే మీ తొలిసారికాదు. గతంలో ఇజహాన్ తనముఖం మీద ముద్దుపెడుతున్న ఫోటోను షేర్‌చేసిన సానియా కఠిన రోజులనుంచి నన్ను బయటపడేసే క్షణాలివి అని కొడుకుపట్ల తన ప్రేమను వెల్లడించింది. అలాగే ఆస్కాది పెవిలియన్‌పేరిట ఇటీవల నిర్వహించిన పాకిస్థానీ క్రికెట్‌షోలో సానియా మీర్జా టెన్నిస్ అకాడమీలు ఎక్కడెక్కడ ఉనానయని షోయబ్‌మాలిక్‌ను వకార్‌యూనిస్‌ప్రశ్నించాడు. సానియాటెన్నిస్ అకాడమీలు ఎక్కడున్నాయో తనదగ్గర సరైన సమాచారం లేదన్న షోయబ్ ఆమె అకాడమీలకు తానెప్పుడూ వెళ్లలేదన్నాడు. షోయబ్‌సమాధానంతో షాకైన వకార్‌యూనిస్ నువ్వేంభర్తవయ్యా అని కూడా ఛలోక్తులు విసిరాడు.

## నెట్‌ప్రాక్టీస్‌లో రోహిత్‌కు గాయం!

**అడిలైడ్:** ప్రపంచకప్‌సెమీస్‌కు ముందు టీమిండియాకు గాయాల టెన్షన్ వెంటాడుతోంది. అడిలైడ్‌లో గురువారంజరిగే సెమీస్‌కోసం ప్రాక్టీస్‌చేస్తుండగా భారత్ కెప్టెన్ రోహిత్‌శర్మ చేతికి గాయం అయింది. నెట్స్‌లోప్రాక్టీస్‌చేస్తుండగా హిట్‌మ్యాన్ రోహిత్‌కుడిచేతికి గాయం అయింది. వెంటనే రోహిత్ ప్రాక్టీస్ ఆపేశాడు. నెట్స్‌నుంచి బైటకు వచ్చేసాడు. బాల్ తగిలిన వెంటనే నొప్పితో రోహిత్ విలవిల్లాడుతూ ఇబ్బందిపడ్డాడు. నెట్స్‌నుంచి వచ్చిన వెంటనే ఫిజియో చేతిని పరీక్షించాడు. అయితే ఈ గాయంపై బిసిసిఐ క్లారిటీ ఇవ్వలేదు. గాయం అయిన కొద్దిసేపటి తర్వాత రోహిత్ తిరిగి ప్రాక్టీస్ ప్రారంభించాడు. దీనితో టీమిండియా ఫాన్స్ మేనేజ్‌మెంట్ ఊపిరి పీల్చుకుంది. రోహిత్‌కు అంత ఇబ్బందిలేదని తెలిసింది. టీమిండియా కెప్టెన్‌గాయంపై ఆందోళన అవసరం లేదని తోటి క్రికెటర్లు చెపుతున్నారు. టీమిండియా తన సెమీస్ మ్యాచ్‌ను గురువారం అడిలైడ్‌తో సెమీస్‌తో తలపడుతోంది.




## పేసర్లకు బిజినెస్‌క్లాస్ సీట్లు త్యాగం

### ద్రవిడ్, కోహ్లీ, రోహిత్‌ల ఉదారం

**అడిలైడ్:** టి20 ప్రపంచకప్‌ను 2011లో గెలిచినతర్వాత 11 ఏళ్ల నిరీక్షణకు తెరదించాలని టీమిండియా పట్టుదలతో ఉంది. ఎలాగైనా కప్‌కొట్టేకసితో ఉన్న రోహిత్‌సేన ఏచిన్న అవకాశం కూడా వదులుకోవడంలేదు. పేస్‌బౌలర్లకు మరింత విశ్రాంతిని అందించడంకోసం రాహుల్‌ద్రావిడ్ రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ తమ బిజినెస్‌క్లాస్‌స సీట్లను త్యాగంచేసారు. సెమీస్ ఆడటంకోసం ఇప్పటికే భారత క్రికెటర్లు అడిలైడ్‌చేరుకున్నారు. కాగా మెల్‌బోర్న్‌నుంచి అడిలైడ్‌ప్రయాణించే సమయంలో హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్, కెప్టెన్‌రోహిత్‌శర్మ, మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ తమ బిజినెస్‌క్లాస్ సీట్లను బౌలర్లకోసం త్యాగంచేసారు. పేస్‌బౌలర్లు సరిపడినంత విశ్రాంతి తీసుకునేందుకువీలుగా కాళ్లుచాపుకోడానికి ఆస్కారం కలిగించే బిజినెస్‌క్లాస్‌సీట్లను వారికివదిలేసారు. ఐసిసిరూల్స్‌లో ఒక్కోజట్టునుంచి నలుగురికే బిజినెస్ క్లాస్ సీట్లు ఇస్తారు. హెడ్‌కోచ్, కెప్టెన్, వైస్‌కెప్టెన్, టీమ్‌మేనేజర్లు బిజినెస్‌క్లాససీట్లలో ఉంటారు. మెల్‌బోర్న్‌లో జింబాబ్వేతో మ్యాచ్ అనంతరం భారత్‌జట్టు అడిలైడ్‌కు పయనంకాగా పేస్‌బౌలర్లకు విశ్రాంతికోసం ద్రవిడ్, రోహిత్, కోహ్లీ తమ సీట్లను వదిలేసారు. ఆసీట్లలో భువనేశ్వర్‌కుమార్, మహ్మద్‌షమీ, అర్షదీప్‌సింగ్, హార్దిక్‌పాండ్యలు కూర్చుని సౌకర్యవంతంగా మెల్‌బోర్న్‌నుంచి అడిలైడ్‌ప్రయాణించారు. పేస్‌బౌలర్లు మైదానంలో ఎక్కువ శ్రమిస్తుంటారు. కాబట్టి రోజంతా వారు తమ కాళ్లను చాపుకుని ఉండటం అవసరమని భారత్ జట్టు సహాయకసిబ్బంది ఒకరు తెలిపారు. అడిలైడ్‌నుంచి మెల్‌బోర్న్‌కు సరాసరి గంటన్నరసమయం పడుతుంది. రోడ్డుమార్గంలో అయితే 726 కిలోమీటర్లదూరం ప్రయాణించాలి.

## సేమ్ సీన్ రిపీట్‌చేస్తాం

### 1992 ఛాంపియన్‌షిప్‌ను గుర్తుచేస్తున్న పాక్‌ఫ్యాన్స్

### నేడు న్యూజిలాండ్‌తో పాకిస్థాన్ సెమీస్ మ్యాచ్




**అడిలైడ్:** టి20 ప్రపంచకప్ కీలకఘట్టానికి చేరింది. సెమీస్‌రేసులోకి పాకిస్థాన్ అనూహ్యంగా వచ్చింది. దీనితో ఫాన్స్ తెగ సంబరపడ 'పోతున్నారు. ఈసారి కప్‌ను కూడా తామే సొంతంచేసుకుంటామని ధీమాగా ఉన్నారు. సూపర్‌లీగ్‌లో చివరిమూడు మ్యాచ్‌లు జరగడానికి ముందే పాక్‌సెమీస్‌లోకి అడుగుపెడుతుందని ఫాన్స్ నమ్మారు. అసలు ఛాన్సేలేదని విశ్లేషకులు చెప్పినా ఖాతరుచేయలేదు. జింబాబ్వేపై భారత్ ఓడిపోయేపరిస్థితి ఉండదని, ఒకవేళ ఓడినా బంగ్లాదేశ్‌పై పాక్‌భారీతేడాతో విజంసాధించాలని పాక్ విశ్లేషకులు లెక్కలువేసారు. కానీ అనూహ్యంగా దక్షిణాఫ్రికాను నెదర్లాండ్స్ ఓడించడంతో సమీకరణాలన్నీ మారి పోయాయి. పాక్‌సెమీస్‌రేసులో నిలిచింది. 1992లోకూడా ఇలాగే జరిగిందని లెక్కలు చెపుతున్నారు. ఆనాడుకూడా ఆస్ట్రేలియా ప్రపంచకప్‌కు ఆతిథ్యంఇచ్చింది. 1987లో ప్రపంచకప్ సొంతంచేసుకున్న జట్టుగా డిఫెండింగ్ ఛాంపియన్‌గాను ఆమెగాటోర్నీలోకి దిగింది. అయితే అనూహ్యరీతిలో తొలిదశనుంచే టోర్నీనుంచి వైదొలిగింది. ఆటోర్నీలో ఆరంభంలో ఒడిదొడుకులు ఎదుర్కొన్న పాక్ సెమీస్‌లోకి వెళ్లింది. పాక్‌తోపాటు అప్పుడు న్యూజిలాండ్, ఇంగ్లండ్‌లు కూడా సెమీస్‌లోకి వచ్చాయి. తొలిసెమీస్ న్యూజిలాండ్ పాకిస్థాన్లమధ్యనే జరిగింది. కివీస్‌ను ఓడించి ఫైనల్‌కు వచ్చిన పాక్ ఫైనల్‌లో ఇంగ్లండ్‌ను ఓడించి ప్రపంచకప్‌ను ముద్దాడింది. 30 ఏళ్ల తర్వాత ఇపుడుకూడా అదేపరిస్థితి వచ్చిందని కచ్చితంగా కప్ తమజట్టు గెలిచితీరుతుందని పాక్ ఫాన్స్ వల్లెవేస్తున్నారు. అప్పటికీ ఇప్పటికీ చిన్న తేడా ఉంది. 1992లో సెమీస్‌లో పేర్కొన్న మూడు జట్లతోపాటు దక్షిణాఫ్రికా ఉంది. ప్రస్తుతం సెమీఫైనల్స్‌కు చేరిన జట్లలో భారత్ ఉంది. ఫైనల్‌లోమాత్రం పాక్‌ఫాన్స్ ఊహించినట్లు ఉండదని 2007 సీన్ రిపీట్ అవుతుందని భారత్‌ఫాన్స్ చెపుతున్నారు. ఫైనల్‌లో భారత్; పాక్ తలపడటం చూడాలని ఇరుజట్ల అభిమానులతోపాటు ఇతర దేశాల క్రికెట్‌ఫాన్స్‌కూడా ఎంతో ఉత్కంఠతోఉన్నారు. బుధవారం న్యూజిలాండ్‌తోపాకిస్థాన్ సెమీస్ తొలిమ్యాచ్‌ను ప్రారంభిస్తున్న సంగతి తెలిసిందే.





## అడిలైడ్‌ఓవల్ స్పిన్నర్లకు కలిసొచ్చే 'పిచ్'

**అడిలైడ్:** ప్రపంచకప్‌టోర్నీలో సెమీస్‌కు అసలుపోరు సిద్ధం అయింది. అడిలైడ్ ఓవల్‌మైదానంలో గురువారంజరిగే సెమీఫైనల్‌లో భారత్ ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. అడిలైడ్ వేదికగా భారత్ ఇప్పటివరకూ ఒకే మ్యాచ్ ఆడింది. ఇంగ్లండ్ అసలు ఈ మైదానంలో ఆడనేలేదు. అడిలైడ్ ఓవల్ గ్రౌండ్‌లో బంగ్లాదేశ్‌తోజరిగిన మ్యాచ్‌లో డక్‌వర్త్‌లూయిస్‌పద్ధతిలో టీమిండియా ఐదుపరుగుల తేడాతో గెలిచింది. సెమీఫైనల్‌కోసం ప్రత్యేకంగా పిచ్‌రెడీచేయడంలేదు. ఇప్పటికే ఉపయోగించిన పిచ్‌పైనే ఆడిస్తున్నారు. సూపర్12 మ్యాచ్‌కు వాడిన పిచ్‌పైనే సెమీఫైనల్ జరుగుతుంది. దీనితో టాస్ కీలకం అవుతోంది. వాడేసిన పిచ్‌పై ముందుగా బ్యాటింగ్‌చేయడం కలిసొచ్చే అంశం. ఈమైదానంలో స్క్వేర్‌లెగ్ బౌండరీలు తక్కువ దూరంతో ఉండటంతోపాటు స్ట్రైట్‌బౌండరీలు దూరంగా ఉంటాయి. ఈ బౌండరీలను బట్టే బ్యాటింగ్, బౌలింగ్‌చేయాల్సి ఉంటుంది. షార్ట్‌బౌండరీలవైపు ఆడితే పరుగులు రాబట్టవచ్చు. అడిలైడ్‌పిచ్ స్పిన్నర్లకు ఛాన్స్ ఉంటుంది. సెమీస్‌లో పిచ్‌స్లోగా ఉంటే పరిస్థితులకు అనుగుణంగాజట్టు ఎంపికచేస్తామని కోచ్‌ద్రావిడ్‌చెప్పాడు. ముగ్గురు స్పిన్నర్లు భారత్‌జట్టులో రావచ్చు. అదేజరిగితే యుజ్వేంద్రచాహల్‌జట్టులోకి వస్తాడు. ఇక భారత్‌జట్టు పరంగా విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్ మంచి ఫామ్‌లో ఉన్నారు. రోహిత్‌రాహుల్‌జోడీ మంచి బోణీ ఇవ్వాలని టీమిండియా ఫాన్స్‌కోరుతోంది. టి20 టోర్నీలో అత్యధికపరుగులు అంటే ఐదు మ్యాచ్‌ల్లో 246 పరుగులుచేసిన బ్యాటర్‌గా కోహ్లీ నిలిస్తే సూర్యకుమార్‌యాదవ్ ఐదు మ్యాచ్‌లో 225 పరుగులుచేసి మూడోస్థానంలో ఉన్నాడు. భారత బౌలర్ అర్షదీప్‌సింగ్ పదివికెట్లు తీసాడు.

## పెద్దనోట్ల రద్దుకు ఆరేళ్లు...

**న్యూఢిల్లీ, నవంబరు 8:** ఆరేళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజు నవంబరు 8 రాత్రి 8 గంటలకు ప్రధాని నరేంద్ర మోడీ టివి లైవ్‌లో ప్రత్యక్షమయ్యారు. దేశంలో రూ.1000, రూ.500 నోట్లను రద్దుచేస్తున్నట్లు సంచలన ప్రకటన చేశారు. ఆ రోజు రాత్రి 12 గంటల నుంచే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని కూడా ఆయన చెప్పారు. అయితే అప్పటికే జనం వద్ద ఉన్న రూ.1000, రూ.500 నోట్లను మార్పిడి చేసుకునేందుకు కొంత గడువు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఆ గడువును ఆ తర్వాత మరికొన్నాళ్ల వరకు పొడిగించారు. రూ.1000 నోటు స్థానంలో దాని కంటే రెట్టింపు విలువ కలిగిన రూ.2వేల నోటు చెలామణిలోకి వచ్చింది. ఇక రూ.500 నోటు స్థానంలో అదే విలువతో కొత్త నోటు ఎంట్రీ ఇచ్చేసింది. దేశంలోనే అతిపెద్ద సంచలన నిర్ణయంగా జనం డీమానిటైజేషన్‌ను ఇప్పటికీ గుర్తిస్తున్నారు. ఈ క్రమంలో పెద్ద నోట్ల రద్దు అంటూ నాడు జరిగిన నిర్ణయానికి ఆరేళ్లు నిండిన నేపథ్యంలో సోషల్ మీడియాలో పలు రంగాలకు చెందిన ప్రముఖులు తమ తమ అభిప్రాయాలను పంచు కుంటున్నారు. మల్లికార్జున ఖర్గే డీమానిటైజేషన్‌పై మంగళవారం తన అభిప్రాయాన్ని వెల్లడించారు. పెద్ద నోట్ల రద్దును ఆయన నేరంగా అభివర్ణించారు. దోపిడీకి వ్యవస్థీకృతం చేసిన పెద్ద నోట్ల రద్దు, దేశంలో అవినీతిని న్యాయబద్ధం చేసేసిందంటూ ఆయన సెటైర్లు వేశారు. డీమానిటైజేషన్ సందర్భంగా బ్యాంకుల వద్ద బారులలో నిలుచుని ప్రాణాలు కోల్పోయిన 150 మందికి ఆయన నివాళి అర్పించారు. పెద్ద నోట్ల రద్దు, ఆ తర్వాత దేశంలో పెరిగిపోయిన డిజిటల్ చెల్లింపులను ప్రస్తావిస్తూ దేశంలో ఇప్పుడు చెలామణిలో ఉన్న నోట్ల విలువను జోడిస్తూ జివి రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డీమానిటైజేషన్ జరిగే నాటికిదేశంలో 17.74 లక్షల కోట్ల విలువ కలిగిన కరెన్సీ చెలామణిలో ఉందన్న ఆయన, ప్రస్తుతం 31.81 లక్షల కోట్ల విలువ కలిగిన కరెన్సీ నోట్లు చెలామణిలో ఉన్నాయన్నారు. ఈ లెక్కన దేశంలో ఈ ఆరేళ్లలోనే 14.07 లక్షల కోట్ల విలువ కలిగిన కరెన్సీ పెరిగిందని తెలిపారు.



## చమురు సంస్థలకు రూ.21వేల కోట్ల నష్టాలు

**న్యూఢిల్లీ, నవంబరు 8:** ప్రభుత్వ రంగ చమురు సంస్థలు ఐఒసి, హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్ వరుసగా రెండో త్రైమాసికంలోనూ నష్టాలను చవిచూశాయి. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో సంయుక్తంగా రూ.2,748 కోట్ల నష్టాల్ని ప్రకటించాయి. దేశీయంగా రాయితీపై విక్రయిస్తున్న ఎల్‌పిజి వల్ల తలెత్తిన నష్టాల్ని భర్తీ చేసుకునేందుకు ప్రభుత్వం గత నెల 12న ఏకకాల గ్రాంట్ కింద రూ.22 వేల కోట్లను కేటాయించినప్పటికీ, నష్టాలు మాత్రం తప్పలేదు. పెట్రోల్, డీజిల్ వంట గ్యాస్‌పై అందే మార్కెటింగ్ మార్జిన్లలో తగ్గుదల వల్లే నష్టాలు వచ్చినట్లు ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో కంపెనీలు పేర్కొన్నాయి. ఒకవేళ గ్రాంట్ ఇవ్వకపోయుంటే నష్టాలు మరింత పెరిగేవని పేర్కొన్నాయి. అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా చమురు సంస్థలకు పెట్రోల్, డీజిల్ ధరల్లో ప్రతి రోజూ మార్పులు ఉండేవి. కానీ గత ఏడు నెలలుగా ధరల్లో ఎలాంటి మార్పు లేకపోవడం విశేషం. అక్టోబరు 29న రెండో త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన ఐఒసి రూ.272.35 కోట్ల నష్టాల్ని చవి చూసింది. గత త్రైమాసికంలో అవి రూ.1,995.3 కోట్లుగా ఉన్నాయి. మరోవైపు హెచ్‌పిసిఎల్ కూడా రూ.2,172.14 కోట్ల నష్టాల్ని నివేదించింది. బిపిసిఎల్ రూ.304.17 కోట్ల నష్టాల్ని నమోదు చేసింది. ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో మూడు సంస్థల నికర నష్టాలు రూ.21,201.18 కోట్లకు చేరాయి. పెట్రోల్, డీజిల్ ధరల నియంత్రణ ప్రభుత్వ చేతుల్లో ఉన్నప్పుడు కూడా ఈ స్థాయిలో నష్టాలు నమోదు కాకపోవడం విశేషం. గత నెల విడుదల చేసిన ఏకకాల గ్రాంట్ నుంచి ఐఒసికి 10,800 కోట్ల రూపాయలు, హెచ్‌పిసిఎల్‌కి రూ.5,617 కోట్లు, బిపిసిఎల్ రూ.5,582 కోట్లు అందాయి. ఉక్రెయిన్‌పై రష్యా దాడి నేపథ్యంలో దేశంలో నిత్యావసరాల ధరలు గణనీయంగా పెరిగాయి. దీంతో ప్రజలకు ఉపశమనం కలిగించడం కోసం ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా చమురు సంస్థలు ఇంధన ధరల్ని సవరించడం లేదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

## సులావైన్యార్డ్స్ ఐపిఒ




**ముంబై, నవంబరు 8:** దేశంలోని ప్రముఖ వైన్ తయారీ, విక్రయదారు సులా వైన్యార్డ్స్ ఐపిఒకు సెబి నుంచి అనుమతి లభించింది. ఈ యేడాది జులైలో పబ్లిక్ ఇష్యూ కోసం కంపెనీ డిఆర్‌హెచ్‌పి దాఖలు చేసింది. అయితే బ్రూయింగ్ కంపెనీకి తాజాగా మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా అనుమతి లభించింది. ఈ ఐపిఒ పూర్తిగా ఆఫర్ ఆఫ్ సేల్ మార్గంలో మార్కెట్లోకి వస్తోంది. ఇందులో ప్రమోటర్లు, ఇన్వెస్టర్లు, ఇతర వాటాదారులకు చెందిన 25,546,186 ఈక్విటీ షేర్లను ఆఫర్ ద్వారా ఇన్వెస్టర్లకు విక్రయించనున్నారు. సులావైన్యార్డ్స్ ఎరుపు, తెలుపు, మెరిసే వైన్‌లను విక్రయిస్తుంది. కంపెనీ మొత్తం 13 బ్రాండ్ల కింది 56రకాల మద్యాన్ని తయారు చేస్తోంది. గతయేడాది సులావైన్యార్డ్స్ కంపెనీ 14.5 మిలియన్ లీటర్ల తయారీ సామర్థ్యాన్ని కలిగి ఉందని వెల్లడించింది. 2021లో కేవలం రూ.3.01 కోట్లుగా ఉన్న కంపెనీ లాభం 2022లో రూ.52.14 కోట్లకు చేరుకుంది. ఈ కాలంలో కంపెనీ ఆదాయం 8.60శాతం పెరిగి రూ.453.92 కోట్లకు చేరుకుంది.

## సియట్ లాభాలు ఢమాల్




**న్యూఢిల్లీ, నవంబరు 8:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో టైర్ల తయారీ దిగ్గజం సియట్ లిమిటెడ్ ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జులై-సెప్టెంబర్‌లో నికర లాభం 81శాతం క్షీణించి కేవలం రూ.7.83 కోట్లకు పరిమితమైంది. గతేడాది ఇదే కాలంలో రూ.42 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం మాత్రం 2,452 కోట్ల రూపాయల నుంచి రూ.2,894 కోట్లకు చేరింది. ఇన్‌పుట్ ఖర్చులు తమ లాభాలను ప్రభావితం చేశాయని కంపెనీ ప్రకటించింది. అయితే మొత్తం వ్యయాలు కూడా రూ.2,402 కోట్ల నుంచి రూ.2,864 కోట్లకు పెరిగాయి. రానున్న రెండేళ్లలో అంబర్‌నాథ్ యూనిట్‌లో రేడియల్ టైర్ల తయారీ సామర్థ్యాన్ని రోజుకి 55 టన్నులకు పెంచేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. ఇందుకు అదనంగా రూ.396 కోట్లు వెచ్చించనున్నట్లు కంపెనీ వెల్లడించింది. పెట్టుబడులను అంతర్గత వనరులు, రుణాల ద్వారా సమకూర్చుకోనున్నట్లు తెలియచేసింది.

## కళ తగ్గిన బులియన్ మార్కెట్



**ముంబై, నవంబరు 8:** దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం ధర చెప్పుకోదగ్గ స్థాయిలో తగ్గింది. మల్టీ కమో డిటీ ఎక్స్ఛేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో 22 క్యారెట్లు రూ.100, 24 క్యారెట్లు రూ.130 మేర తగ్గుదలను నమోదు చేసింది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.47,580, 24 క్యారెట్లు రూ.51,900లుగా ఉంది. ముంబైలో 22 క్యారెట్లు రూ.46,800, 24 క్యారెట్లు రూ.51,050, ఢిల్లీలో 22 క్యారెట్లు రూ.46,950, 24 క్యారెట్లు రూ.51,200లుగా నమోదయ్యాయి. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.46,800, 24 క్యారెట్ల ధర రూ.51,050, బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.46,850, 24 క్యారెట్ల ధర రూ.51,100, హైదరాబాద్‌లో 22క్యారెట్ల ధర రూ.46,800, 24 క్యారెట్ల ధర రూ.51,050లుగా నమోదైంది. అదేవిధంగా తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.46,800, 24 క్యారెట్ల ధర రూ.51,050 మేర పలుకుతోంది. పుణెలో 22 క్యారెట్ల ధర రూ.46,830, 24క్యారెట్లధర రూ.51,080, వడోదరలో 22 క్యారెట్ల ధర రూ.46,830, 24 క్యారెట్ల ధర రూ.51,080, అహ్మదాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.46,850, 24 క్యారెట్లు రూ.51,100లుగా ఉండగా విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.47,800, 24 క్యారెట్లు రూ.51,050, విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర 47,800 రూపాయలు, 24 క్యారెట్లు 51,050 రూపాయలుగా నమోదయ్యాయి.

## వాణిజ్యం

## ఉజ్జీవన్ బ్యాంకు నికర లాభం రూ.294 కోట్లు


**న్యూఢిల్లీ, నవంబరు 8:** ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ప్రైవేట్ రంగ సంస్థ ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఆకర్షణీయ ఫలితాలను సాధించింది. జులై-సెప్టెంబర్‌తో రూ.294 కోట్ల నికర లాభాన్ని సాధించింది. ఇది ఒక త్రైమాసికానికి బ్యాంకు చరిత్రలోనే అత్యధిక లాభం కాగా, గతేడాది ఇదే కాలంలో రూ.274 కోట్ల నికర నష్టం ప్రకటించింది. మొత్తం ఆదాయం 63శాతం పెరిగి రూ.1,140 కోట్లకు చేరింది. వడ్డీ ఆదాయం కూడా 54 శాతం పెరిగి రూ.993 కోట్లకు చేరింది. నికర వడ్డీమార్జిన్లు 8.1 శాతం నుంచి 9.8శాతానికి పెరిగాయి. స్థూల మొండిబకాయిలు (ఎన్‌పిఎలు) 11.8శాతం నుంచి 5.06 శాతానికి, నికరఎన్‌పిఎలు 3.29 శాతం నుంచి 0.04 శాతానికి దిగివచ్చాయి. ఈయేడాది తొలి అర్ధభాగంలో క్విప్ ద్వారా రూ.475 కోట్లు సమీకరించినట్లు బ్యాంకు వెల్లడించింది.

## క్షీణించిన ఇండియా సిమెంట్ నికర లాభం



**న్యూఢిల్లీ, నవంబరు 8:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ప్రైవేట్ రంగ కంపెనీ ఇండియా సిమెంట్స్ ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జులై-సెప్టెంబర్ రెండవ త్రైమాసికంలో లాభాలను వీడి నష్టాల్లోకి మళ్లింది. రూ.113 కోట్లకుపైగా నికర నష్టం ప్రకటించింది. గతేడాది ఇదే కాలంలో దాదాపు రూ.30 కోట్ల నికర లాభం సాధించింది. తాజా రెండవత్రైమాసికంలో మొత్తం ఆదాయం మాత్రం 7.5 శాతం పెరిగి 1,327 కోట్ల రూపాయలకు చేరింది. అయితే మొత్తం వ్యయాలు కూడా 27శాతం పెరిగి 1,528 కోట్ల రూపాయలకు చేరాయి.

## క్రూడాయిల్ ధరల ర్యాలీ




**ముంబై, నవంబరు 8:** అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర ప్రస్తుతానికి స్థిరంగా ఉంది. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బ్యారెల్ ఒక్కింటికి 97.84 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియల్‌లో ఈ ధర 91.72 డాలర్ల వద్ద ట్రేడింగ్ నమోదైంది. క్రితం ముగింపుతో పోలిస్తే రెండు చోట్లా కూడా యిల్ ధర స్థిరంగా ఉంది. ఢిల్లీలో పెట్రోల్ ధర 96.72 రూపాయలు, డీజిల్ ధర రూ.89.62, ముంబైలో పెట్రోల్ ధర రూ.111.35 నుంచి 106.35కు దిగిరాగా, డీజిల్ ధర రూ.97.28 నుంచి 94.28 పైసలకు దిగివచ్చింది. కోల్‌కతాలో పెట్రోల్ ధర రూ.106.03, డీజిల్ ధర రూ.92.76, చెన్నైలో పెట్రోల్ ధర రూ.102.63, డీజిల్ ధర రూ.94.24, బెంగళూరులో పెట్రోల్ ధర 101.94 రూపాయలు, డీజిల్ ధర రూ.87.89, లక్నోలో పెట్రోల్ ధర రూ.96.57, డీజిల్ ధర రూ.89.76, విశాఖపట్నంలో పెట్రోల్ ధర 110.48 రూపాయలు, డీజిల్ ధర రూ.98.38 పైసలుగా రికార్డయింది. అహ్మదాబాద్‌లో పెట్రోల్ ధర రూ.96.63, డీజిల్ ధర రూ.92.38, హైదరాబాద్‌లో పెట్రోల్ ధర రూ.109.66, డీజిల్ ధర రూ.97.82, పాట్నాలో పెట్రోల్ ధర 107.24 రూపాయలు, డీజిల్ ధర రూ.94.04, తిరువనంతపురంలో పెట్రోల్ ధర రూ.107.87, డీజిల్ ధర 96.67 రూపాయలుగా నమోదైంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.